శ్రీనాథకృతిసమీక్ష

ఏటుకూరి పాపయ్యాశాస్త్రి.

సాఫ్రులర్ పవర్ ప్రెస్, కాకినాడ.

ఆ ము ఖ ము

శ్రీనాథకవిసార్వభౌముని కృతులను జదివిన యాంధ్ర పాఠకులు పొందునట్టి యానంద మొకవిధముగఁ దెలుపరాని యానంద ముదయము పొందెదను. ఆంధ్రసాహిత్యపరిషత్కార్యాలయమున నేను పని చేయుచున్నప్పుడు శ్రీ ... గారితో నా కీకవి ప్రబంధములలోని పాఠములను తాళపత్రగ్రంథములనుండి సేకరింపవలయు నని యూహ పొడమినది. తాళపత్ర ప్రతులలోని పాఠములు సరసములుగఁ గొన్ని కానవచ్చె, గ్రహించినవాని నాధారముగఁ గొని పరిషత్పత్రికకును భారతికిని గొన్ని వ్యాసములు వ్రాసి ప్రచురించితిని. క్రమముగ నా ప్రబంధములమీఁదను, శ్రీనాథుని కవితమీఁదను నాసక్తి బలముగ హెచ్చినది.

1943 వ సంవత్సరమున భీమేశ్వరపురాణములోని కొన్ని పద్యములు కంఠస్థము చేయవలయు నను నుత్సాహము రేకెత్తి కొన్నిటిని కంఠస్థము చేసితిని. ఆ యాపద్యములలోఁ బేర్కొనఁబడిన స్థలవిశేషములు కొన్ని పరిచితములుగను, కొన్ని యపరిచితములుగను గన్పట్టినవి. అపరిచితములనుగూర్చి స్థలజ్ఞులయిన పెద్దలను గనుఁగొని కొన్ని విశేషములను సంగ్రహించితిని. ఇంతలో పిఠాపురమున శ్రీసూర్యరాయ విద్యానంద లైబ్రెరీలో భీమేశ్వరపురాణమున కొక తాళపత్రప్రతి యున్నట్లు దెలిసికొని, ఆనాటి యధికారుల యనుమతి నాప్రతిని తెచ్చి పాఠములను సేకరించితిని. అచ్చుప్రతిలోకంటె నాప్రతిలో చరిత్రకు భాషా సంప్రదాయమునకు సరిపడిన పాఠములు పెక్కులు గానవచ్చినవి. వాని నాధారముగఁ గొని 1943 అక్టోబరు భారతిలో "భీమేశ్వ

రపురాణము—కొన్నిస్థలవిశేషములు" అను వ్యాసమును బ్రచురించితిని. ఆవ్యాసము చదివిన మిత్రులు సహృదయులుకొందఱు నన్నభినందించినారు. నాఁటినుండి యీనాఁటివఱకు, భీమేశ్వర పురాణములో శ్రీనాథుఁడు పేర్కొనిన స్థలస్థిరశిల్పాదివిశేషములను గుర్తించుయత్నము నామనమున నాఁటుకొనిపోయినది.

తిలసోమనాథుని, పీఠాంబికను, రుద్రపాదములను, దక్షారామమునందలి విశేషములను గుర్తించుటకు నాకుఁ జాలకాలము పట్టినది. ఇంకను గుర్తింపవలసిన వెన్నియో మిగిలియున్నవి. స్థలజ్ఞుల నోటినుండి వెలువడు పారంపరికమయిన యైతిహ్యములు, శాసనములు, చరిత్రపరిశోధకుల రచనలు, కొంతవఱకు సాయపడఁగా, నాయాప్రదేశముల పర్యవేక్షణము గొంతవఱకుఁ దోడ్పడుచు వచ్చినది. వీనిని పరికించుచుండఁగ నాకొక నిశ్చయ మేర్పడినది. "శ్రీనాథుఁ డేవిషయము నయినను తాను స్వయముగఁ జూచి భావించినఁగాని గ్రంథస్థము చేయఁడు. అతఁడే యే స్థలముల నేయే దృశ్యము లుండెనని తెలిపెనో యవి యన్నియు నచటనో తత్సమీపముననో యుండితీరును." ఇట్లు నేఁ గష్టించి తెలిసికొనినవిషయములను ఆంధ్ర సాహిత్యపరిషత్పత్రికలలో వ్యాసములుగ వ్రాసి ప్రచురింప మొదలిడితిని. భీమవరము, సర్పవరము, పిఠాపురము, దక్షారామము, రాజమహేంద్రవరము, సప్తగోదావరము మున్నగు ప్రధానవిషయములను గూర్చి నాకుఁ దెలిసినంతవఱకు నందందుఁ దెలియఁజేసితిని.

పిమ్మట భీమేశ్వరపురాణమునందలి కావ్యత్వమును గూర్చియుఁ గొంత వ్రాసియుంటిని. ఇంతలో సహృదయశేఖరు

లయిన మల్లంపల్లి సోమశేఖరశర్మగారు పరిషద్వార్షికసభలకు వచ్చినపుడు. "మీరు భీమేశ్వరపురాణమును గూర్చి మంచి కృషి చేసినారు. ఆ కావ్యమును మీఁదిగఁ జేసికొనివారు. పంచారామములను గూర్చిన శాసనములను మీకంపెదను. ఆవిషయమునుగూర్చి చర్చింపుఁడు" అని తెలిపి రెండుపద్యశాసనముల నంపినారు. శ్రీశర్మగారి హెచ్చరికతో 'భీమేశ్వరపురాణము- శాసనప్రామాణ్యము' అనువ్యాసము వ్రాసి ప్రచురించి యుంటిని.

క్రమముగ శ్రీనాథునికృతులలో నేయల్పవిషయమయినను విశేషమహత్త్వము గలిగియుండు ననునిశ్చయ మేర్పడినది. ఏపట్టునఁ జూచినను నాతనిరచనలో ప్రాచీనసాంప్రదాయిక విషయములు, శాస్త్రపరిపాటులు, ఉదాత్తభావములు, మధురకల్పనలు, రమణీయశిల్పములు, ప్రతిపదమునందు నాంధ్రత్వము పొడకట్టుచున్నట్లు గోచరించినది. ఈభావనయే నన్ను శ్రీనాథునిప్రబంధములలో మండనమూర్తిప్రసారము, శ్రీనాథునికృతులలో బహుళములు-అనువ్యాసములు వ్రాయుటకుఁ బురికొల్పినది.

మాశ్రీనాథశ్రీకవులలో నాంధ్రదేశచరిత్రమును గూర్చి తానెఱిఁగినదేమో నదుగిరిపుర చిత్రమును గ్రంథస్థము చేసినది శ్రీనాథుని కృతియే. ఆంధ్రదేశప్రజల నన్నివిధముల బర్యటించి, అనాదిగ వెలుఁగుచున్న వారల నడవడిఁ బరికించి, సాహిత్యవిషయమునందేగాక చరిత్రవిషయమునఁగూడ నాతఁ డెన్నియో వెలలేని సత్యములు తనప్రబంధములయందు నిక్షేపించియున్నాఁడు. త్రవ్వినకొలఁది నాతని కావ్యనిధులందెన్నియో జాతిరత్న

ములు బయటఁబడుచునేయుండును. ఆనాఁటి తెలుఁగుజాతీయత యాతనికవితలో తలములఁకలుగ పొంగులువాఱును. నేఁటి కయిదు వందలయేండ్లు గడచినను, ఆతనినాఁడు నెలసియున్న యాంధ్ర వైభవము శిథిలప్రాయమైనను, ఆతనిచూపుతోఁ జూపు కలిపి పరికించిన మొలకరించుచునేయుండును.

నేను భీమమండలమున గౌతమీశాఖాతీరమున జన్మించినాఁడను. ఇచటి జలవాయువులతోఁ పరిపుష్టమైనవి నాయూహాపోహలు. బాల్యమునుండియు నీమండలిలోని పుణ్యక్షేత్రములను నేఁ జూచుచుంటిని. భీమమండలిలోని దివ్యస్థలముల మాహాత్మ్యమును శ్రీనాథుఁ డెంతయు భక్తిభావముతోను, ప్రాకృతిక సౌందర్య భావనాసౌష్ఠవముతోను చిత్రించియున్నాఁడు. ఆమహాత్మ్యము కొంత రూపుమాసినది. కొంత నిలిచియున్నది. నిలిచియున్నదానిని గుర్తింపఁజేసిన నది యతీతమున కుద్బోధకమై ఆంధ్రదేశాభిమానముగల యాంధ్రులకు ప్రాచీనాంధ్రదేశప్రశస్తి నెఱుఁగుటకు సాధన మగునని శ్రమించుచుంటిని. శ్రమించితిని గూడ.

"ఉత్పత్స్యతే మమతు కోఽపి సమానధర్మా" అని భవభూతిమహాకవి తెలిపినట్టులు నాయట్టి యభిరుచిగల వారి కిది రుచింపకపోవునా? యని యీప్రాఁతకుఁ గడఁగితిని. సహృదయులిందలి నెరసులు వదలి సారస్యమును గ్రహింతురుగాక.

ఇట్లు
ర చ యి త.

విషయసూచిక





శ్రీ శారదాంబాయై నమః

శ్రీనాథకృతిసమీక్ష.

భీమేశ్వర పురాణము - కొన్ని స్థల విశేషములు.

శ్రీనాథుఁ డాంధ్రభాషలోఁ గ్రొత్తయుగమును మొదలుపెట్టిన కవి. అతనిరచన యారంభ మగునంతవఱకు నాంధ్ర సారస్వతమునఁ బురాణముల ననువదించుటయే కొనసాగినది. ఒకటి రెండు ప్రబంధములు వెలువడినను, వానిలో సంస్కృత కావ్యపద్ధతులు కొన్ని తెలుగులోని కవతరించినను, ప్రబంధ రచన కొఱవడినట్లుఁ దగినట్టి నైషధమువంటి ప్రౌఢకావ్యము వెలువడలేదు. అట్టితరుణమున సంస్కృతభాషలో నారికేళపాక మునఁ బరగిన నైషధమును జేబట్టి, సంస్కృతపదభూయిష్ఠ ముగా నైనను తెలుఁగు సొంపు విడిపోకుండ రచన సాగించి, ఆరచనతోఁ బేరుమోసిన దంటయను ప్రౌఢకవి యనిపించుకొని, రాజా స్థానములలో స్థానము నాక్రమించి, పెదకోమటివేమభూపాలుని పేరోలగమున విద్యాధికారియై, తరువాతికవులకు ప్రబంధరచనకుఁ బథప్రదర్శకుఁ డైనాఁడు.

కొండవీడు వదలి కాంచికిఁ బోయి, అవచితిప్పయ్యకు హరవిలాసమును గృతిగా నిచ్చి, దేశమంతయుఁ దిరిగి, తుదికి రాజమహేంద్రవరము చేరునాటికి వయఃపరిపాకమును గవితా పరిపాకమును గూడ ప్రౌఢము లైనవి. వీరభద్రారెడ్డి యాస్థా నమునఁ గవీశ్వరుఁడై వెలయుటకు నాందిగా నాతనిమంత్రియగు

పేగా నాతనిఁ గృతిపతి చేసి యీ కథాఖండముల నాతనికిఁ గృతిగా నిచ్చినాఁడు.

భీ మ మం డ ల ము

శ్రీనాథుఁడు ప్రాసాదపంచాక్షరీమంత్రోపాసకుఁడు. శివుఁ డాతనికిఁ బరమోపాస్యుఁడు. శివుని మహిమాభివర్ణన మాతని కభీష్టతమము. తాను రచించిన కావ్యములలో నేరసమునైనను బరమేశ్వరాలంబనముగనే కొనసాగించినాఁడు. భీమేశ్వరపురాణ మున దక్షారామ భీమేశ్వరుఁ డీతనికిఁ గథానాయకుఁడు. దక్షా రామము పంచారామములలో నొకటి. ఈపట్టణమున కధిపతి యైన భీమేశ్వరుని మహిమ యీప్రబంధమునఁ బ్రధానముగ వర్ణించి, దీనికి 'భీమేశ్వరపురాణము' అని నామకరణము చేసి నాఁడు.

ఈభీమేశ్వరుఁడు నెలకొనిన దక్షారామము నవధిగఁ జేసి కొని మూఁడుయోజనములు మేరగ చక్రాకారవలయ రేఖ భీమమండలముగఁ బేర్కొ-నఁబడినది.

అంబుధి మేర తూర్పునకు నబ్ధియు సీమటు యామ్యదిగ్విభా
గంబునకుం బ్రతీచికిని గౌతమి సీమ యుదీచికిం బ్రమా
ణంబు త్రియోజనంబు సురనాథుఁడు దక్షిణకాశి భీమలిం
గంబున కేకభోగముగఁ గట్టడచేసె వసుంధరాస్థలిన్.

భీమ. అ3. ప 76.

పూర్వదిక్కు-న నైరవపాశేషుసముద్రము, దక్షిణమున అంతర్వేది సముద్రమును, పశ్చిమర 'రాజమహేంద్రవరమునందలి గౌతమి యు, ఉత్తరమున పీఠికాపురమును సరిహద్దులుగ నడుమ నుండెడి మూఁడు యోజనములమేర యీభీమమండలిలోనికి వచ్చును.

ఈసరిహద్దుల నడుమ దక్షారామము, కుమారారామము, (సామర్లకోటభీమవరము) భీమారామము, లేక సోమారామము (గునుపూఁడిభీమవరము) క్షీరారామము (పాలకొల్లు) అను నాలుగారామములున్నవి.

ఈ యారామములను గూర్చి భీమేశ్వరపురాణముసం దిట్లు వాకొనఁబడియున్నది "అనంతరం బాయుమాంబికావల్లభుండు......కృత కృత్యుండై త్రిపురదైతేయుల కులదైవతంబైన యద్దివ్యలింగంబును బంచబ్రహ్మ పంచాక్షరీ పంచతత్త్వ పంచభూతమయం బగుటంజేసి పంచఖండంబులుగా ఖండించి కృష్ణవేణీమహానదీతీరమున ధరణాలకోట యనుగ్రామంబున (నేఁడు దీనిని ధరణికోట యందురు) నమరేశ్వరుని చేతం బ్రతిష్ఠితుం డగుటంజేసి యమరలింగంబునాఁ బ్రసిద్ధంబైన యమరారామం బును (అమరావతి) గౌతమీతీరంబున దక్షిణకూలంబున గునుపూఁడి యనుగ్రామంబున సోమునిచేతం బ్రతిష్ఠితం బగుటంజేసి సోమలింగంబనఁ బ్రఖ్యాతంబైన సోమారామంబును (నేఁడు దీనిని గునుపూఁడిభీమవరము అందురు) పాలకోట యనుగ్రామంబున శ్రీరామచంద్రునిచేఁ బ్రతిష్ఠితం బగుటంజేసి రామలింగంబు నాఁ బ్రసిద్ధంబైన క్షీరారామంబును, చాళుక్యవంశరాజధానియగుచాళుక్యభీమవర నామగ్రామంబునఁ గుమారరత్నంబైన కుమారస్వామిచేతం బ్రతిష్ఠితంబగుటంజేసి కుమార భీమలింగంబనఁ బ్రఖ్యాతినొందిన భీమారామంబును, మొదలిమామ యగు దక్షప్రజాపతి యునికిపట్టైన యారామం బగుట దక్షారామంబున శివసన్నిధానంబై తా నుండునట్లుగా నీప్రకారంబున భోగమోక్షప్ర

దంబులైన పంచారామంబులను బ్రతిష్ఠ నొందించి తానును దక్షవాటంబున శ్రీభీమేశ్వరలింగమున నధివసించె".

ఈప్రసంగమునుబట్టి త్రిపురాసురసంహారానంతరము తదుపాస్యమైన లింగము పంచఖండములై నెలకొనిన స్థానములు పంచారామములైనట్లు తెలియుచున్నది. ఈపంచారామముల యుత్పత్తినిగూర్చి మఱి యొక యైతిహ్య మిట్లున్నది. కుమారస్వామి తారకాసురసంహారము సేయునపుడు ఆతని కుపాస్యమైన లింగమును భేదింపఁగా నది యైదు తునకలై యైదు చోటుల యందుఁ బ్రతిష్ఠితము కాఁగా నవి పంచారామములైనవి. ఈతారకాసురవధ గోస్తనీనదీతీరమున 'తణుకు' అనుగ్రామము నకు సమీపమున జరిగినట్లు లాప్రాంతములందలి గ్రామనామములు తార్కాణించుచున్నవి.

1. తణుకు—తారకాసురపురము. ఇది నేఁడు పశ్చిమ గోదావరి జిల్లాలో నిడదవోలునకు ఎనిమిదిమైళ్లు పశ్చిమమున గోస్తనీతీరమున నున్నది. దీనికి నాలుగైదు క్రోసులలో క్రింది గ్రామము లున్నవి.

2. వేల్పూరు—దేవతలు విడిసినచోటు — నేఁడును దీని కిదే పేరు.

3. కావలిపురము దేవతలరక్షకులుండిన చోటు. దీనిని నేఁడు 'కావలిపాడు' అని యందురు.

4. ఇలేంద్రపురము—భూమిలో దేవేంద్రుఁడు విడిసిన చోటు. నేఁడు దీనిని 'ఇలేంద్రపట్టు' అని యందురు.

5. అర్జునపాలెము—దేవతలకు సహాయముగా వచ్చిన కార్తవీర్యార్జునుఁడు విడిసినచోటు.

6. కుమారపురము — కుమారస్వామి విడిసిన చోటు. దీనిని నేడు 'కొమరారము' అని యందురు.

7. సోమరాజిలేంద్రపల్లి — ఈసమీపముననే యీపేరిట గ్రామ మొకటి గలదు. సోముడు ఇంద్రుడు కలిసి విడిసిన చోటు కానోపును.

8. దేవదానవులపుంత — ఇది 'బూత్రిగ' యను గ్రామ సీమలో నున్నది. దేవదానవుల కిరువురకును యుద్ధము జరిగిన తావగుటచే దీనికపేరు వచ్చియుండును. నేటికిని ప్రభుత్వపు లెక్కలలో దీని కీపేరు చెడకుండ నిలిచియున్నది. శ్రీరామగ్రామము భీమారామము నీప్రదేశమునకు రెండుయోజనముల మేరలో నున్నవి. కావున నీయైతిహ్యము గూడఁ గొంత సరిపడుట కవకాశము లేకపోలేదు. స్కాందాంతర్గతమైన 'గోస్తనీ నదీమాహాత్మ్యము' వెలువడలేదు. అం దీయైతిహ్య ముండునేమో యని సంశయము.

ఈభీమమండలి యాంధ్రమండలములలోఁ బరమపవిత్రమైనదనియు, ఇతరమండలము లేవియు దీనికి సాటియైనవి లేవనియు శ్రీనాథుఁ డిట్లుగ్గడించియున్నాఁడు.

ఉ. ఎక్కడఁ జూచిన న్సరసి, యెక్కడఁ జూచిన దేవమందిరం
బెక్కడఁ జూచినం దటిని, యెక్కడఁ జూచినఁ బుష్పవాటికం
బెక్కడఁ జూచిన న్నది, మహీవలయంబున భీమమండలం
బెక్కడ? యన్యమండలము లెక్కడ భావన చేసి చూచినన్ ?

సీ. ఒకచోటఁ గోటిపల్ల్యుడురాజకోటీర
విభ్రాజితోత్సంగ వృద్ధగంగ
ఒకచోటఁ జటులనక్రకుళీరపాఠీన
తోయగర్భాభోగ తుల్యభాగ

ఒకచోటఁ బీతాంబికోన్నతస్తనభరా
స్ఫాలజర్ఝరితకల్లోల మేల
ఒకచోట నప్సరోనికరసంసేవితాం
తరము శ్రీసప్తగోదావరంబు

నమరు నాగరఖండసిద్ధాంతజాతి
నాగవల్లీసమాక్రాంతపూగఖండ
మండితోద్యానవాటి కాఖండవిభవ
పాత్రమగు భీమమండలీక్షేత్రమునకు.

ఈభీమమండలమునం దన్నిదిక్కులందును గోదావరీనది శాఖోపశాఖలుగాఁ బ్రవహించి యీమండలమునంతను నాఁటికి నేఁటికి బహుసస్యభరితముగా నొనర్చుచున్నది. ఒకవైపున కోటిపల్లి వాసియైన కోటీశ్వరుని చంద్రకళచే విభాజితమైన వృద్ధగంగానది. ఈనది అమలాపురము తాలూకాలోఁ గొంతమేరఁ బ్రవహించి సముద్రమునఁ గలియును. ఆసాగరసంగమస్థలమును 'బ్రహ్మసంవేద్యము' అని యందురు. ఈనదీతీరము నేఁటికిని నారికేళవనీసమావృతమై బహుసార వంతమైనది.

ఒకచక్కని నక్రకమఠీరాదిజలజంతువులతోఁ గూడిన తుల్యభాగానది. ఇది ధవళగిరి (ధవళేశ్వరము దగ్గఱ గౌతమినుండి విడివడినదై రామచంద్రపురము తాలూకా గ్రామములమీఁదుగాఁ బ్రవహించి, కాకినాడకు సమీపమునందున్న 'చొల్లంగి' యను క్షేత్రమున సముద్రగామి యగుచున్నది. ఈనదీతీరభూమి మిక్కిలిసారవంతమైనది. ఈనదీతీరమునందలి పవిత్రక్షేత్రములను శ్రీనాథుఁడిట్లుగ్గడించియున్నాఁడు.

శా. చేతోమోద మెలర్పఁ గట్టెదుటఁ గాంచె న్భారతామ్నాయవి
ద్యాతంత్రిగ్రథనాబ్జసంభవుఁడు వేదవ్యాసుఁ డత్యర్చిత
జ్యోతిర్లింగమయస్వరూపుల జటాజూటావనద్ధేందులన్
వాతాపీల్వలవైరిగౌతమనదీవాస్సంగమేశానులన్.

వేదవ్యాసుఁడు కాశిఁ బాసి దక్షిణకాశియగు ద్రాక్షారామమునకు యాత్రసలుపుచు తుల్యానదీతీరవాసులు, జ్యోతిర్లింగమయస్వరూపులు నైన వాతాపీల్వలేశ్వరులను సంగమేశ్వరులను గాంచెనఁట. వాతాపీశ్వరుఁడు ఇల్వలేశ్వరుఁడుం వాతాపీల్వలులకు వైరియైన యగస్త్యునిచే నీనదీతీరమునఁ బ్రతిష్ఠింపఁబడినారు. వాతాపీశ్వరుఁడు తాపేశ్వరమునను ఇల్వలేశ్వరుఁడు ఇప్పనపాడునందును గలరు. ఈరెండు ఆలయములు తుల్యానదీతీరమునందే యున్నవి. గౌతమనదీప్రవాహము తుల్యానదీప్రవాహము సంగమించినచోట ప్రతిష్ఠితుఁడైనయీశ్వరుఁడే సంగమేశ్వరుఁడు కావలయును. 'ఏడిది, తాపేశ్వరము, మండపేట'యను గ్రామములకు నడుమ నీసంగమేశ్వరుఁడు గలఁడు. ఆస్వామి యాలయమునకుముందు కాలనువలె నొకతీర్థ మున్నది. దానికిఁ దుల్యభాగానదీ శాఖతో సంబంధ మున్నట్లు గానవచ్చుచున్నది. గౌతమనదీప్రవాహముతో సంబంధ మెక్కడినుండి యుండెనో తెలియకున్నది. అచటి యీశ్వరుని పేరుమాత్రము సంగమేశ్వరుఁడే. ఆయాలయ ప్రాంతము కదంబవనముతో నిండి పరమప్రశాంతమై తపశ్చర్య కీనాఁటికి ననుకూలముగనే యున్నది. వ్యాసునిదక్షిణకాశీప్రయాణములో నీనదీతీరమునందలి మఱియొకదివ్యక్షేత్రము నాతఁడు గాంచినాఁడు. 'మఱియుఁ దుల్యభాగాతీరంబున సాంపరాయగ్రామంబుచేరువ బిల్వాటవీవాటిఁ గపటభిల్లుండైన చలిగొండతేని

యల్లుని ముక్తీశ్వరుని దర్శించినాఁడు. సాంపరాయగ్రామంబును నేఁడు 'సంపర' యని యందురు. ఈగ్రామమునకుఁ జేరువను తుల్యభాగానదీతీరమున 'ముక్తీశ్వరుఁడు' గలఁడు. శ్రీనాథుని నాఁటి కాలఁడు బిల్వవనాటవీమధ్యమున నుండిన మాయాకిరాత వేషధారియైన పార్వతీపతి. శ్రీనాథుని నాఁటి లింగమీనాఁడు లేదు. పార్వతీదేవి విగ్రహము మాత్రము నిలిచియున్నది. నాఁ డీశ్వర లింగమునఁ గిరాతవేషపుగుర్తు లేమైన నుండెడివేమో? ఆముక్తీ శ్వరుని వ్యాసుఁడు శిష్యులఁగూడి బిల్వదళములతోను పదా ఱువన్నెబంగారును బరిహసించు జేలపూవులతోను బూజించె నని తెలిపినాఁడు.

ఉ. వేదవిభాగముం బరిఢవించినపుణ్యుఁడు వేడ్కఁ బూన్చి బి
ల్వీదళపూజనంబు గడు లెస్సఁగఁ గూరిమిశిష్యపంక్తితో
నాదిమభిల్లు నిత్యకరుణామృతపూరముఁజల్లు పుండరీ
కోదరభల్లు నృత్తకరియూధపుమల్లు నిఁ గొండయల్లునిన్.

గీ. పదియునార్వన్నెబంగారుఁ బరిహసించు
నవనవారగ్వధప్రసూనములు గోసి
సాంపరాయమహాగ్రామసవిధనిలయు
నభవుఁ బూజించెఁ బుండరీకాక్షమూర్తి.

ఈవిధముగ వేదవ్యాసపూజితుఁడైన ముక్తీశ్వరుఁడు నెల కొనిన యీప్రదేశ మొకదివ్యక్షేత్రము. ఇప్పుడచట బిల్వవన మేపాటియుఁ గానరాదు.

పీఠికాపురము.

ఈభీమమండలికుత్తరసీమలో ఏలానది యున్నది. దీని నిప్పుడు 'ఏలేరు' అని యందురు. నాఁ డీయేలానది పీఠికాపురాధి

వాసినియైన పీఠాంబిక స్నానమాడఁగా నామె స్తనభారాస్ఫాలనమున జర్ఝరితమైన తరంగములు గలవఁట. ఈపీఠాంబనుగూర్చి మఱియొకతావున నిట్లు వ్రాసియున్నాఁడు.

ఉ. హాటకపానపాత్రయును నారఁగఁ బండిన మాతులుంగముం
ఖేటము లోహదండము నొగిం ధరియించి పురోపకంఠశృం
గాటకభూమిభాగమునఁ గాపుర ముండెడి పీఠికాంబకుం
గైటభదైత్యవైరిప్రియకాంతకు మ్రొక్కె నతండు భక్తితోన్.

భీమ. 2-59.

ఈపీఠాంబ యొకచేత బంగారుపానపాత్రయును, వేఱొకచేత బాగుగాఁ బండిన మాదీఫలమును, ఒకచేతఁ ద్రిశూలమును, మఱియొక చేతను లోహదండమును ధరించి నేఁటిపీఠాపురమునకు సమీపమున నాల్గువీథులు కలిసెడిచోటున శ్రీనాథునినాఁ డుండినట్టు లీపద్యము తెలుపుచున్నది. ఇట్టి విగ్రహ మొకటి యీనాఁడు పీఠాపురము క్రొత్తపేటలో నున్న కుమారస్వామి యాలయమునం దున్నది. ఈవిగ్రహమునకు నాలుగుచేతులు, నాలుగుచేతులలోను పైనఁ దెల్పిన సామగ్రియు నిమిడియున్నవి. ఈవిగ్రహము చిరకాలము జలనివాసము చేసి, బయటికి వచ్చి యీదేవళమునం దింతవఱకుఁ దలదాఁచుకొని యున్నది. ఈపీఠికాంబిక ఏలానదీతీరమునం దున్నది. పరికింపఁగా నీవిగ్రహమున స్తనభారమున్నతముగఁ గానగును. ఈపిఠాపుర మొక దివ్యక్షేత్రము. ఇచట కుక్కుటేశ్వరుఁడు, కుంతీమాధవస్వామియుఁ బ్రధానదేవతలు. కుక్కుటేశ్వరునియాలయము నెదుట నున్నకొలనికి 'పాదగయ' అని పేరు. గంగానదీతీరమున నుండిన గయను గయాశీర్షమనియు, దీనిని పాదగయ యనియు నందురు. ఇది

హుంకారిణీశక్తిపీఠము. హుంకారిణీశక్తిపీఠ మీనాఁడు గానరాదు. కాని యీపిఠాపురమును గూర్చి శ్రీనాథుఁ డిట్లుగ్గడించి యున్నాఁడు.

సీ. అదె కుక్కుటేశ్వరం బయ్యుపాంతము మీఁద
హుంకారిణీదేవియోలగంబు
ఏపట్టణము ప్రోల నేలేరు ప్రవహించుఁ
బృథివికి ముత్యాలసరువోలె
మున్నూటయఱువదిమూర్తిభేదములతో
విహరించు నేవీట వేల్పుపిండు
పీఠాంబచెలి యోగపీఠి హుంకృతిదుర్గ
ననిచి కాపుండు నేనగరికెలన
కుంతీమహాదేవి కూర్మి మేనల్లుఁడు
మాధవుం డేవీట మరగినాఁడు
పెద్దగవనుల నేపుట భేదనమున
నెలమి నిలుచుండు క్రీడావిహీనజఘనుఁ
డట్టిపీఠాపురముఁ జేర నరుగుదెంచెఁ
బగవద్దైవుఁడు శ్రీపరాశరసుతుండు.

పీఠికాపురిసమీపప్రాంతమున నేలేటికాల్వలసొబగు చూచిన నిజమున కవి పృథివికి ముత్యాలహారమువలెనే యుండును. ఆపట్టణపరిసరమంతయు బహువృక్షవాటికాసముపేతమై చూపఱకు మిరాశ గొలుపుచుండును. ఆపట్టణమునందలి కుక్కుటేశ్వరాలయమునఁ గలకాలభైరవ విగ్రహము క్రీడావిహీనజఘనమై నిలిచియున్నది. కాని చూచువారి కందఱకు నది సిగ్గును గలిగించును. ఆవిగ్రహము శ్రీనాథునికంటఁ బడినంతనే దాని నీపద్యములోఁ జిత్రించి వదలినాఁడు. ఏలేటికాల్వల నీటసాయమునఁ దన

రేడిసస్యసమృద్ధిని ఫలసమృద్ధిని పుష్పసమృద్ధిని శాకములను శ్రీనాథుఁ డిట్లుచిత్రించియున్నాఁడు.

సీ. ఏటేట విరినీట నెఱఁగారుపుం బండుఁ
బ్రాసంగువరిచేలుఁ బసిఁడిచాయఁ
బరిపాకమున వేరుపనసపండులకావి
యిందిందిరములకు విందుసేయు
నేఁబోఁకఁ బోలుపారు వింధ్యాద్రిపవనంబు
పోఁకపువ్వులకావిఁ బుక్కిలించు
వేశ్యవాటికలందు విహరించు వలరాజు
ననయంబుఁ జెఱకువిల్లనె ధరించు
శారదంబులవలెఁ బొన్నలఁ బెనంగి
విచికిలామోదములతోడ వియ్యమందుఁ
బాటలీపుష్పకేతకీపరిమళములు
పొదల విలసిల్లుఁ బీఠికాపురమునందు.

ఈపద్యములోఁ బేర్కొనిన సస్యములు ఫలములు పుష్పములు చాలవఱకు నేటికిని నీప్రాంతములం దుపలభ్యములే. నేఁడు పోఁకతోఁట లంతగఁ గానరావు. వేఱుపనసలును గానరావు; గాని సదాపనసలుమాత్ర మెల్లప్పుడు పండ్లతో నిండియుండును. ఏలేటిప్రాంత మంతయు చెఱకుపండుటకు మంచినెలవు. కావున పీఠికాపురమున మన్మథుఁ డెల్లప్పుడును చెఱుకువిల్లునే దాల్చునట్లు ఈక్రిందిపద్యములోఁ బేర్కొనిన శాకములన్నియు శ్రీనాథుని నాఁటను నేఁడును గూడ సమృద్ధముగనేయున్నవి.

సీ. త్రపుసపుష్పలతామతల్లీ పటోలికా
కారవేల్ల కుడుంగకములతోడఁ
గూష్మాండ వృంతాక కోలక చించికా
కాయమానకదంబకములతోడ

శాకినీ మూలక చ్ఛత్రాస్రిక సారిణీ
ధాన్యాక మేఘనాదములతోడఁ
బిప్పల్యుపోదకీ పీతపలాండుక
వాస్తు శాఖా కోటి వాటితోడ
రాజనాలతోడ శృంగబేరములతోడఁ
జిఱుగడపుఁ బెండలములతోడఁ జేమతోడ
నొప్పు నాలుగుపాలముల నుపవనములం
భువనసారము పీఠికాపురవరమున.

ఈశాకజాతియంతయు ననుదినము కాకినాడలో నీనాఁ డవతరించుచుండును. పీఠికాపురసమీపప్రాంత మంతయు నతిసారవత్తరము, బహువిధఫలవృక్షభరితమును. ఈపిఠాపురము మీఁదుగాఁ బ్రవహించిన యేలానది, అచటికి రెండామడదూరములో ఉప్పాడ యను గ్రామసమీపమున సముద్రగామి యగుచున్నది. అచట నీయేలానదిలో అన్నవరముసమీపమునఁ బ్రవహించి పంపానదికూడ వచ్చి కలియుచున్నది. ఈనదీసాగరసంగమ ప్రదేశమున జగన్నాథమునవలెనే జగన్నాథస్వామి బలభద్రస్వామి సుభద్రాదేవియు ప్రతిష్ఠితులై యున్నారు. ఈప్రదేశమును ప్రాచీ జగన్నాథమునకు సమానమైన దివ్యక్షేత్రము నుండవలయునని మొదటి ఒడ్డెరాజులతో విరోధము పూనిన గజపతులు (తూర్పు విజయనగరాధీశులు) ఈవిగ్రహముల నిచట స్థాపనచేసి యున్నట్లు శ్రీవిజయనగరరాజుల చరిత్రమువలనఁ దెలియుచున్నది. ఇచటి జగన్నాథస్వామి నాపాంతమువారు మొండిజగ్గప్ప యని వాకొందురు. చేతులు మొండిగా నుండుటచే నీతని కాపే రేర్పడినది. ఇదియు నొక ప్రఖ్యాతస్థలమే. శ్రీనాథునికాలమున కవతరింపక పోయి యుండవచ్చును.

కు మా రా రా మ ము.

ఈ పీఠికాపురమునకొక యోజనముమేరలో దక్షిణమున కుమారారామమున్నది. ఇచటి యారాధ్యదైవము భీమేశ్వరుఁడు. విష్ణువు రాజనారాయణస్వామి. ఈయాలయములు [illegible] సామర్లకోట రైలుస్టేషనుకు వెనుకభాగమునం దున్నవి. ఈ ప్రదేశము నేఁడు సామర్లకోటభీమవరము అని యందురు. శ్యామలాదుర్గము సామర్లకోట యయినదని యచటివారు చెప్పెదరు. సామర్లకోట కైఫీయతులో "అంతకుముందు దుర్గాదేవి మహిషాసుర మర్దని విగ్రహమును కాలయవేయుఁడు శ్యామలాదేవిగాఁ బునఃప్రతిష్ఠచేసి, దానికి దక్షిణముగా పట్టణమును నిర్మింపఁజేసి, దానికి శ్యామలాదుర్గము అను నామముంచెను." అని వ్రాసి యున్నది. చాళుక్యకోట సామర్లకోట యయినదేమో! చాళుక్య భీమున కిది రాజధాని యని శ్రీనాథుఁడే తెలిపియున్నాఁడు.

ఈకుమారారామమునందలి భీమేశ్వరాలయమునకు ద్రాక్షారామ భీమేశ్వరాలయమునకు ప్రాకారాదులను నిర్మింపఁజేసిన వాఁడు చాళుక్యభీముఁడే. కావుననే యీయాలయములు రెండును ప్రాకారావరణాదినిర్మాణములన్నిటియందును సర్వవిషయములందును సరిపోలియున్నవి. ఆలయములకుపయోగించిన శిలలు శిల్పులు శిల్పములు అన్నియు నొక్కటియే. భేద మించుకయుఁ గానరాదు. ఈకుమారారామమునుగూర్చి శ్రీనాథుఁడు వర్ణించు పరిపాటిలో నచటివాయువుల చల్లఁదనము నిట్లుగ్గడించినాఁడు.

సీ. కాసార తటికాశ్యామ కమలషండంబుల
సౌరభ్యభారంబు సంతరించి
నారికేళాటవీ నవపల్లవావళి కా
వితతిక న్నెరికంబు పేదుకొలిపి

యప్సరః కాంతా విహారహాటకహర్మ్యశ్రీ
శశికాంతమణిగవాక్షములఁ దూరి
భీమనాయక దీవ్ర పేరురంబునఁ గ్రాలు
భుజగహారములకు భుక్తి పెట్టి
రాజనారాయణస్వామిరమ్యభవన
తార్క్ష్యకేతనపతికి నర్తనము గఱపి
పొలసె నధ్వపరిశ్రాంతిపోడ వడంగ
మానివరుపైఁ గుమారవనానిలములు.

కాశిఁ బాసి దక్షిణకాశికి శిష్యవర్గముతోఁ గూడి వచ్చు వ్యాసునకు కుమారారామమునందు గాలులు మార్గాయాసము శమియింప వీచినవఁట. ఆవాయువులు భీమనాయకుని యెదుట నున్న కోమటేటి పద్మముల పరిమళభారమును వహించినవి. కొమ్మరితోటలలోని పూలమొగ్గలను పుష్పింపఁజేసినవి. అప్సరఃకాంతల చంద్రకాంతమాణిక్య విహారభవనములఁ జొచ్చినవి. భీమేశ్వరుని వక్షస్స్థలమునందలి పాములకు మేఁత పెట్టినవి. ఆభీమేశ్వరుని పార్శ్వమునందున్న రాజనారాయణస్వామి గుడిమీఁది గరుత్మంతునకు నాట్యము నేర్పినవి. శ్రీనాథునినాఁటి గుడిమీఁద కేతనముగా నుండిన గరుత్మంతుఁ డీనాఁ డాతావునందు లేక ఆలయము క్రిందికి దిగినాఁడు. శ్రీనాథునికంటఁబడుటచేఁ బద్యములోని కవతరించినాఁడు.

సర్పపురము.

కుమారారామమునకు యోజనముమేర తూర్పుగ సర్పపురము. దీనిని నేఁడు సర్పవరము, సర్పారామము అని యందురు. ఇచట భావనారాయణస్వామి నెలకొనియున్నాఁడు. ఇది యొక

పురాతనమైన విష్ణుక్షేత్రము. ఈభావనారాయణస్వామి యాలయమున కెదురుగనున్న కొలనికి 'నారదకుండము' అనిరి. ఇచట వైష్ణవులు పెరుమాళ్ళస్వామి నాశ్రయించినవారు సేవకని గలరు. ఈక్షేత్రమును వ్యాసుఁడు దర్శించి భావనారాయణస్వామికి శనివారోత్సవము చేసినట్లు శ్రీనాథుఁడు సంక్షిప్తముగ ప్రశంసించినాఁడు.

శా. కాంచెన్ స్వర్ణపురాభిధానముఁ ద్రిలింగక్షోణివైకుంఠమున్
ముంచెన్ నారదకుండికాజలముల న్మోదంబుతో దేహమున్
జించెన్ గాశివియోగదుఃఖము మహాక్షేత్రంబు వీక్షించి ద
ర్శించెన్ సన్ముని లోచనోత్సవముగా శ్రీభావనారాయణున్.

భావనారాయణస్వామివిగ్రహము లాయాలయమున నున్నవి. ఆవరణలో నొకగుహవంటిచోట నున్న విష్ణువిగ్రహమును పాతాళభావనారాయణస్వామియని యందురు. ఆవిగ్రహము లోచనోత్సవమై దృష్టి నాకర్షించును. శనివారోత్సవములో శ్రీనాథుఁడు దనకుఁ బ్రియమైన పిండివంటలను వ్యాసునిచే భావనారాయణునకుఁ బెట్టించినాఁడు. ఈపద్యము శ్రీనాథునినాఁటి ఖాద్యములను మనకుఁ దెలుపుచున్నది.

మ. శనివారోత్సవ మాచరించె ముని శిష్యవ్రాతముం దానుఁ గ
మ్మనిపణ్యారముతోడ బూరిగమితో మండెంగతండంబుతో
వనుకుంబాసెముతోడఁ బాండుకలమాహారంబుతో నేతితో
ఘనరంభాఫల ఖండశర్కరలతోఁ గారుణ్యపాథోధికిన్.

ఏలాతుల్యభాగానదీతీరభూములవలె సారవంతమయినది, బహువిధఫలభారసముపేత వనవాటికాసహితమైనదియు నగు కౌంతేయీనదీ తీరభూమియు నీ భీమమండలిలో నిమిడియున్నది.

ఈప్రాంతము నీనాఁడు కోనసీమ యని వ్యవహరింతురు. ఈవిష యమును శ్రీనాథుఁ డిట్లు పేర్కొనియున్నాఁడు.

"భీమమండలమునఁ బంద్రెండు యోజనంబులమేర కైవల్యకల్యాణమంటపంబును, భోగలక్ష్మీభవనపుండరీకంబును నై, కుండలాముఖ సంవేద్య శార్దూలతీర్థంబులు మొదలుగా శాఖోప శాఖాతీర్థంబులు గలిగి, దక్షిణజలనిధి వేలావనోపకంఠంబున వేదండవదన శుండాకాండ చుళికితోన్ముక్త సప్తగోదావరి సలిల ఘాఘాఘుమఘుమాత్కార బృంహిత బ్రహ్మాండ గోళంబును, తుల్యభాగా ప్రవాహలహరికాఘోష ఘుమఘుమాయమాన దిగ్విభాగంబును, నేలానదీమాతృకాయమాన కేదారక్షేత్రసంవర్ధితానేకవ్రీహిభేద సంపత్సమున్నతంబును, ఫలభరిత నారికేళషండ మండిత ప్రౌఢపేతాపుగోపక(?)త సీమాబహిర్భాగంబును, మాతృకాయమాన గోదావరీతీర పుణ్యాగ్రహారపరంపరా భూనిలింప సంపత్సంపాదితాధ్వరక్రియా సమాహూత పురుహూతాది దేవతా కదంబ సంబాధసంచరితంబును, కౌంతేయవాహినీప్రాంత సంతన్యమాన సహకారకాంతార ఫలరసాస్వాద మోదమానపుంస్కోకిల కుటుంబకంఠనాళకోమల కుహూకారకోలాహలపరిసంచిత పంచమంబును...నశేషకల్యాణనిలయంబై యొప్పు నమ్మహాస్థానంబున" నీ నాఁటికి శ్రీనాథుని నాఁటి విశేషములు గానవచ్చుచునే యున్నవి.

కౌంతేయీనది నీనాఁడు కౌశికినది యని యందురు. ఇప్పటికి నీనదీతీరమున మధురరసఫలభరితములైన మామిడితోఁటలు పెక్కు లున్నవి. నారికేళవనాటవులు హెచ్చు. మంచిరుచిగల

చెఱకుతోఁటలు, మధురరసభరితములైన పనసచెట్లు, కదళీవనము లు మెండు. ఈనదీతీరమున బ్రాహ్మణాగ్రహారములలో, అటనట నీనాఁటికి వేదవిద్యాభ్యాసము గానవచ్చుచున్నది నేఁటికి నట నట యాగక్రియాకలాపము లీగోదావరీ నదీశాఖాతీరాగ్రహారము లలోఁ గొనసాగుచునే యున్నవి.

ఈకౌంతేయి(కౌశికి) నదీతీరమున 'వ్యాఘ్రేశ్వరము' అను గ్రామ మొకటి గలదు. ఈయూరఁ బ్రతిష్ఠితుఁడైన యీశ్వరు నిపేరు వ్యాఘ్రేశ్వరుఁడు. ఈయీశ్వరుని యుత్పత్తి నిగూర్చిన మైతిహ్య మొక్కటి గలదు. ఆగ్రామవాసియగు బ్రాహ్మణుఁ డొ కనాఁటి శివరాత్రివేళ నీశ్వరుని బిల్వదళములతోఁ బూజించుటకై సమీపమునందు బిల్వవృక్షము లున్న తావునకుఁబోయెను. అచట బిల్వములు కోయుచుండఁగా వ్యాఘ్రమొకటి హుంకరించుచు నచటికి వచ్చెను. అదిచూచి బ్రాహ్మణుఁడు బిల్వవృక్షము నెక్కె ను. క్రింద పులి హుంకరించుచు నాతనికై యెదురుచూచుచు నిలిచియుండెను. క్రమముగ రాత్రి గడచిపోవుచుండెను. పులి కదలెడియత్నము కానరాలేదు. లింగోద్భవకాలము సమీపించు సరికి నాతని కారాట మెక్కువయై మైమఱచి మంత్రము లుచ్చరించుచు, వ్యాఘ్రమునే శివుఁడని భావించి, చెట్టుమీఁద నుండియే, బిల్వదళములతోఁబూజింప దొరఁకొనెను. ఆతని పూజ పూర్తియగుసరికి వ్యాఘ్రము మృగరూపమును వదలి యీశ్వరునిలింగముగా మాఱిపోయెను. కావుననే యచటి యీ శ్వరుఁడు వ్యాఘ్రేశ్వరుఁడైనట్లు లాప్రాంతమునం దీమైతిహ్యము నేఁటికిఁ బ్రసిద్ధమైయున్నది. ఈప్రాంతము బహుసారవంతము.

శ్రీనాథునికిఁ గట్టఁబడిన విహారప్రదేశ మాతని గ్రంథముల లో నేదో యొక చోటఁ దటస్థింపకమానదు. ఈ భీమమండలిలో 'కోరంగి' యను క్షేత్రము శివరాత్రిమహాత్మ్యములోఁ బ్రవేశించినది. అందు చతుర్థాశ్వాసములో మాఘమాస వాసరములు వర్ణించుచుపట్టున దక్షారామభీమేశ్వరుని కోరంగి కంపినాఁడు. "భువనరక్షాదాక్షిణ్యుండు దాక్షారామభీమేశ్వరుండు దక్షిణజలధివేలావలయితోంబులగు నేలాలవంగలవలీమతల్లికా కుడుంగ క్రోడంబులఁ గ్రీడింపుచుటకునై సారంగలోచనలుఁ దానును గోరంగివెడలె"

శివరాత్రి. 4 ఆ. 30.

ఈకోరంగి యనునది కురంగేశ్వరుని నిలయము. శ్రీరాముఁడు కురంగిరూపుఁడయిన మారీచు నిటఁ జంపి కురంగేశ్వరుని బ్రతిష్ఠించె నని స్థలపురాణము. ఈ కోరంగిసవిధమున ఆత్రేయీనది సముద్రగామి యయినది. ఈకోరంగిగ్రామమున కెదురుగ ఏలాలవంగాదులు లేకున్నను, లవలీమతల్లికాకుడుంగ క్రోడంబులు నేఁడునుగలవు.

దక్షారామము.

భీమేశ్వర పురాణమునందు శ్రీనాథుఁడు ప్రధానముగాఁ గొనియాడినది భీమనాయకుని మహిమ. ఈవిషయమునే కాశీఖండము కృత్యాదిని "ప్రౌఢసర్భరసయఃపరిపాకమునఁ గొనియాడితి భీమనాయకుని మహిమ" యని వాక్రానియున్నాఁడు. ఆభీమనాయకుఁడు నెలకొనిన 'దక్షారామము' మహిమను గూడ సవిశేషముగనే చిత్రించియున్నాఁడు. ప్రౌఢసాదపంచాక్షరీ మంత్రోపాసకుఁడై కవితాప్రతిభను జేపట్టిన శ్రీనాథునకు, పరమే

శ్వరునకుఁ బ్రధాననిలయమై, పంచారామములలోఁ బ్రధానా రామమై, దక్షిణ కాశియనఁ బ్రసిద్ధినొందిన దక్షారామమును వర్ణించుట మిక్కిలిగ నావశ్యము. కృతినాయకుఁడగు బెండపూడి అన్నామాత్యునకుఁగూడ దక్షారామము భోగమోక్షనిలయము గావునను విశేషముగ వర్ణింపవలసివచ్చియుండును. శ్రీనాథుని కాలమునాఁటికి దక్షారామ మాతఁడు వర్ణించినంతటి మహావిభవముతోఁ దులతూఁగియుండిన నుండవచ్చును. నాఁటికంటె నేఁ డెంతయు వన్నెతఱిగియున్నను అతఁడు వర్ణించిన విభవవిశేషములు కొన్ని మిగిలియే యున్నవి. నేఁటి కైదువందలయేండ్ల క్రిందటి దక్షారామవిభవము నొకమాఱు స్మరించి నేఁడు మిగిలియున్న వేమో కొంచెము వివరించెదను.

ఉ. ఏ దెసఁ జూచిన న్విబుధు లే దెసఁ జూచిన భూనిమండలం
బే దెసఁ జూచిన న్హరిదధీశ్వరవర్గము వాసవాదియం
బే దెసఁ జూచిన న్నవమహేశ్వరమూర్తులు శ్రీనికుంభకుం
భోదర తండు భృంగిరిటి హూహూహుంక హాహాహులు దక్షవాటికన్.

భీమ. ౧-౧౦౩

ఇందుఁ బేర్కొనినట్టులు దక్షారామమునం దేదిక్కునఁ జూచినను విబుధులు లింగస్వరూపులై గానవచ్చుచునేయున్నారు. ఇంద్రాది దేవతావర్గము, ఈశ్వరునకుఁ జేదోడువాదోడుగా నుండునికుంభకుంభోదరాదులు మాత్రము గానరారు. దక్షారామము పశ్చిమపుదిక్కున గోగులమ్మ, ఉత్తరమున మండపల్లి, తూర్పుదిక్కున నూకాంబ, దక్షిణపుసీమలో ఘట్టాంబికయు నుండినట్లు వర్ణించియున్నాఁడు. పేరులు సరిగా తెలియరాకున్నను నేఁడును గ్రామదేవత లట్లేనిలిచియున్నారు. నూకాంబ ఘట్టాంబికలను గూర్చి

తెలిసియున్నవారు మాత్రము కొందఱే గలరు. ఈనలుగురు గ్రామదేవతలను శ్రీనాథుఁడు నాలుగుపద్యములలో వర్ణించియున్నాఁడు.

౧ అ కా...౧౨౦

భారతదేశమునందలి యష్టాదశయోగపీఠములలో మాణిక్యాంబికా శక్తిపీఠ మొకటి. ఆమాణిక్యాంబిక దక్షారామభీమేశ్వరుని సన్నిధిని సర్వశృంగారయుక్తయై ప్రేమతో వెలసియుండి సకలకళ్యాణదాత్రియై యుండె ననినాఁడు.

గీ. పృథివిఁ బదునెనిమిది యోగపీఠశక్తి
గణములో నెంచ సర్వశృంగార యగుచు
భీమనాథుని సన్నిధిఁ బ్రేమ వెలయు
మాణికాదేవి సకల కల్యాణమూర్తి.

ఈ మాణిక్యాంబిక భీమేశ్వరునిప్రేమ వెలసిన విషయమును గూర్చిన మైతిహ్య మొక్కటి మాణిక్యాంబాదండక మనుపేర నాప్రాంతమున నెలకొనియున్నది. దానిలోని యితివృత్త మిట్లున్నది. మాణిక్యాంబిక యొక వేశ్యవనిత. ఆమె దక్షారామమున ననే యొక వేశ్యకు జనించి పెరిగి పెద్దది యగుచుండెను. దక్షారామమున భీమేశ్వరుఁడు ప్రతిపర్వమునందు నందివాహనారూఢుండై యూరేగుచుండెడివాఁడు. ఒకనాఁడు భీమనాథుఁ డట్లూరేగుచుండఁగా, మేళతాళాదుల ధ్వనులను విని యది యేమి యని తల్లినడిగెను. ఆమె భీమేశ్వరుఁడు వైభవోపేతుఁడై గ్రామమునఁ బర్యటించుచున్నాఁడని బదులు చెప్పెను. నే నాతని వరించి పెండ్లాడెద నని మాణిక్యాంబిక తల్లితోఁ దెలిపెను. నీకుఁ దగిన వానిని సొమ్ములు విరివిగ నిచ్చువానిని జతగూర్చెదను. దేవు

నేల వరింతు? వని యెన్నివిధములుగనో తల్లి చెప్పిచూచెను. కాని యామె బోధనల నేపాటియుఁ జెవిఁబెట్టక, యాభీమేశ్వరుని వెం-డివచ్చి, భీమేశ్వరునే తన భర్తగ వరించి యాతని యాలయమునఁ బరమేశ్వరుని కెదురుగ నిలిచిపోయెను. అనాఁటినుండియు మాణి-క్యాంబిక సర్వోపాస్యమైన దేవతయైనది. నేఁటికిని వైశ్యులకు మాణి-క్యాంబిక కులదేవత. వైశ్యులు ప్రత్యేకముగ నాపరమేశ్వరికి మ్రొ-క్కుకొని, మ్రొక్కులు చెల్లించుచు నుపాసింతురు. ఆగ్రామమునం-దును పరిసరములందును వైశ్యులలోఁ బలువురు ఆమె పేరును గూడఁ దాల్చినవారై పేరెక్కినవారు గలరు. ఈమె భీమనాథుని క్షేత్ర-రమున తిరుచుట్టుమాలలో నెలకొని యున్నది.

గీ. ద్వాదశక్షేత్ర వికచపత్త్రములతోడి
దక్షవాటిక యనెడి కెందమ్మిఁ దొరికి
సప్తగోదావరాంబు నిర్ఝరము తేనె
నడుమ రాయంచ శ్రీభీమనాయకుండు.

దక్షవాటము వికసించిన రక్తపద్మమువలె నుండఁ, దానిచుట్టును పంద్రెండు క్షేత్రములు వికసించిన యాపద్మదళములవలె నుం-డును. ఈద్వాదశ క్షేత్రములు ప్రాగాదిదిక్కులలోను విదిక్కు-లందును గలవు. ఈక్షేత్రములున్న తావులం దెల్ల నొక్కొక్క-తీర్థ ముండెడిది. నేఁటికిని గొన్ని తీర్థములు గలవు. కొన్ని లోపిం-చినవి.

1. ఇంద్రేశతీర్థము. ఇదిభీమనాథుని ఆలయమున కెదురుగ తూర్పు దిక్కునందున్న సప్తగోదావరతీర్థములోఁ గలిసి యున్నది. ఒడ్డున నింద్రేశ్వరుఁడు గలఁడు. ఈయింద్రేశ్వరునకు ఆలయము గూడఁ గలదు.

2. సిద్ధేశ్వర తీర్థము. ఈతీర్థసమీపభూమిని సిద్ధేశ్వరుఁడు. దక్షుని యజ్ఞము జరిగినపు డిది ప్రాగ్వంశమున్నచోటఁట. లింగము మాత్రము గలదు. తీర్థముమాత్రము గానరాదు.
3. యోగీశ్వరము. ఇచటి యీశ్వరుఁడు యోగీశ్వరుఁడు.
4. యమేశ్వరము. అచటి యీశ్వరుఁడు యమేశ్వరలింగము. ఇది దక్షిణదిక్కునందు నున్నది. లింగము తీర్థము రెండును గలవు. దీనికే యజ్ఞతీర్థ మనియుఁ బేరు.
5. కాళేశ్వర తీర్థము. ఇచటి యీశ్వరుఁడు కాళేశ్వరుఁడు.
6. వీరభద్రేశ్వరతీర్థము. ఈశ్వరుఁడు వీరభద్రేశలింగము.
7. బ్రహ్మేశతీర్థము. ఈశ్వరుఁడు బ్రహ్మేశ్వరుఁడు.
8. కుక్కుటేశ తీర్థము. లింగము కుక్కుటేశ్వర లింగము.
9. కపాలేశ్వరతీర్థము. కపాలేశ్వరుఁడు.
10 సోమనాథేశ్వరము. లింగము సోమేశ్వరుఁడు
11 మహేశ్వర తీర్థము.
12 సప్తగోదావరము.

ఈ తీర్థములలోఁ గొన్ని నేఁడు లోపించిపోయి సాగుబడి యగుచున్న భూములుగా మాఱినవి. లింగములు మాత్ర మట నట నెట్టులో తలదాఁచుకొనియున్నవి నామములుమాత్రము మిగిలించు నిలిచియున్నది సప్తగోదావరతీర్థ మొక్కటిమాత్రమే. దాని ప్రాశస్త్యమును శ్రీనాథుఁడిట్లు లుగ్గడించియున్నాఁడు.

శా. శ్రీ భీమేశ్వరపాదపీఠవిలుఠచ్ఛ్రీసప్తగోదావర
వార్విభుగ్నోర్మిపరంపరా ఘుమఘుమప్రారంభ కోలాహల
శోభోద్వేజితపాతకౌఘము జగచ్చూడావతంసంబుల
క్ష్మీభద్రాసన మొప్పు దక్షనగరీక్షేత్రంబు ధాత్రీస్థలిన్

సప్తగోదావరము భీమేశ్వరుని పాదపీఠము మ్రోల నెలయుచునే యున్నది. కాని యాతఁడు వర్ణించినట్లు లూర్మిపరంపరలు గాని, ఘుమఘుమార్భటులు గాని యచటఁ గానరావు. తత్సవిధానమునం దనవరతము త్రైర్థికుల కోలాహలము మాత్రము వినవచ్చుచునే యుండును. ఈ సప్తగోదావరము, గోదావరి సప్తశాఖలను సప్తర్షులు అంతః ప్రవాహరూపముగాఁ గొనివచ్చుటచే నేర్పడినది. సప్తర్షుల తపఃప్రభావముచేఁ గొనిరాఁబడిన తీర్థమగుటచే నిది గంగానదికంటెను మిన్నయను భావమును శ్రీనాథుఁ డెంతయుఁ బ్రౌఢముగను ధ్వనిప్రధానముగను వర్ణించియున్నాఁడు.

గీ. రాజవంశజుఁడగు భగీరథుని వెంటఁ
బాఱుదెంచిన చదలేఱు పాటియగునె
సప్తమునిరాట్ప్రతాప సంప్రాప్తమైన
సప్తగోదావరంబుతో సారమహిమ.

మఱియొకచో నీసప్తగోదావరమును మణికర్ణికతో సదృశముగాఁ జిత్రించి యున్నాఁడు. దానితోపాటు దక్షవాటమును దక్షిణ కాశిగను వర్ణించియున్నాఁడు.

సీ. జహ్నుకన్యాతీర్థ సన్నివేశమునకు
దక్షిణాంభోరాశితటము సాటి
కమనీయమణికర్ణికా ప్రవాహమునకు
సప్తగోదావరజలము సాటి
కటకరక్షకుఁడైన కాలభైరవునకుఁ
బ్రకట పాతాళభైరవుఁడు సాటి
విశ్వాధిపతియైన విశ్వనాయకునకు
భీమనాథేశ్వరస్వామి సాటి

మోక్షవిభవంబునకు సాటి మోక్షలక్ష్మి
భోగమహిమంబునకు సాటి భోగమహిమ
వారణాశికి శ్రీ దక్షవాటమునకుఁ
దారతమ్యంబుఁ జర్చింప ధర్మ మగునె.

సప్తగోదావరము మణికర్ణికాతీర్థమునకు సాటియనుట దాని పవిత్రతకు సర్వథా తార్కాణము. గంగానదీతీరమున నెలకొనిన నగరమున విశ్వేశ్వరున కెంతటి ప్రసిద్ధియో భీమనాయకున కంతటి మహిమ యేర్పడినది. కాశిలోఁగల విశేషములన్నియు దక్షిణకాశియగు దక్షారామమునందును గలవని యీ భీమేశ్వరపురాణమునఁ బలుతావులందుఁ జేర్కొనఁబడినది. దక్షారామము దక్షిణకాశియనుట క్రింది పద్యము బరికింపుఁడు.

క. దక్షిణకాశీనగరము దక్షారామంబు....

గీ. గౌరి యొకర్తె తా కాశిగంగ యొకర్తె
కాశి యొకర్తె దక్షిణకాశి యొకతె
నలుగురును శంభునకు లోకనాయకునకు
రాణివాసంబు లనురాగరసము పేర్మి.

కాశిలో నుండిన దైవతము లిచటఁగూడ నేర్పడి యుండుటచే దీనికి దక్షిణకాశీనగర మను నామము సార్థకమని యిట్లు వివరింపఁబడినది.

సీ. భీమేశ్వరేశ్వర శ్రీ మహాదేవుండు
హిమధామమౌళి విశ్వేశ్వరుండు
సప్తగోదావర సలిలప్రవాహంబు
సాక్షాత్కరించిన జహ్నుకన్య
తిరుచుట్టుమాలెలోఁ దిరమైన గణపతి
యేకాంతఢుంఠి విఘ్నేశ్వరుండు

పనియు, అన్నిగ్రామముల వానికిని మల్యమే యనియు నీ పురాణ [illegible] తెలుపఁబడి యున్నది.

[illegible] ముఖ్యక్షేత్రములలో సర్వదేవతా నిలయమగుటచేతను, [illegible]శ్వరుడు నెలకొనిన తావగుటచేతను [illegible] క్షేత్ర ప్రాధాన్యము, దక్షిణదేశమందు ఆంధ్ర మండలమున భీమేశ్వరుడు, వివిధదేవతా నిలయమును నెలకొని యుండుటచే దక్షారామమునకును [illegible] ప్రాధాన్యమే. [illegible] శతాబ్దములలో [illegible] భీమేశ్వరుడు [illegible] నెలకొని [illegible] భీమేశ్వరుని [illegible] భోగములు [illegible] భీమేశ్వరుని [illegible] శ్రీనాథుని [illegible] నిత్య [illegible].

[illegible]

కాట నడుచక్కి నెన్నఁడో కాని యుండు
దక్షవాటి సువర్ణసౌధములమీఁద
నెన్నఁడో పిశాచములను గాని యింత సుఖుల
నెల్లకాలంబు దలంచు భీమేశ్వరుండు. భీమ. [illegible]

శ్రీనాథుని ప్రౌఢకవిత కలంకారమగుటచే విశ్వలోక [illegible]
భీమేశ్వరుఁడు దక్షపురి సానికూఁతులఁ దవిలినవాఁ డయ్యెను.
శ్రీనాథున కాపరమేశ్వరునియెడల నట్టి చన వుండుటచేతనే భీమే
శ్వరుని ధూర్త ప్రకారంబుగా సానివాడ కనుపుచు భృంగిరిటి
తండు నికుంభులను కయిదండ యిచ్చినాఁడు. అర్ధరాత్రమువేళ
నంతఃపురాంగనలం గన్నుమొఱంగి యీశ్వరుఁడును కదలవలసిన
వాఁడయ్యెను. ఆ తెఱఁగు నీ పద్యమునం దిట్లు చిత్రించినాఁడు.

మ. ఎనయంగల్గినకూర్మి భృంగిరిటిఁ గానీ తండుఁగానీ నికుం
భునిఁ గానీ కయిదండ పట్టుకొని సంభోగేచ్ఛ నంతఃపురాం
గనలం గన్నుమొఱంగి యప్పరవశం గన్నెలు కాఁదారి ప్రొ
ద్దున భీమేశుఁడు సానివాడ కరుగున్ ధూర్తప్రకారంబునన్.

అంతటితోఁ బోక పదునాలుగు మహాయుగముల [illegible]
యగు భీమనాయకునకు దక్షారామమహిమమున సాని[illegible]
యెప్పుడును మొగచాటు కాదని వివరించియున్నాఁడు.

క. పదునాల్గు మహాయుగముల
ముసలగు భీమేశ్వరునకు మొగచాటై యుం
డదు సానిపెండ్లి యెప్పుడు
నది దక్షారామ మహిమ మగునో కాదో.

మఱియు బెండపూఁడి అన్నయామాత్యుఁడు నట్టించిన మొగసాల
వాఁకిటి మహోత్సవసమయమునం దేకోలగ [illegible]

గీత వాద్యాదులు భీమేశ్వరుఁడు నాఁడవధరించె నని తెలుపుచు శ్రీనాథుఁడు సానికూఁతుల నెంతేని రమ్యాకారముగఁ జిత్రించి యున్నాఁడు.

"వెండియు భీమేశ్వరుఁడు వసంతపు మండపునను నఖండ విభవంబున నా ఖండలాది విబుధమండలంబు పరివేష్టించియుండ, ...నిలింప గంధర్వాప్సరోజాతులగు సానికూఁతులు గొలువ, ...కుంభిలీలాసక్త [illegible] సింహాసనకంచుక [illegible] చేల [illegible] లవలోకించుచు, [illegible] లవధ[illegible]చుచు, [illegible] లాలకించుచు...... వినోదించుచుండు" ఆనాఁడు భీమేశ్వరుఁడు వసంతపు మండపునను గాంచిన వేశ్యాలాస్యాదికము లేనాఁడును శారదానవరాత్ర్యుత్సవ సమయముల విలసించుచునే యున్నాఁడు. ఉత్సవసమయములలో భీమేశ్వరుఁడు నేఁటికిని [illegible] గట్టించిన మహోత్సవమండపమునసే కొలువు దీర్చుచుండును.

ఇఁక స్వర్గానుభవ మించుక పరికింతము.

సీ. [illegible] నా వెన్నెలతోఁ బోలు నీళ్లతో
[illegible] చూడ నొప్పగుచున్
[illegible]
తే. [illegible]

[illegible] దక్షవాటి [illegible] నాల్గువంకలను పద్యములతో నింపిన కాల[illegible] మాటకి నొప్పుగనే యుండును. కాని దక్షవాటి [illegible] [illegible] [illegible] [illegible]
[illegible]

సీ. వేదండవదన శుండాదండ మండలీకృత
ప్రోద్ఘూర్ణమాన పశ్చాత్పూర్వతనము
దేవగంధర్వాప్సరో వధూటీ స్తన
స్థానక శ్రీగంధ ధవళితము
కనకసౌగంధిక గంధోత్తమాంగంధ
నాగపుష్ప దళపుష్ప ధామము
జటులవీచీ ఘటాఘూట డోలారూఢ
హంససంసన్నినాదాలసంబు
భూరితీరావనీ ఘనీభూతమాత
జాతివకుళవనీ సమాచ్ఛాద్యమాన
బహుళసింధు ధునీవనబకమరాళి
దక్షపురియొద్ద సప్తగోదావరంబు.

ఈ నాఁడు సప్తగోదావరము పరిమితమైన జలపాతముమాత్రమే కలిగియున్నది. ఆనాఁ డొకప్పుడు ఏనుఁగు లీఁదుటకు సరిపడిన నీరుండెడి దేమో! అచ్చటి నీరు దేవగంధర్వాప్సరసలు జలక మాడఁగా నాఁటి వారల స్తనముల పూఁతగంధములచేఁ [illegible] నగుచుండెనఁట. ఈనాఁ డట్టి సప్తగోదావరముల నెవ్వాఁడు [illegible]సులు పోయి పుణ్యము వచ్చునని మాత్రమే యీ ప్రదేశమున స్నానము చేయవలసిన స్థితిలో నున్నది. నేఁడు నాచు [illegible] కాడ యధికముగాఁ గానవచ్చుచున్నది. కాని సుగంధపుష్పములు మూఁగు పద్మములు నామమాత్రమునకైన నచటఁ గానరావు. తీరభూమియందు శ్రీనాథుఁడు వర్ణించిన తోఁటలు వనములుఁ గానరావు గాని, పరిసరములందు మాత్రము నివిడము లగుచు నున్నవి. పరిసరభూమి యంతయు సారవత్తరమైనదిగాఁ దోఁచుఁ.

నాగవల్లీలతలతో నిండిన భూములు పెక్కులు గలవు. దక్షారామము తిమ్ములపాకల క్షేత్రాంతమునఁ బ్రసిద్ధమే. నాఁటి హంసలు క్రౌంచములు మచ్చునకైన నీనాఁడు గానరావు.

దక్షారామమునందలి వస్తుజాతములో శ్రీనాథుఁ డన్నిటి కంటె నెక్కుడుగా వర్ణించినది వేశ్యల సౌందర్యము. అట్లు లక్షణముగా వర్ణించుటకుఁ గారణము—శృంగారప్రియుఁడైన బెండపూడి యన్నామాత్యునిఁ గోరి సంచారారామములందుఁ బల్లెలలోను పట్టణములందును ప్రోత్సాహింపబడిన బాలలు దూతికలకు భూషావళులు లంచము లిచ్చుట. యీ విషయము నిట్టులు శ్రీనాథుఁడే యుగ్గడించి యున్నాఁడు.

శా. కాంచీకంకణతారహారకటక గ్రైవేయభూషావళుల్
లంచం బిచ్చుచు దూతికాతతికి గ్రీడన్ సపర్యాదరన్
సంధ్యాస్నానము దాఁటి కాంతారకవయున్ బ్రార్థించి లోలోపలన్
సంచారారామములందుఁ బల్లెలఁ బురిం బ్రోత్సాహంబుదబోవనల్.

ఇతని కుతూహలము మెఱయించుటకుఁ బోలె దక్షారామమున నీనాఁడు నిత్యోత్సవము విషయము మెఱయింపఁజేయుచు ముజ్జగంబులు గెలుచు ప్రశంసను గలిగించినాఁడు. మఱియు దేవేంద్రుఁడు భీమేశ్వరుని కరణముగా నిచ్చిన గంధర్వాప్సరోభామినీ చరణ నూపుర ఝుంకారములతో ముజ్జగంబులు జంకింపనుంకింపఁజేసినాఁడు. ఆపద్య మిట్లున్నది.

మ. మెఱయించున్ స్మరుఁ డిక్షుచాప మనిశంబుం దక్షవాటీమహా
ఘనమధ్యంబున ముజ్జగంబు గెలువన్ బుత్తెంచులీలం బురం
దరవిశ్రాణిత దేవతాభువన గంధర్వాప్సరోభామినీ
చరణాంభోరుహ నూపురస్వనములన్ జంకించు ఝుంకారముల్.

ఆ గంధర్వాప్సరసలు సాయంకాల సమయములందు దక్షారామ సమీపమునం దుపవనములలోఁ గల్పద్రుమముల నీడలందుండి, గంధర్వోపనిషద్రహస్యములను వక్కాణింతురఁట భీమేశ్వరుఁడు దక్షారామమునఁ బ్రతిష్ఠితుఁడైనపుడు దేవేంద్రుఁడాతనికి భీమ మండలమున ధారాదత్తముగా నిచ్చుచు, నాలువందల వార వధూటులను గూడ నిచ్చియుండెను. ఆ విషయమును శ్రీనాథుఁ డిట్లు వివరించి యున్నాఁడు.

చ. సురపతి మార్గశీర్షమున శుద్ధచతుర్దశి నాఁడు రోహిణిం
బొరసిన సిద్ధయోగమున భూతల మిచ్చెఁ బయోధి గౌతముల్
గరుసుగ నుల్యభాగయును గంద్రేడు లోనుగ దక్షవాటికా
వరునకు భీమనాథునకు వారవధూత్రిశతీద్వయంబుతోన్.

దేవేంద్రుఁడు దక్షవాటీశ్వరుఁడగు భీమేశ్వరునకు ధారాదత్తముగ నిచ్చిన భూమికి నెల్లలు ప్రాగ్దక్షిణములందు సముద్రము. పశ్చిమమునకు మహాగౌతమి. ఈ మండలమునకు మధ్యభాగము నందు గంద్రేడు (ఇది దక్షారామమున కొక యోజనము దూరమునం దున్నది) తుల్యభాగానదీ తీరమును గలవు. ఈ యెల్లల నడుమ నుండిన భూమిని దానము చేయుచు, నాలువందల వేశ్యాంగనలను గూడ నిచ్చెనని యీ పద్యమునవలనఁ దెలియుచునే యున్నది. నాఁటికి నేఁటికిని దక్షారామమున వేశ్యవాటికలు హెచ్చుగనే గలవు.

శ్రీనాథుఁడు పెదకోమటి వేమారెడ్డి యాస్థానమునందు విద్యాధికారియై పెక్కు శాసనములను రచించియుండెను గావున భీమనాథునకు దేవేంద్రునిచే భీమమండలము దానము చేయిం

చునప్పుడును నాఁటి మర్యాదల నన్నిటిని నీ దానశాసనమునఁ గ్రమబద్ధముగఁ జేసియున్నాఁడు. దానముచేసిన సమయము— మార్గశీర్ష మాసమున శుక్ల చతుర్దశీనాఁడు చంద్రుఁడు రోహిణీ నక్షత్రముతోఁ గూడిన శుభయోగము. ఈ దానమున సర్వ సమృద్ధి యేర్పడె నని యిట్లు వాక్రొని యున్నాఁడు

గీ. తుల్యభాగా తరంగిణీతోడఁ గూడఁ
గణ్వవాహినితోఁగూడఁ గనకరత్న
దివ్యపరిధాన సహితంబు దేవభర్త
ధరణి భీమేశ్వరున కిచ్చె ధారపోసి.

గీ. దాత త్రైలోక్యభర్త సృష్టశివుండు
దేశ మంభోధిగౌతమీతీరభూమి
త్రిపురవిధ్వంసనుండు ప్రతిగ్రహీత
యింత గొప్పదాని నరకలన నీ సమృద్ధి. భీమ. ౫. ౪౭, ౪౮.

సాధారణముగ నాఁటి కాలమునం దే ప్రభువైన నొక్కనికి భూదానము చేయునప్పుడు పరిసరమందలి ప్రజానీకమును బిలిచి, వారి భూదానవిషయముల నెఱింగించి, వారిని హెచ్చరించుట పరిపాటి. ఈ భీమమండల దానసందర్భమునందు సైత మాపరి పాటియే పాటింపఁబడినది. కనుఁడు—

సీ. ఓమహాజనులార భీమమండలమహా
గ్రామముఖ్యులార భట్టి కాద్రవైక
వాస్తవ్యులార విశ్వాసపూర్వకముగా
సావధానమనస్కులై వినుండు.
ప్రాగ్దిశకును యామ్యపశ్చిమంబులకును
నంభోధిగౌతము లవధిచిహ్న

లుత్తరమున మూఁడుయోజనంబుల తుద
పొలిమేర యిది చక్రవలయరేఖ
యీ మహాక్షేత్రమేను సర్వేశ్వరునకు
నింగుధరునకు దక్షవాటీశ్వరునకు
నిచ్చితిని ధారవోసి భీమేశ్వరునకు
నాసుధాకరతారకామాస్కరముగ.

ఆ. ఏలుకొండ్రు మీరలే పురాంతకునకు
పృథివియీగి బిడ్డ బిడ్డతరము
బ్రతుకుఁ డాశ్రయించి ఫణిరాజకుండలు
భీమనాథదేవు భూమిజనులు.

బృహస్పతి సదుపదేశమున దేవేంద్రుఁడు పురశాసనుండగు శ్రీ భీమేశ్వర శ్రీమన్మహాదేవరకు నంగరాగాది భోగవైభవ వినోదార్థంబుగా గజాశ్వ దాసదాసీ గాణిక్యమాణిక్య గోధేను సహితంబుగా భీమమండలంబు దక్షారామసమేతంబుగా సమర్పించె, నా భీమనాథుఁడును తనకు సామంతులుగను, ఇరుగుపొరుగువారుగను చాళుక్యభీమేశ్వరుని భైరవుని పల్వాలేశ్వర మ్మ[illegible]శ్వరులను గావించుకొని యీ భీమమండలిని బరిపాలించును. ఆ పరిపాలనా క్రమ మరయుదము.

మ. సరిసామంతుఁడు శ్రీకుమారవని కాచాళుక్య భీమేశ్వరే
శ్వరదేవుం డుపకంఠబాంధవుఁడు శ్రీసంవేద్యరాట్స్వరవుం
డిరువుంబొర్పును బల్వాలేశుఁడుమ్రుకండేశుండుగా నీ ల ని
ద్ధరణీమండలి భీమనాథుఁడు నిరాతంకప్రతాపోన్నతిన్.

శ్రీ కుమారారామ వాసియైన చాళుక్య భీమేశ్వరుఁడు, దక్షారామ భీమేశ్వరునకు సరియైన సామంతరాజఁట. దక్షారామ భీమ

శ్వర లింగము, కుమారారామ (సామర్లకోట) భీమేశ్వర లింగ మును ఆకారమునందును ఔన్నత్యమునందును సమానములే. ఆలయ ప్రాకార శిఖరాదులు రెండిట నుండినవి యొక్క తీరయి నవి; ఒకేపషమయిన రాళ్ళతో, ఒకజాతి శిల్పులచే నొకే తీరుగ నిర్మింపఁబడినవి. చాళుక్యభీమునిచే నివి నిర్మింపఁజేయఁబడిన వని నైతిహ్యము. చాళుక్యుల కొంతప్పుడు రాజధానిగ నుండిన భీమారామమునకు సమీపమున కుమారారామ భీమేశుఁడు వెలసి యుండుటచేతను, చాళుక్యభీమునకు భీమేశునెడ భక్తి తాత్పర్యములేర్పడి ఆలయ ప్రాకారాదుల నిర్మాణమున కాతఁడు మహాభిమానముఁ జూపుటచేతను, ఆ భీమేశుఁడు చాళుక్య భీమేశుఁ డయినాఁడని తోఁచును. ఈ విషయమును శ్రీనాథుఁడే యీ భీమేశ్వర పురాణమునఁ బంచారామములను గూర్చి వివరించు నెడల నిట్లు తెలిపియున్నాఁడు. "చాళుక్యవంశ రాజధాని యగు చాళుక్య భీమవర నామ గ్రామంబునఁ గుమారరత్నం బైన కుమారస్వామిచేతఁ బ్రతిష్ఠితంబగుటంజేసి కుమారభీమలింగంబనఁ బ్రఖ్యాతి నొందిన భీమారామంబును"

ఇది యిట్లుండ చాళుక్యభీముఁడు తనపేరిట దక్షారామ మునను కుమారారామమునను లింగములను స్థాపించి, భీమేశ్వ రుఁడను నామముల నా లింగములకు వెలయించెనని చరిత్రజ్ఞులు కొందఱూహలుచేసి యున్నారు. వారు చేయునది యూహా మాత్రమే కాని దానికి ప్రమాణ మిసుమంతయుఁ గానరాదు. అంతకుముందు భారతదేశమున లింగములే లేవని మఱికొందఱి యూహ. అది యవిచారమూలకమే యగునుగాని ప్రమాణము

కానేరదు. నేఁడు భూగర్భ పరిశోధనలు గావించుతఱి క్రీస్తునకుఁ బూర్వమందుండెడి లింగములుగూడ బయలుపడుచున్నవని తజ్జ్ఞుల యభిప్రాయము. చాళుక్యభీముఁ డని శ్రీనాథుఁ డనిన మాత్రమున చాళుక్యభీముఁడు తనపేరఁ బ్రతిష్ఠించిన లింగము భీమేశ్వరుఁ డనిన, శ్రీనాథుని పూర్వోత్తర వాక్యములే విరోధించును. కావున దక్షారామ భీమేశ్వరునితో సమానవైభవము గలిగి, భీమమండలికి ఉత్తర దిక్సీమలో నెలకొనియున్న కుమారారామ భీమేశ్వరుఁ డాతనికి సమానుఁడగు సామంత రాజుగ నుండె ననుట.

సంవేద్యమునకు రాజయిన భైరవేశ్వరుఁడు దక్షారామ భీమేశ్వరునకు సమీపమున నుండెడి బంధువు. ఇట సంవేద్యమనఁగా భీమేశ్వరునియాలయమునకుఁ దూర్పుగ నిరువదినాలుగు మైళ్ళదూరమున బ్రహ్మసంవేద్యము అను తీర్థమొకటి గలదు. అచట గోదావరీ శాఖలగు గౌతమి భారద్వాజి స్పర్ధగా ప్రవహించుచు సముద్రమునఁ గలియును. అచట నెలకొనిన యీశ్వరుఁడు భైరవేశ్వరుఁడు. ఆ సమీపమున భైరవపాలెము అనుపల్లె యొకటి మాత్రమే గలదు. ఈ భైరవుఁడు భీమేశ్వరున కుపసోదర బాంధవుఁడై నాఁడు. ఈ నదీసాగర సంగమము నందలి సముద్ర తరంగముల నుత్ప్రేక్షించుచు, కవి యీ భైరవేశ్వరుని మాహాత్మ్యమును గూర్చి వేఱొకచోట నిట్టు లుగ్గడించి యున్నాఁడు.

శా. కాశిం జచ్చినయంతఁగాని పడయంగారాని కైవల్య మ
క్లేశంబౌనటు వేశ్యనాయకునిచే లీలాగతిం జేసి రా
రో! శీఘ్రంబున మర్త్యులార! యను నారూపంబునన్ బ్రోయు నా
శాశాస్ఫాలన గౌతమీజలధి సంగక్షోభకల్లోలముల్. ౨.౧.౩

ఈ పద్యమున కాశీపట్టణము కంటెను గౌతమీ జలధి సంగమ క్షేత్రమాహాత్మ్యము నతిశయ చమత్కారముగఁ బ్రశంసించియున్నాఁడు. ఇది పరోక్షముగ నాంధ్రదేశ ప్రాభవమును వ్యక్తము చేయుచున్నది.

ఇరుగు పొరుగు వారు పల్వాలేశ్వరుఁడు, పుష్కరకంఠేశ్వరుఁడును. పల్వాలేశ్వరుఁ డనఁగా పలివెల గ్రామమునం దున్న కొప్పులింగేశ్వరుఁడు. ఇతఁడు దక్షారామ భీమేశ్వరునకు మూఁడు యోజనముల దూరములోఁ గౌతమీ నదీ తీరమున (కౌశికీ నది యొడ్డున) వెలసి యున్నాఁడు. ఈ పల్వాలేశ్వరుని గూర్చి మఱియొక చోట నీ రీతిగ వర్ణించి యున్నాఁడు

వాఁడె మాయింటివేల్పు పల్వాలపురమున
గొప్పలింగంబు ఫణిరాజకుండలుండు. కా. [illegible]

ఇట్లనే పొరుగున పశ్చిమ దిక్కునలో పుష్కరకంఠేశ్వరుఁడు వెలసి యున్నాఁడు. పుష్కరకంఠేశ్వరుఁ డనఁగా రాజరాజనరేంద్ర నగరమునఁ బుండరీకాద్రి (పుష్కరగిరి) పరిసరమున నెలకొని యున్న మార్కండేయస్వామి. ఈ పరమేశ్వరుని శ్రీనాథుఁడు భీమేశ్వర పురాణమునఁ బలుతావుల స్మరించియున్నాఁడు.

అట పుండరీకాద్రి యచట మార్కండేయు
నిలువేల్పు ముక్కంటి వెలసెం దొల్లి

రాజమహేంద్రవరము వర్ణించుచు— ౩. [illegible]

కమలాచలాగ్ర మార్కండేయ శివశిరః
శశిచంద్రికా క్షాళితసౌధవీథి
గోదావరీపుణ్యకూలంకషా జల

స్ఫారిత శ్రీరుద్రపాదయుగళి
...... సాంద్రవిభవంబు రాజమహేంద్రవరము. ౧ ౭-

అనినాఁడు. కమలాచలాగ్రమున (పుష్కరగిరి శిఖరమున) నెలకొనినవాఁడు మార్కండేయ శివుఁడనియు. గోదావరీ పుణ్య జలములచే నలంకరింపఁబడు నా స్వామి సన్నిధానమును రుద్ర పాద క్షేత్రమనియు వాడుకొనుట విదిత మగుచున్నది.

ఈ విధముగ తనతో సమానులు ఐయిన సిద్ధేశ్వరాది మహాత్ము లతోఁ గూడి భీమేశ్వరుఁడు దక్షవాటికా మహాక్షేత్ర సింహాసనా నాయకుఁడై భీమమండలిఁ బాలించె నని పై పద్యము తెలుపుచున్నది. శ్రీనాథుని కాలమునందు దక్షారామ వైభవము మహోన్నత మని యీ భీమేశ్వర పురాణము వ్యాఖ్యానించు చున్నది. ఆనాఁడు దక్షారామమునందు, దక్షాధ్వర ధ్వంసము జరిగిన సంఘటనలను గూర్చి చెప్పుకొనుచుండెడివా రుండి రనుట నిట్లు వివరించినాఁడు. నాఁడె గాక యీనాఁడును నట్లు కొందరు చెప్పుకొనుచునే యుందురు.

సీ. ఎచ్చోటఁ దాఁ బోలె నిర్ఝరూపముఁ దాల్చి
నతిసాధ్వసంబుతో నధ్వరంబు
పాటిల్లె నెచ్చోట భాషావధూటికి
నతిజుగుప్సిత మైన యంగవికృతి
యెచ్చోట మిచ్చుచ్చు నేడేసి నాల్కలు
కొండనాల్కలు దాఁకఁ గోఁతపడియె
నెచ్చోట నులివేఁడియెండఁ బండులు రాలి
పూషార్కవదనంబు బోసివడియె

దక్షుఁ డెవ్వాఁడటఁ బొట్టిలితల ధరించెఁ
నెందువందయ్యె నెవ్వాట నిందుఁ జేసుచుఁ
చెప్పవదురు వీరభద్ర విజృంభణంబు
భీమమండలి మంతు ప్రాఁచిపెద్దమునులు.

దక్షాధ్వర ధ్వంసము జరిగినచోటు నున్న కొలనును మాత్రము సతీకుండ మని యిప్పటి జనులు వ్యవహరింతురు. మిగిలిన చిహ్నము లేవియు నచట గానరావు. దక్షుని యజ్ఞాగార మగు నచ్చోట నా ప్రదేశమునకు దక్షారామ మని పేరు వచ్చినట్లు మాత్ర మీ భీమేశ్వర పురాణమున స్పష్టముగ నున్నది.

తే. దక్షుని సవనాగారము
దక్షారామంబు శివుఁడు తన్మధ్యమునన్
సాక్షాత్కరించియుండుట
మోక్షము భోగంబు ప్రాఁతె ముజ్జగములకున్.

భీమ ఖం. ౧

ఈ దక్షారామము మహాత్మ్యమును గూర్చిన పద్యములు నిట్లు ఉగ్గడించుచున్నాడు.

గీ. భీమనాథేశ్వరుని కన్నఁ బెద్దవేల్పు
దక్షవాటంబుకంటె నుత్తమపదంబు
సప్తగోదావరముకంటె సకలతీర్థ
సారమగు తీర్థరాజంబు జగతి లేదు.

౩-౧౫

గీ. భీమలింగంబు త్రిభువనస్వామి యెప్పుడు
సన్నిధానంబు సైకొనియున్నకతనఁ
దీర్థములలోన నుత్తమతీర్థ మయ్యె
దక్షిణానందవనవాటి దక్షవాటి.

౩-౧౬

దక్షవాటమునందు పరమేశ్వరుఁడు సాక్షాత్కరించి యుండుటకును, అది భోగమోక్షనిలయ మగుటకును గారణము పరమేశ్వరుని నోట మహర్షుల ప్రార్థనపై నీ తీరుగ వినిపించియున్నాఁడు.

గీ. ఎల్లకాలంబు నుండెద నిచట నేను
మొదలి మధ్యమా యామ రామసదనమునందు
కొండగుబ్బలిపై వేడ్క వీడుకొలిపి
మేరుసగ గాజపైఁ జాల మెచ్చు వదలి.

దక్షవాటమున శివగంగ రుద్రగంగ యను తీర్థములు రెండుండి నట్లు శ్రీభీమేశ్వరపురాణము చాటుచున్నది.

ఘనత శివగంగయును రుద్రగంగ యనఁగఁ
గూపములు రెండు దక్షవాటీపురమున
వెలసియుండు పాపముల నెల్ల నణఁకఁజాలు
నొకటి పిత్ృదేవతలఁ దృప్తి నొనుప నొకటి.

వీనిలో 'రుద్రగంగ' యిప్పటికిని నిలిచియున్నది. ఇది యొక కూపము. శ్రీభీమేశ్వరాలయ ప్రాకారమునందు ఈశాన్యభాగమున భైరవుని యాలయమునకు వెనుక నున్నది. దానికి నెదురుగా నాగాలయ ప్రాకారమునం దున్న దక్షిణ భాగమున 'శివగంగ' యను కూపము కూడ నుండెననియెదరు. అది మాత్రము కానరాదు.

పరమేశ్వరుఁడు త్రిపురాసుర సంహారంబు గావించినపిదప దనకుఁ జేదోడు వాదోడైన దేవతల నందఱి నాయాస్థానముల కనిపి, త్రిపురాసురులకుఁ గులదైవతంబైన యద్దివ్యలింగంబును పంచఖండంబులుగా ఖండించి, పంచారామములందును

పంచదివ్యలింగంబు లుండునట్లు గావించుచు మొదలిమామయగు దక్షప్రజాపతి కొనికెపట్టయిన యారామంబగుట దక్షారామంబున శివసన్నిధానంబై యుండునట్లుగా నెంచి తాను మున్నేటితటంబున నిర్ధూతస్ఫాటిక సంకాశంబును ద్రిలోక భామినీ విలోకనచ్ఛాయామాగుహవ్యాపచ్ఛ జ్యోత్స్నాభిషిక్త యుక్తాంగంబగు శ్రీ భీమేశ్వర లింగంబును బ్రతిష్ఠించెను. నేడు దక్షారామములోని భీమేశ్వరలింగము నేలమీదనుండి పదియడుగులకు హెచ్చగు నెత్తుననుండును. లింగము తెల్లనిఛాయాకృతి గలిగి స్ఫటికనిర్మితమైనట్లుండును. మరియు నేలమీదనే గానవచ్చెడి పీఠభాగమున చుట్టుకొలత [illegible] పదునాలుగడుగులవఱకు నుండును. లింగాగ్రమున మూఁడుచేతులు సమానముగ నుండును. మూలభాగమునందు చుట్టును [illegible] ఆనవాళులు గలవు. అదియంతయు చీకటితో నిండియుండును. ఆ మండపములోని గోడలందు తాతిబొమికలు గానవచ్చును. అచట పూర్వకాలము దీర్ఘశీర్షము లుండెడివని చెప్పెదరు.

ఈ స్ఫటికకాంతిగల లింగమునకు క్రిందినుండిమీదివఱకు నల్లనిచారలు రక్తములోనే గానవచ్చును. అవిపరమేశ్వరుని వ్యాఘ్రచర్మాంబరధారణమునకుదార్కాణ మని వాకొందురు. ఇవిగాక లింగమునకు శిరోభాగమునకు ముందువెనుకలలో రెండుగోతులు వంటివి గలవు. ముందుండెడి దానిని పార్థప్రహారమనియు వెనుకనుండుదానిని చీలయనియు నందురు. భీమేశ్వరునిసమీపమున సతీదేవియు పార్వతీదేవియునుగలరు. ఇరువురు పరమేశ్వరునిరాణులు నొకచో నుండుటయు నపూర్వమైన విషయమే. ఆయాలయమున నీశ్వరున కభిషేకముగాని పూజగాని చేయువలయునన్న ప్రాసాద

మునిమీఁదికిఁ బోవలయును. ఆయుద్యానమును శ్రీనాథుఁ డిట్లు అగస్త్యుని ముఖమున వెల్లడించి యున్నాఁడు.

అదె సంవేద్యము కోటిపల్లె యదె దక్షారామ మవ్వట్టణం
బదె యభ్రంకష సౌధకూటఘన హేలావాస మయ్యుద్యానసం
పద సొంపారెడి భీమలింగము మహాప్రాసాద భూమీధరం
బిదె సప్తర్షినదీ ప్రవాహ మిదె సంవీక్షింపు మే కాగ్రతన్.

3 ఆ. ౭౮.

దక్షారామ భీమేశ్వరునకు యోజనముమేరలో నున్నది. కోటిపల్లి గౌతమీనదీ తీరమునందున్న క్షేత్రములలో నిదియు నొక ప్రసిద్ధమైన శివక్షేత్రము. శివరాత్రినాఁడిప్పటికి నిచట గొప్పయుత్సవము జరుగును. పెక్కురు భక్తులానాఁ డచటికిఁ జేరుదురు. భీమేశ్వరుఁడు దక్షారామమున ప్రతిష్ఠితుఁడైన సమయమునకు అభిషేకమునకు గోదావరీప్రవాహమును గొనితెచ్చుటకై సప్తర్షులు రాజమహేంద్రవరమునకు (అఖండ గౌతమీ నదీతీరమునకు) పయనించిరి. ముహూర్తము తప్పిపోకుండ పరమేశ్వరుఁడు భీమలింగమునఁ బ్రతిష్ఠితుఁడుగానై యుండఁగ నభోమణి మీఁదినుండి కాంచి, తాను భీమేశ్వరునకుఁ బ్రతిష్ఠ గావించెను. సూర్యప్రతిష్ఠితమైన లింగము లకుఁజుట్టును సోమప్రతిష్ఠితమైన లింగము లన్ని దిక్కులయందు నుండుట పరిపాటి. కావున నీభీమేశ్వరలింగమున కన్ని దిక్కులందును సోమేశ్వరులు గలరు. వారిలో నొకఁ డీకోటిపల్లి యందలి సోమేశ్వరుఁడు. ఈ సోమేశ్వరలింగము లన్నియు దక్షారామమునకు యోజనముమేరలో దిక్కులందును విదిక్కులందును గూడఁ గలవు.

పూర్వమున—కోలంకయను గ్రామమున సోమేశ్వరుఁడు.

ఆత్రేయీనదీ తీరమున.

ఆగ్నేయమున దంగేరు గ్రామమున కణ్వానదీతీరమున

దక్షిణమున—కోటిపల్లి సోమేశ్వరుఁడు—గౌతమీనదీతీరమున

నైరృతమున కోరుమిల్లి గ్రామము.

పశ్చిమమున పులుగుర్త సోమేశ్వరుఁడు పిఠాపర్తి సమీపమునందలి సోమేశ్వరగ్రామమునం దున్నాఁడు. ఇది తుల్యా నదీతీరము నంటియున్నది.

వాయవ్యమున—వెల్ల గ్రామమున—

ఉత్తరమున—దొల్లంగిసోమేశ్వరుఁడు. తుల్యానదీతీరమున.

ఈశాన్యమున—పటవలిగ్రామమున ఆత్రేయీనదీతీరమున.

ఈవిధముగ దిక్కులందును విదిక్కులందును అష్టసోమేశ్వరులు నెలకొనియున్నారు. భీమేశ్వరుఁడు స్వయముగ నావిర్భవించి చంద్రభానుప్రతిష్ఠితుఁడై మహోన్నతి వెలయుచుండె ననియు ఏతద్ధామంబు సకలకళ్యాణనిలయంబు ననుట నీక్రింది గద్యము తార్కాణించుచున్నది.

"వెండియుఁ జంద్రభాను కృతప్రతిష్ఠుఁడును, ఆఖండలముఖ నిఖిల బర్హిర్ముఖ శిఖామణి మయూఖకిమ్మీరిత చరణారవిందుండును, సప్తపాతాళ భువనవిష్కంభ నిర్భేదసమాసాదితావిర్భావుండును, అమృతస్వయంభూ జ్యోతిర్లింగమయ మూర్తి ధరుండునైన భీమేశ్వరుఁడు భోగమోక్షప్రదాన దీక్షాధరుండై యందు వసించియుండు...అమ్మహాదేవుచేత నప్పుణ్యక్షేత్రంబు...మహాక్షేత్రంబన మహాలింగస్థానంబన దక్షిణకాశీ యనఁ గల్యాణనిలయంబన ననైశ్వర్య మహైశ్వర్యంబును నప్రతిమ వైభవంబును,

నవాజ్ఞానసగోచరంబును నసంఖ్యాతప్రమథగణ సమాకీర్ణంబునై యశేషకల్యాణనిలయంబై యొప్పును.” భీమ. ౨.౧౬.

మఱియు నీ క్రింది గద్యమున భీమనాథుని మహాత్మ్యము నుగ్గడించుచు, దక్షారామమున వెలసిన పరివారదేవతలను, దాని పరిసరమున నెలకొనిన తీర్థములను, భీమనాథుని సాక్షాత్కారమున భీమమండలికిఁ గలిగిన ప్రాశస్త్యమును, ఇతర క్షేత్రముల కంటె దీనికిఁ జేకుఱిన గొప్పతనమును పరమేశ్వరముఖమున నిట్లు వెల్లడించియున్నాఁడు.

“అనిశం కరుణాసామ్రాజ్య పట్టాభిషిక్తుండనగు నాకు నగణిత వేల్పు బ్రహ్మాండగోళంబునకు మిక్కుటంబుగాఁ బెరిగిన దేహంబుఁ బొట్టిచేసి, [1]తిరుచుట్టుమాలికలోన' గౌరీ జనార్దన రుద్ర కేశవ వినాయక దుర్గా తాండవేశ్వర నృత్యభైరవు లను దేవతాసప్తకంబు పరివేష్టింప, సకలలోకానందకర పరదారగమన పాపహారులు నైరృతి భాగంబున నధివసింప[2] అంతర్గర్భగృహంబు లోపల మాణిక్యాదేవీసహితుండనై,[3] సలిలనిధి వృద్ధగంగా కౌంతేయమహాతుల్యభాగా హేలానదీ సప్తగోదావర మాతృకా పరిష్కృత మండలంబున మధ్యమలోక భాగధేయంబును, విబుధగర్వపర్వతాశనివేదియు,...[4]మఖకుండికాతటాక సముద్దండపుండరీకమండప మకరందబిందు గండూషావ్యగ్రసముదగ్ర మధుపమండలాహంకార కిష్కిం కారకోలాహల కరంబిత మకరధ్వజ భుజాదండ మండలోన్మాదమును

---

1. ఇచటఁ జేర్కొనిన దేవతాబృందము భీమనాథుని లింగమునకుఁ బార్శ్వమునఁ గల యావరణములో నెలకొనియున్నది.

2. ఈ తిరుచుట్టు మాలికలోనే మాణిక్యాంబిక యుండఁ గలదు.

3. ఇందుఁ జేర్కొనిన తీర్థము లన్నియు భీమమండలిలోఁ గలవు.

4. యజ్ఞకుండము నేఁటికిని పద్మషండములతో నిండినదై యుండును.

మకోటపంక్తి శింజనీఝంకారంబును. ఆఖండలాది దిక్పాలక భరితగో పురప్రాంగణంబును, పాదుకాఖడ్గ ఘుటికా రసరసాయన మూలి కాంజనాకర్షణా దృశ్యాది విద్యాసిద్ధి క్షేత్రంబును,[5] అత్ర్యాత్రే యు...వాలఖిల్యా ద్యష్టాశీతిసహస్ర సంయమిసమాకీర్ణంబును, కర్ణకారాంబికా కరకమలపుటఘటిత కనత్కనక మణిమయడమ రుక ఘమఘమధ్వాన పరస్పరగర్జాన సముజ్జృంభిత గుహాశిఖండితాండ వంబును,[6] మార్కండేశ్వర, కుండలాముఖ సంవేద్యాంతర్వేది చాళుక్యభీమేశ్వర ప్రధాన నానావిధ శాఖోపశాఖాతీర్థసబాంధసం భరితంబున్నైన, యఖిలభువన భవనాభిరామంబైన దక్షారామం బును కైలాస మేరుమందరంబుల కంటెను గాంచీచిదంబర కాళ హస్తి శ్రీశైలాది మహాస్థానంబులకంటెను సేతుకేదారంబులకం టెను నతిశయంబుగాఁ జేసి, నాక్షేత్రంబునుమరగి, గరళకూట కృత్రిమభవ జ్వాలా ప్రస్తంభంబు సంస్తంభించి, త్రిపురపై తేయ ముదపతి గుండభాగ మకరికాపత్త్రి భంగంబులు దొలంగించి, భీమలింగంబు సర్వమంగళా దేవీయుండానును లోకరక్షణార్థం బుగా సథిష్ఠించియుండును." భీమ. ౩ - ౨౫

దక్షారామమున భీమేశ్వరుని సాక్షాత్కారముతోఁబాటు సకల దేవతాబృందము మహర్షివర్గము, వివిధతీర్థకదంబము సమ హరించి యుండుటచే దీనిమాహాత్మ్య మితరతీర్థము లన్నిటికంటెను

---

5. పవిత్రక్షేత్రము యున్నగు దేవతలు వసిష్ఠాది మహర్షులును గోపుర ప్రాంగణమునందు నేఁడును గానవచ్చుచునే యున్నారు. వ్యాసభగ వానుఁడు ప్రాసాదము నందలి యొక స్తంభమున నెలకొనియున్నాఁడు.

6. మార్కండేశ్వరతీర్థము — రాజమహేంద్రవరము. కుండలాముఖము — సంగమేశ్వరము. సంవేద్యము — వృద్ధగౌతమీసాగరసంగమము. అంతర్వేది — వసిష్ఠా సాగరసంగమము. చాళుక్యభీమేశ్వరము — కుమారారామము.

గొనియాడఁదగినది యని శ్రీనాథుఁ డీగద్యమునం దుగ్గడించియు న్నాఁడు. భీమనాథుని మాహాత్మ్యమున కియ్యది పరాకాష్ఠ.

దక్షారామమాహాత్మ్య మీ పురాణమునందుఁ బలుతాఁగుల బలురీతులను వ్యక్తమైయున్నది. అగస్త్యుఁడు వ్యాసునితో దక్షారామముతో సరియైన భోగమోక్షధామము వేఱొకటి లేదని చెప్పి నాఁడు. అందులకుఁ గారణములు—ఆ పట్టణము దక్షప్రజాపతి యజ్ఞదీక్షనవహించిన పుణ్యదేశమగుట, బ్రహ్మ విష్ణు పురందరాది దేవతలు మహర్షులును సభదీర్చిన చోటగుట, సతీదేవి శరీరము నుండిబయలు వెడలిన యోగాగ్నిని ప్రజ్వలింపఁజేసిన ప్రదేశమగుట, వీరభద్రుని పరాక్రమవిహార విలాసముల కది నాట్యరంగమగుట, అమృతమయుఁడై దివ్యతేజస్సమేతుఁడై స్వయముగ నావిర్భవిం చిన శాంతమూర్తి యగు భీమేశ్వరుని స్థానమగుటయును. ఈవిష యము నీతీరున శ్రీనాథుఁడు వివరించినాఁడు.

సీ. దక్షప్రజాధినాథ మహాధ్వరక్రియా
దీక్షాధిగమ పుణ్యదేశమునకు
బ్రహ్మవిష్ణుపురందర ప్రధానసుపర్వ
పరమసంసత్సభాభవనమునకు
దాక్షాయణీయోగ దహనార్చి రున్మేష
సామిధేనీమంత్రజాతమునకు
వీరభద్రభుజావిహార హేలాసమా
రంభనాటక నాట్యరంగమునకు
నమృతమయ దివ్యతేజస్స్వయంభులింగ
శాంత భీమేశ్వరేశ్వర స్థానమునకు
దక్షవాటంబునకు మోక్షధామమునకు
భోగజన్మస్థలమునకే పురము సరియె ?

భీమ ౩-౧౭

ఇట్లు భోగమోక్ష నిధానమగు దక్షవాటిలో సప్తగోదావరమున స్నానముచేసి "త్ర్యాయుషం జమదగ్నేః కశ్యపస్య త్ర్యాయుషం" ఇత్యాది మంత్రముచే నభిమంత్రించిన విభూతిని మూఁడు రేకల ధరించి, మొదటి ప్రాకారము దాఁటి లోనికిఁ జొచ్చి, క్రిందిభాగమున నందీశ్వరుని, మీఁదనున్న విఘ్నేశునిజూచి, మణిఖచితమైన సోపానమార్గమున భీమేశ్వరుఁడు నెలకొనిన మేడనెక్కి, సప్తపాతాళములను భేదించి వెడలిన జ్యోతిస్స్వరూపుఁడగు భీమేశ్వరస్వామిని గొలుచు మహేశ్వరభక్తునకు ముక్తికి లోపమేముండును ?

సీ. వేదిష్ఠమున సప్తగోదావరంబున
నఘమర్షణస్నాన మాచరించి
త్ర్యాయుషమంత్రాక్ష రాభిమంత్రితమైన
విమలభూతి త్రిపుండ్రముగ ధరించి
మొగలివాకిలిఁ దూఱి దిగువశాక్వరరాజు
నగరిపై నున్నని నముఁజూచి
మణిశిలాసోపాన మధ్యమార్గంబుగా
నభ్రంకషంబైన హర్మ్యమెక్కి
సప్తపాతాళభువన విష్కంభములను
దొలచి వెడలిన జ్యోతిః ప్రదీప్తమూర్తి
శంభు భీమేశ్వరేశ్వర స్వామిఁ గొలుచు
పరమ మాహేశ్వరున కేమి బ్రాఁతి ముక్తి.

భీమ. ౧-౧౭

ఈపద్యమున శ్రీనాథునకు భీమనాథునియెడఁ గల భక్తితాత్పర్యములు, వ్యక్తములగుచున్నవి. ప్రథమాశ్వాసములోని పద్యములన్నియు శ్రీనాథుఁడు మూలానుసరణము చేసెనట సాయముగ

ననుసంధానించినవి. ఈపద్యమున మాహేశ్వరుఁడు శ్రీభీమేశ్వరు నెట్లు గొలువవలయునో యాతీరునుగూడ వర్ణించినాఁడు.

అగస్త్యుఁడు వ్యాసునితోఁ గూడి శ్రీభీమేశ్వరాలయము నందు బ్రవేశించెనని తెలుపుచు, నాయాలయ ప్రవేశమునఁ గ్రమముగ సేయుదేవతల నెట్లు సంభావింపవలయునో యనుక్రమమును సూచించుటయు హృద్యముగ నేయున్నది. అగస్త్యవ్యాసులు అంతర్భాగమునఁ బ్రదక్షిణమాచరించుచు తిరుచుట్టు మాలికయందు నెలకొనియున్న హిమవద్భూధరరాజ తనయయగు శ్రీమనాథునియంతఃపురాంగనను సేవించి, ఢుంఢివిఘ్నేశ్వరునిఁ గొలిచి, దుర్గామహాదేవికి నమస్కరించి, వటుక భైరవునిఁ జూచి, విష్ణుని, బ్రహ్మను, ఇతర దేవతలకు నమస్కృతులు ఘటించి, శ్రీమనాథుని దర్శించుటకై హర్మ్యము నెక్కిరఁట. ఈ పరివార దేవతలందఱును ప్రథమా యావరణాలో నుండినవారే. వారిని దర్శించిన వెనుక శ్రీమనాథుని దర్శింపవలయుననుటయు నిందు వ్యక్తమగుచున్నది.

సీ. వణఁకు గుబ్బలరాచపాఁతి కూరిమికన్య
భీమనాథశుద్ధాంతభామఁ గొలిచి
కంధరంబుననుండి గంధసింధురమైన
గుజ్జువేల్పుఁ గుమారగురునిఁ గొలిచి
కైవల్యనిధికి దుర్గామహాదేవికి
సర్వమంగళకు నంజలి ఘటించి
యాశాతటీపటలీ శాటి కాకటు
వటుక భైరవు సిద్ధవరదుఁ జూచి
నలువ సేవించి యిందిరా నాథుఁ గాంచి
యితరపరివారదేవతావితతి కెల్ల

నేటికిఁ గొల్చి యొక్క రమ్యకోటిమునులు
మృడుని హాటకశైలంబు మీఁదినిలువు

అగస్త్యుఁడు వ్యాసునితో దక్షారామమునందలి విశిష్టతను గూర్చి తెలుపుచు, కార్తికశుద్ధపూర్ణిమనాఁడు భీమనాథుని దేవాలయము మ్రోల వెలిఁగెడి జ్వాలాతోరణము క్రిందనుండి యొకమారు దాఁటినచో నాతనికి ప్రాణమును విడుచుసమయమున యమపురద్వారమును దాఁటనక్కఱ యుండదని వక్కాణించి యున్నాఁడు.

గీ. కార్తికిక వేళ భీమశంకరునినగరఁ
దూఱు నెవ్వాఁడు చిచ్చులతోరణంబు
నతఁడు దూఱఁడు ప్రాణనిర్యాణవేళ
ఘోరయమపట్టణ ద్వారతోరణంబు.

ఈ జ్వాలాతోరణమహోత్సవము నేఁటికిని భీమనాథుని దేవాలయము మ్రోల జరుగుచుండును. ఎందఱో భక్తులు భీమనాథుఁ డాజ్వాలాతోరణమును దాఁటునప్పుడు భక్తితోఁ దామును దాఁటుచుందురు. ఆ తోరణమునకై కూర్చిన గడ్డిని తెచ్చుకొని పశువులకుఁ దినిపించిన పాఁడిపంటలు సమృద్ధిగ నుండునను నమ్మకముతో పెక్కుఱు హాలికులుకూడ నీ యుత్సవమునఁ బాల్గొనుచుందురు.

సప్తగోదావరమున స్నానముచేసి, భీమేశ్వరుని యాలయము మీఁది పసిఁడికలశమును గాంచి, పంచాక్షరీమంత్రమును జపించు శివయోగికి సంసారపు జంజాటము మరలఁ గలుగదని వివరించియున్నాఁడు.

ఉ॥ ఏట మునింగి లేచి పరమేశ్వరుమందిర సౌధవాటికా
హాటకకుంభముంగని షడక్షరమంత్రము జిహ్వం గూర్చి వా
చాటత సత్యతత్త్వుఁడగు శాంభవయోగివరేణ్యుఁ డేల జం
జాటపు సంసృతిం బొరలి చచ్చుచుఁ బుట్టుచునుండుఁ బార్వతీ

ఉ-౩-౪.

వసంతోత్సవము

భీమనాథుఁడు, దక్షారామమున నెలకొని శ్రీమాతుంబలిసి నిరాతంకముగఁ బాలించుచుండఁగా నరుదెంచిన వసంతసమయమున వసంతోత్సవము వైభవముతో జరిపించెనని మహోల్లాసముతోఁ జిత్రించి యున్నాఁడు. వసంతోదయమైనంతనే ఋతుచక్రవర్తి, భీమేశ్వరునకు కుసుమపిసరము కానుకఁ గొని తెచ్చెనఁట. దక్షారామమధ్యమున ప్రసరిన వాయువు లెంతయు నామోదభరము వెదచల్లినవఁట. ఏతావన్మాత్రమైనను శ్రీనాథుని గంటమున గాలులు వీఁగెనా యవి వింతరోచిర్మయము నూహ్యచుఁ గొనసాగును. అందును వసంతసమయమైనచో నిక చెప్పనేల?

శా॥ హేమంతావధిసంప్రబోధగురువుల్ హృజ్జాతతేజోఽగ్నిధా
య్యామంత్రాక్షరముల్ పటీరగిరి వన్యామంద వాతూలముల్
వేమాఱుం గలశీతనూభవవధూవేణీ భరాంతఃప్రసూ
నామోదగ్రహయాళువుల్ పొలసె దక్షారామమధ్యంబునన్.

ఈపద్యమున మలయగిరి మందమారుతములనే తేయుఁ బ్రౌఢముగఁ జింతించుచుఁ దనకుఁగల సంస్కృతవాఙ్మయ ప్రయోగ లాఘవమును బ్రదర్శించియున్నాఁడు. మలయగిరిసీమాటవి నవ సమూహామునుండి బయలుదేఱిన మందమారుతములు హేమంత

సమయావధిని బోధించు గురువులై మన్మథాగ్నిని ప్రజ్వలింపఁ జేయు సామిధేనీ మంత్రాక్షరములై, అగస్త్యుని రాణియగు లోపాముద్ర వేణీభారములోఁ బొనిపిన ప్రసూనతావిని గొనివచ్చు నిచ్ఛఁగలవై పికారామమధ్యంబున వీచినవఁట. ఈ పద్యములో నాతఁడుపయోగించిన పదములు ధాయ్యా, వన్యా, గ్రహయా ళువు అనునవి సంస్కృతభాషలో [illegible]. 'ధాయ్యా' అనఁగా అగ్నిహోత్రుని ప్రజ్వలింపఁజేయుటకై యజ్ఞములందుఁ బఠించు మంత్రము. దీనినే సామిధేనీమంత్ర మనియు నందురు. [illegible] ఈ పదమునకు వివరణము నిట్లు చేసియున్నారు. "సా సామిధేని ధాయ్యాఋక్ యాస్యా దగ్నిసమింధనీ" అనఁగా అగ్నిని మండింపఁజేయు ఋఙ్మంత్రము 'ధాయ్యా' యనియు సామిధేని యనియు ననఁబడును. దీని యర్థమును తెలిసికొనవలయున్న శ్రౌతసంప్రదాయమును తెలియవలెను. [illegible] నమరము నెమరునకైన వచ్చియుండవలయును. 'వన్యా' అనఁగా వనసమూహము. 'గ్రహయాళువులు' గ్రహించెడి స్వభావముగలవి. ఈ రెండుపదముల యర్థమును గుర్తించుటకు సంస్కృతవ్యాకరణపరిపాటిని ప్రకృతి ప్రత్యయ విభాగము తెలియుట యావశ్యకము. ఇఁక నీపద్యములో భావగర్భితముగఁ బ్రవేశపెట్టిన యంశము ఆమందమారుతములు వేమాఱుం గల [illegible]సూభవ వధూవేణీభరాంతః ప్రసూనామోదగ్రహయాళువులగుట. కుంభసంభవుని భార్యయగు లోపాముద్రాదేవి కొప్పులోపలనుండిన పూవుల పరిమళములను గ్రహించు స్వభావముగల వానినిగాఁ గాలులను జేసి, లోపాముద్రకుఁగల ప్రసూనధారణ

ప్రీతిని సాకూతముగ కవి వెల్లడించినాఁడు. లోపాముద్రకు పూవులన్న మిక్కిలి యాసక్తియున్నట్లు ఈక్రిందివిషయము స్పష్టముచేయుచున్నది. లోపాముద్ర కాశిలో మల్లెతీఁగలు నాఁటినట్లును, అవి పుష్పించి విశ్వేశ్వరుని పూజ కుపయోగించుచుండెనో యని యగస్త్యుఁడు వ్యాసుని క్షేమవార్తలడుగుటయు సరివిషయమునకు నుపోద్బలక మని తోఁచుచున్నది.

వ్యాసుఁడు, విశ్వనాథుని యాగ్రహమునకుఁ బాత్రుఁడై కాశిని బాసి దక్షిణకాశియగు దక్షారామమునకు వచ్చుచు మార్గమధ్యమున తుల్యభాగానదీతీరమున పీఠాపుర మునకుఁ బోవుచున్న యగస్త్య మహర్షిని జూచెను. అగస్త్యుఁడు వ్యాసుని యోగక్షేమములు తెలిసికొను సందర్భములో లోపాముద్ర కాశిలో నాఁటినమల్లీవల్లులను గూర్చి యిట్లు ప్రశ్నించెను.

క. కాశీనందన కంతే
కాలుల శిరములకు విరులు కల్పించునొకో
లీలావనాంతరమునను
మా లోపాముద్ర యిడిన మల్లీవల్లుల్.

ఇది లోపాముద్రకుఁ గల సుమనోవినోదమును వెల్లడిఁ జేయుచున్నది. తనయిల్లాలు వారణాసిలో నాఁటిన మల్లెల యొప్పునుగూర్చి ప్రశ్నించినయగస్త్యునకుఁ గూడ నాపూవుల మీఁద నాదర మెంత గలదో యీపద్యము చాటుచున్నది. ఈవిషయము సంతతమెని స్మరింపఁ జేయుటకే శ్రీనాథుఁడు దక్షారామమునందలి వాయువులను 'కలశీతనూభవ వధూమల్లీశిఖాగంధి ప్రసూనగ్రహయాళువు' లనుగా సమకూర్చియున్నాఁడు.

మఱియు నిచట వీచిన మలయగిరి వాయువులకు ముఖ్యముగ నుండవలసిన శైత్యము (చల్లదనము) మాంద్యము (మెల్లదనము) సౌరభ్యము (పరిమళము) కూడియుండె ననుటకే యీపద్యము కొంత తోడిగినది. హేమంతకాలావధిని వెలుపు గురువులగుటచే నీవాయువులు వేడిమి లేక చల్లదనము వహించి యుండె నని తెలియుచున్నది. మలయగిరి మీఁది వనసమూహము పట్టి వచ్చుటచే తినే యవి మందమారుతము లయినవి. ఇంకలో పాటు ప్రాకేపు కొప్పులోనికిఁ దొచ్చి యచటి పూలతావిని గొనివచ్చుటచే మారుతముల కొక విశిష్టమైన పరిమళము చేకూరి నది. ఇట్టి విశిష్టగుణములు గలిగిన మందమారుతములు దక్షిణానుమప్పంబునఁ బొలిసినట్లు గాన్పించే యవి మన్మథాగ్నినుజ్వలింపఁజేయుటకు నాయుధేసి మంత్రౌషధములుగా శ్రీనాథుని గంటమున వెలసినవి.

ఆవసంతోనయమున లతలన్నియుఁ బుష్పించినవి. తుమ్మెదలు చెలరేఁగి ఝంకారములు చేయఁబోడఁగినవి. ఆచ్చరలు మంచార ద్రుమవాటిలో పూలమద్యములు గ్రోలుచు తీగెలో కాపతియగు భీమనాథుని హిందోళమునఁ బాడిరట. మన్మథుని మూలసైన్యము దండెత్తుటను వెలఁబించుచు, తుమ్మెదల కోలాహలములు, చిలుకపలుకుల యుద్రేకములు, గోరువంకల సల్లాపములు, ఉద్యానవనములలో గండుకోయిలల కంఠములనుండి వెడలిన కోమలకు హుంకారములును జత గూడినవి. శ్రీనాథుఁడు లేవనములోఁ బడినను కలఘంసో క్తిలకంఠ కోమల కుహూకార రములను వినిపింపఁజేయక మానఁడు.

ఆవసంతసమయమున దక్షవాటికలో నచ్చరలు వారుణీరసాస్వాదమున మత్తిలి వీణలు మీటుచుఁ బాడిరఁట. అది యాతని నాఁటి జాతరలలోఁ గానవచ్చు పరిపాటి.

ఉ. జాదుర జాగురంచు మృదుచర్చరగీతులు వారుణీరసా
స్వాదమదాతిరేకములఁ జంద్రికఁ గాయఁగ దక్షవాటికా
వేగులమీఁదఁటన్ గనకవీణలు మీటుచుఁ బాడి రచ్చరల్
మోద మెలర్పఁగా భువనమోహనవిగ్రహు భీమనాథునిన్.

భీమ. 2-[illegible]

ఈనాఁడును దక్షారామ పరిసరములందు గ్రామదేవతల జాతరలు జరుగుచుండును. పెక్కుండ్రు వారుణీరసాస్వాదము చేసి వివిధమయిన వాద్యములతోఁ బాటలు పాడుచుండుట జరుగుచుండును. శ్రీనాథుని నాఁటి యచ్చరలు భీమనాథుని సేవించెడి వారవధువులై యుండనోపును.

అంతట భీమనాథుండు కేళీవిహారము సంపాదించి నాట్య వాటించి యందులకు వలయు గంధకర్పూరకస్తూరికాది ద్రవ్య వస్తువుల నొసఁగెనఁట వానిని గైకొని దేవభామాసమూహములతోఁ గూడి దేవతా స్త్రీలు భీమనాథుని కొలువవచ్చిరఁట. సర్వేశ్వరుఁడగు పాతాళభైరవుఁడు వీరభద్రుఁడు బ్రహ్మవిష్ణువులు ఇంద్రాది దిక్పాలురు ప్రముఖులు దేవతాగణములును గూడి వచ్చి యాయుత్సవమునఁ బాల్గొనిరఁట. భీమనాథుఁడును వచ్చిన వారినందఱను సౌహార్దముతోఁ జూచి సమ్మానము చేసెనఁట, యచటఁ జేరిన వారందఱకును వావివరుసలనుబట్టి స్త్రీపురుషు లొండొరులపై గంధము పసుపు కస్తూరి కర్పూరము మున్నగు

ద్రవ్యములు గలిసిన జలములు చల్లుకొనఁబోఁగి రని శ్రీనాథుఁ డిట్లు చిత్రించియున్నాఁడు.

సీ. హారాళముగఁ జల్లె నేలనాగ యొక్కర్తు
కుంభోదరుని మీఁదఁ గుసుమరజముఁ
గుటిలకుంతల భృంగిరిటి మోమునం దొర్తు
తాకించె నొలగఁదంపుఁ బసుపు
వక్షంబు లక్షించి వైచె గంధపుటుండ
వీరభద్రుని నొక్క నీరజాక్షి
చెవిలోనఁ బోలంగఁ జిమ్మె గొజ్జఁగనీటఁ
గాలభైరవు నొక్క కలువకంటి
కొమ్మ యందంద నొక్కర్తె కొమరసామి
యొడలియందు జవ్వాదియసలు గలిపెఁ
బునుఁగు మణికుంభమున నించి పోసె నొకతె
పొలఁతి విఘ్నేశ్వరుని తుండబొజ్జమీఁద.

ఈ విఘ్నేశ్వరుని మండూకజఠరుఁ డందురు. ఈగణాసనుఁ డీనాఁడు భీమేశ్వరాలయమున దక్షిణద్వారముముంగలి వాకిటనున్నాఁడు.

శ్రీనాథుని కాలమున రెడ్డిరాజులు నెఱపించు వసంతోత్సవములలో విలువగల యీ సుగంధద్రవ్యములు గలిపిన నీట నొకరిపై నొకరు చల్లుకొనుట యుండవచ్చును. ఈనాఁడును పిఠాపురము సమీపప్రదేశములలో దేవతాకల్యాణములు జరుగునప్పుడు పసుపు కుంకుమము గంధము కలిపిననీటిని (స్త్రీ) పురుషు లొండొరులపైఁ జల్లుకొను పరిపాటి గలదు. స్త్రీలో పురుషు లెవ్వరైన యొక ప్రదేశముతోఁ జిమ్మటగొట్టము చేకొని నీరును జిమ్ముచు వచ్చిన నాయుత్సవములలోఁ బాల్గొను వనితలు కస్సు

కొనిపోవుటయుఁ గానవచ్చును. ఆదృశ్యమును శ్రీనాథుండు దక్షవాటిలోఁ గాన్పింపఁ జేసినాఁడు.

> ఘట్టితరోద్ధతిం గరికుంభములఁ దీలిచి గౌతమీనదిం
> బుట్టిన సప్తవాహజలపూరముఁ గ్రుమ్మన నీఁదుచుం బరి
> పట్టమున న్మహోత్సవవిహారము సల్పెను గౌరిదేవి తా
> ల్పట్టి గణేశ్వరుండు సురభామిను లోలమునం దొలంగఁగన్.

విఘ్నేశ్వరుఁ డుద్రేకముమీఱఁ దుండముతో గౌతమీనదీజలము పీల్చి గ్రుమ్మునఁ జిమ్ముచు వీథిలో విహారముచేయుచుండఁగా దేవతాస్త్రీలు చాటున కొదిగిరఁట. వసంతోత్సవ సమయములలో సాధారణముగ నావివయస్సుగలవారిమీఁదనే చల్లుటయు నొక పరిపాటి. ఆసమయమునే శ్రీనాథుఁడు క్రిందిపద్యమునఁ దెలిపినాఁడు.

> అచ్యుతునిమీఁదఁ జల్లె ముగ్ధాబ్ధికన్య
> భారతీదేవి పద్మజుపైనిఁ జల్లె
> శచి మహేంద్రునిఁ జల్లె వసంతకేళి
> గంధకర్పూర కస్తూరికాజలంబు,

దక్షారామమునందలి మహోత్సవసమయములలో నా యీశాని వేసము దాల్చి, చేత [illegible] భిక్షాటనముసేయు వేళలఁ జూపించు నృత్యము లోకముల నుల్లసిల్లఁజేయునఁట. ఆ సాహసోపమును శ్రీనాథుఁ [illegible] ముగఁ జిత్రించియున్నాఁడు. [illegible] నిలిచిన [illegible] పొంకముగాఁ బిరుదులపైఁ బొరలియాడినది. [illegible] దాఁగిన యందెల ఝణత్కారము వేళ్లకుఁ బెట్టిన మట్టెల చప్పుడులతోఁ

గూడి యింపు నింపినది. అందమైన కుదురునిండిన పయోధరముల మీఁద ముత్యాలపేటలు మురిసియాడినవి. చెవుల వ్రేలాడు తాటంకముల వజ్రకాంతులు లేఁతవెన్నెలను క్రిందుచేసినవి. ఇట్టి యపురూపమైన విలాసములతోఁ గూడినవారవనితలు నృత్యములుసేయు పరిపాటిని శ్రీనాథునినోట వినకుండ నుత్సవ మెట్లు సాగును. ఆకవినోట వినవచ్చిన సొంపుఁ బరికింతము.

సీ. విరులదండలతోడి వేణికాభారంబు
పొంకంబు పిఱుఁదులఁ బొరలియాడ
మణితులాకోటికోమల ఝణత్కారంబు
రవళి పట్టెలమ్రోఁత యవఘళింపఁ
కుదురునిండిన చిన్ని గుబ్బచన్నుల మీఁద
ముత్యాలతిసరంబు మురువుఁజూప
వలమానతాటంక వజ్రాంకురచ్ఛాయ
లేఁతవెన్నెలఁ బుక్కిలించి యుమియ
సాని యీశానియై మహోత్సవమునందుఁ
గేల నవచంద్రకాంతంపు గిన్నెఁ బూని
ప్రీతి తాళఘటన మొనర్చు వేళఁ జేయు
మరులనృత్యంబు జగముల మరులుగొలుపు, భీమ ౧-౧౦౪

శ్రీనాథునకు దేవాలయమున నిట్టి వేశ్యాంగనా నృత్యము లనేకములు గానవచ్చి యుండును. దాని నీ పద్యమునఁ దాను మరులు (మోహము) గొని జగములు మరులుగొను నని యతిశయింపఁ జేసినాఁడు.

భీమేశ్వరపురాణమునకుఁ గావ్యత్వమొదవ నొసఁగినది శ్రీనాథుని ప్రతిభావిశిష్టమైన దృశ్య సాక్షాత్కృతిపద్ధతి కథాకథన కౌశలమును. వానికి సరిపడిన ఘట్టములు సంస్కృతమూలము నం దీతనికి జతఁగూడినవి. సాధారణముగ శ్రీనాథుఁడు తనకవితాధార సరియైనత్రోఁగులో నడచుట కనువైన ఘట్టములనే యనువదింపఁ బూనుకొనును. సంస్కృతభీమఖండము శ్రీనాథుని తెలుఁగు భీమేశ్వరపురాణమున కనువాద మని కొందఱందురు; గాని, యది నిశ్చయ మనుటకుఁ దగినయుపపత్తు లింకను గాన రావు. సంస్కృత వాఙ్మయములో మధురమైన సామగ్రి యేది కంటఁబడినను దానిని తనగంటమున కంటించి తెలుఁగుసీసములఁ గఱిగించి పోయుట యాతని కభిమతమైన విషయము. సంస్కృతకవితాసామగ్రి నంతయుఁ దనగ్రంథములలో నింపి, తరువాతి వారికిఁ బథప్రదర్శకుఁడైన శ్రీనాథుఁడు సంస్కృతమును విడి స్వాతంత్ర్యముగఁ దెలుఁగు సేఁతకుఁ గడఁగె ననుటకుఁ దగినయుపపత్తి బలమైనది గానరాదు. ఏదియో యొకమూల నుండిన దానిని తీర్చిదిద్ది మెఱుఁగు పెట్టుటయే యాతని పనివానితనము.

భీమేశ్వరపురాణమును ప్రబంధమును గావించుటకుఁ గూర్చిన వానిలో మూల మాధారము లేకుండ నెలసినది షష్ఠ్యాశ్వాసమునందలివిషయ మంతయును. దీనిలోఁ గృత్యాది, షష్ఠ్యంతములు, దక్షారామపురవర్ణనమునుగూడ శృంగారరసమయము గావించుటకే "పర్యంత మందార పారిజాతకవన రమణీకిన్నరీ సముదయంబు" అని ప్రారంభించి, కృతినాయకు

నకుఁ దనిపిపీఁజ భీమనాయకుని యెదుట వేశ్యాంగనాభంగిమములు ప్రదర్శింపఁజేసినాఁడు. దాక్షారామపురవరమును సర్వసంపత్సమృద్ధము నొనరించుచు "దాక్షారామవిలాసినీవతుల సౌందర్యంబు వర్ణింపఁగా జక్షుశ్శ్రోత్రకులాధినాయకునకుఁ శక్యంబె?" యని యబ్బుర పోయినాఁడు. అప్పారంబు వేశ్యలను, ప్రపంచ మంతయు సృష్టిచేసిన బ్రహ్మగాక 'జాణదేవర శ్రీపంచశరవిరించి' సృజియించెనఁట. కావుననే వారిసౌరును గడు సున్నితముగఁ జిత్రించి పాలకపలిఁగో నుండి లేవనెత్తినాఁడు —

సీ. ముడువంగ నేర్తురు మూలఁ గమ్మని తావి
గలుగు క్రొవ్విరులు లోఁ గందకుండ
మురియంగ నేర్తురు మోహనాస్పదమైన
మొగిలిపాకటిచాయ నగరవీథి
వలపింప నేర్తురు వలరాజు గెలిచిన
పెద్దకాలము వేల్పు భీమనాథుఁ
బలుకంగ నేర్తురు పాటలాధరముల
మొలకలేనగవులు ముద్దుగురియఁ
జందురునితోడఁ గల్పవృక్షములతోడఁ
దాగతో లక్ష్మితో నమృతంబుతోడఁ
గౌస్తుభముతోడ మున్నిటఁ గలిగినారు
విబుధగంధర్వజాతు లప్పాటిసతులు.

ఇట్లు నాఁటివేశ్యల జడలతీరు, విటుల వలపించు సౌరు, మాటల తీరు వర్ణించి యానాఁటి వేశ్యాంగనల దేవాంగనాజాతి వారినిగాఁ జిత్రించినాఁడు.

శ్రీనాథుఁడు మందమారుతప్రసారమును గావింపఁజేసిన, నా గాలి యెక్కడెక్కడికో పోయి వెలితిపడి ఇక్కట్టుఁబడును. అది పంచారామములందు బయలుదేరినా మఱి వెన్నుఁజనిలేదు. దక్షారామమున బయలుదేరిన మలయమారుతము తిలకప్రసూనముల తేనెలు, పోఁకప్రూవుల పరిమళములు పుక్కిలించి సలపక్కనది. కలమసస్యముల గామగోపికల చన్నుఁగవలమీఁది పైఁటలు తొలఁగించి, సప్తగోదావరతరంగములమీఁద జలవిహారము చేసి, దేవగంధర్వవిలాసినుల విహారహర్మ్యములలోనికిఁ దూరి, ఆఁడుపాములు సేవింపఁగ వెలితిపడుచు మలయజలతల గుబురులలో మెలఁగునఁట. ఇట్టి మలయమారుతము నొకపాత్రనుగఁ దయారుచేసి, యాతనిధూర్తచేష్టితములను వర్ణించి, బహుస్త్రీపరిషేవణమున శక్తి తఱిగి పొదలలోఁబడి తిరుగాడుట కడుహృద్యముగఁ జిత్రించినాఁడు కవి.

సీ. తిలకంబు బలు తేనియలఁ బోకమోకల
పువ్వుఁబాళల తావిఁ బుక్కిలించి
కలమగోపికల చిక్కనిచన్నుఁగవలపై
పటపల్లవంబులు వాయఁదట్టి
సప్తగోదావరజలతరంగారోహ
కేళీసుఖంబు లంగీకరించి
దేవగంధర్వలీలావతీహాటక
ప్రాసాదవలభిగర్భములు దూరి
ప్రతిదినము దక్షవాటీపురంబునందు
మలయవేలావనీ మందమారుతంబు
గంధసారలతాకుడుంకముల మెలఁగు
చిలువలేమలు సేవింప వెలితిపడుచు.

భీమ. 1-౮౭.

ఇంకఁ గుసుమారామములో కుమారవనమారుతములు రేఁగినవి. వానిగమనభంగి వేఱు. అవికూడ విలాసవతీభవన మణిగవాక్షములలో దూరినవి. అచటి పరిస్థానము కూడ నట్టిదే. ఆ వాయువులనను పరిమళము మాంద్యము శైత్యము జతఁగూడినవి. కాని యామారుతము లెన్నిటికో యుల్లాసమును గలిగించి యుపకరించినవి. కామువేటి యందున్న కమలములకు పరిమళభరమును గూర్చినవి. నాళికేరవనములోని క్రొత్త పూలమొగ్గలను వికసింపఁజేసినవి. అప్సరస్త్రీల విహారభవనము లందలి ఇంద్రనీల మణిగవాక్షములలో దూరి వారికిఁ జల్లఁదనము గలిగింపఁజాలినవి. భీమేశ్వరుని విశాలవక్షమునం దొప్పుచున్న సర్పములకు భుక్తి వెట్టినవి. రాజనారాయణస్వామి రమ్యభవనముమీఁదనుండిన గరుత్మంతునకు నాట్యము నేర్పినవి. ఇందఱ కన్ని యుపకృతు లొనర్చిన సుమారామవాయువులు వ్యాసునిమీఁద వీచి యాతనికిఁ గల మార్గాయాసము నణఁచివేసినవి.

సీ. కామవేటికల్యాణకమలషండంబుల
సౌరభ్యభారంబు సంతరించి
నారికేళాటవీ నవపుష్పకుట్మలి కా
వితతి కన్నెఱికంబు విడఁగొలిపి
యప్సరఃకాంతావిహారహర్మ్యస్థ
శశికాంతమణిగవాక్షముల దూఱి
భీమనాయకదేవు పేరురంబునఁ గ్రాలు
భుజగహారములకు భుక్తిఁ బెట్టి
రాజనారాయణస్వామిరమ్యభవన

తార్క్ష్యకేతనపతికి నర్తనము గఱపి
పొలసె నధ్వపరిశ్రాంతి పోడ వడంగ
మానితరుశాఖఁ గుమారవనానిలములు.

భీమ. ౨. ౮౨.

ఇచ్చటఁగూడ కుమారారామపవనములు ధూర్తవిటకృత్యములు కొన్ని జరుపకపోలేదు. నారికేళాటవీనవపుష్పసహకారవితతికిఁ గన్నెఱికంబు వీడుకొలిపిన నేట. ఆకన్నెఱికమును వీడుకొలుపుటలోనే కావ్యకళ యుట్టిపడుచున్నది. వ్యంగ్యముగా నొకవిటుఁ డొకవేశ్యకుఁ గన్నెఱికము వీడుకొల్పినపరిపాటి నిట స్ఫురింపఁజేయుచు శృంగారభావమునకు నొక ముద్రవేసినది. ఆ విటునే యప్సరఃకాంతావిహారహర్మ్యములలో గవాక్షముల దూరునట్లు చేయుటయు శ్రీనాథునిరసప్రవణదృష్టికి నిదానము. నివ్వటి వన్నియు వాయువులకు సహజముగ నుండెడియుపకృతి సామగ్రి చిత్రణమునందే పర్యవసన్నములు. సౌరభ్యశీతలభారమువహించి, భుజగహారములకు భుక్తి వెట్టుటచే నలసిపడి, [illegible] వాయువులు గావుననే, కాశీవిప్రయోగమున్న [illegible] శాంతిచే దపించుచున్న వ్యాసునిమూర్ఛ [illegible] ననఁగల్గినవి. ఇచట వ్యాసుని మూర్ఛ [illegible] "యప్సరఃకాంతావిహార హాటకహర్మ్య [illegible] వాతాయనము దూరి" కానక్కఱలేదు. కాని శ్రీనాథుని [illegible] గాలులు లేఁగెనా మూలమూలలకుఁ బోయి కాని బయటికి రావు. రహస్యస్థలములకుఁబోయి యొకక్రొత్తగుణమును దేకుంచ

నుండవు. కాని యీగుణమును గ్రహించుటకు పాఠకులకే వదలి వేయుటలో నాతని కొక యుల్లాసము.

ఆంధ్రకవితకు ప్రబంధముద్ర నొసఁగిననాఁటి నుండియుఁ గవులు ప్రసంగము నెట్టులో కలిగించుకొని కొన్ని వర్ణనములు తప్పక చేయుచు వచ్చిరి. సూర్యోదయసూర్యాస్తమయములు చంద్రోదయచంద్రాస్తమయములు నీవర్గముననుఁ జెందినవియే. కాళిదాసాదికవులుకూడ తమ శ్రవ్యదృశ్యకావ్యములలో వీని కొకప్రత్యేకస్థానము నొసఁగి, కల్పనలతోఁ బెంపొందించి చిత్రించియున్నారు. సంస్కృతసరిపాటిని తెలుఁగులోనికి సంపూర్ణముగ నవతరింపఁజేయఁ దలఁచిన శ్రీనాథుఁ డావర్ణనముల నెల్ల విడనాఁడును, వ్యాసుఁడు కాశిని వదలి దక్షిణకాశికిఁ బయనము సాగించునప్పుడు వీనిని నాలిగింటి నొకచో గుదిగుచ్చి పెట్టినాఁడు. ఇది మూలములో లేకున్నను కావ్యత్వముద్ర నిచ్చుటకుఁ బని పట్టి కూర్చినదియే. కాని దీనఁ గవితాస్ఫూర్తి యెంతయు జతఁ గూడినది.

సూర్యాస్తమయము కాఁజొచ్చినది. వెంటనే అన్నపూర్ణాదేవి సిద్ధవాహినీతటిలో జలకమాడి కైసేయఁదొడఁగినది. విశ్వనాథుని యుపార్చనములో తాండవారంభమునకు మద్దెలలు మ్రోగెను. కాలభైరవుఁడు మధుపానగోష్ఠికిఁ బ్రారంభ మొనరించినాఁడు. కుమారస్వామి వాహన మగు నెమిలి కంఠము సాచి క్కొక్కొరోకో యని క్రేంకార మొనరించినది. తుమ్మెదలు ముకుళింపనై యున్న పద్మములను వీడి చుంబితపుష్పితసుని చెంక-

లవిగాఁది కుత్కంఠతోఁ జేరినని. రాత్రివేళ రానై యుండినంతనే కానవచ్చినవారి నందఱను రసికులను మధుపానమత్తులను జేయు నుత్కంఠ కలవాఁడుంగాపుననే శ్రీనాథుఁ డిట్టిచిత్త్రరువును గీసినాఁడు. చరమాచలశిఖరమున దినకరుఁ డొక్కింత తడవు మసలినంతనే శ్రీవిశాలాక్షిని చిఱుబంతిపసుపాడి కైసేయ సిద్ధము చేయించుటయంటే శ్రీనాథుని భావుకత గానిపించుచున్నది. ఈ సీసపాదము ధ్వనిప్రధానమైన వాక్యము. దానిలో ప్రియసమాగమోత్కంఠను ధ్వనింపఁజేసినాఁడు కవి. కొమరుసామిరథము కంఠముసాచి క్రేంకారము చేసె ననుట యెంతయు నుచితముగ సౌకుమార్యమును జిలికించుచున్నది.

సీ. సిద్ధవాహిని నీటఁ జిఱుబంతి పసుపాడి
శ్రీ విశాలాక్షి కైసేయఁదొడఁగె
మొరసె నంతర్గేహమున విశ్వనాథుని
తాండవారంభ మర్దలరవంబు
మందార తరుపుష్ప మధుపానగోష్ఠికిఁ
బ్రారంభ మొనరించె భృంగవృందం
కొక్కొరోకో యని కొమరుసామిరథంబు
కంఠంబు సాఁచి క్రేంకార మిచ్చె
మొగుడఁ బాఁజీన యరవిందముల బాసి
గములు గములుగ మత్తభృంగములు గూడి
దుంతివిఘ్నేశు చెక్కు లుత్కంఠఁ జేర
నభినవంబైన యపరసంధ్యాగమమున.

[illegible]

ఇటులనే సూర్యోదయారంభమును గూడ తెలుఁగునుడికారపు సౌరుతో తీయఁగఁ గొనసాగించినాఁడు.

ఉ. తెలతెలఁబాఱెఁ జంద్రుఁడును దిన్ననఁ దారకచక్రవాళముల్
పలపలనయ్యె దీప్తికలఁ బద్మవనంబుల షట్పదాంగనా
కలకలముల్ చెలంగె వెడకన్ను మొగిడ్చె లలిం గుముద్వతుల్
తెలతెలవాఱెఁ జంభరిపుదిక్కునఁ దోఁచె ననూరురాగముల్.

భీమ ౨. ౪౫.

ఒక దృశ్యమును పాఠకులకుఁ గన్నులయెదుట సాక్షాత్కరించునట్లు చిత్రించుట కవితాశిల్పమున కొక పరాకాష్ఠ. శ్రీనాథుఁ డొక్కొకచో నట్టి శిల్పము నద్భుతముగఁ జిత్రింపఁగల దిట్ట. కాశినుండి వచ్చిన వ్యాసుని, తుల్యభాగానదీతీరమున నగస్త్యమహాముని కనుఁగొనునప్పటి దృశ్యము మిక్కిలి రమ్యముగ నెలసినది. ఆ దృశ్యములో నొక పరమమాహేశ్వరాచార పరాయణుని చిత్రించుచు వ్యాసభట్టారకుని మూర్తిని మనయెదుటఁ బెట్టినాఁడు. అతఁడు మూఁడు రేకలు తీరునట్లు నుదుట భస్మము దాల్చినాఁడు. మెడలో రుద్రాక్షమాలికలు దాల్చినాఁడు. మీఁది దేహమున యజ్ఞోపవీత కృష్ణాజినము లమరించినాఁడు. శిరమున చిగురుటాకులఁ బోలిన జడలు దాల్చినాఁడు. చేత నొక కమండలుపాత్రము (వ్రేళ్ళ) యందొక దర్భపవిత్రము, మూఁపునందు నైష్ఠికబ్రహ్మచర్య సూచనమగు పాలాశదండమును; శరీరము నవాంబుదమేఘమును బోలిన నీలిమతోఁ గూడి సాలవృక్షమువలె నున్నది. ఆతని యాకృతియే యాతఁడు పరమభాగవతుఁ డనియు, మాహేశ్వరాచారపరాయణుఁ డనియు, మానులలో నగ్రగణ్యుఁ డనియుఁ దెలుపుచున్నది. అట్టిపులినసంభవమునిని కలశసంభవముని పొడగాంచె నఁట. మాహేశ్వరాచారవీథిలో

మెలఁగఁదలఁచినవాని కీవేషము; ఇట్టిస్వరూపము జతగూడవలె ననుటను నీవర్ణనము తెలుపుచున్నది.

సీ. భస్మత్రిపుండ్రాంక ఫాలప్రదేశుని
రుద్రాక్షమాలికారూఢవక్షు
నుపవీతకృష్ణాజినోత్తరాంగునిఁ బల్ల
వారుణాంచితజటాపటలధారుఁ
దామ్రపాత్రాంగుళీదర్భమాలపవిత్రుఁ
దరుణకింశుకలతాదండధారుఁ
బ్రావృషేణ్యవినీలపాథోధరశ్యాము
సాలవృక్షప్రాంశుఁ జారుదేహుఁ
బరమభాగవతోత్తమప్రథమగణ్యు
విమలమాహేశ్వరాచారవీథిపథికు
నఖిలనీవారముష్టింపచాగ్రవరునిఁ
బులినసంభవుఁ బొడగాంచెఁ గలశజుండు.

భీమ. [illegible]

ఈమహాను లిరువురును గలిసి; యొకరి నొకరు కౌఁగిలించుకొని, కుశలప్రశ్నములు చేసికొనునప్పటి నై[illegible], వ్యాసుఁడు[illegible] కాశిఁ బాసిన కారణముఁ జెప్పుట కాముఖ[illegible]. వ్యాసుని ముఖమునందలి వికారము గుర్తించి [illegible] మాటి నడిగినప్రశ్నలు కాశిలో నివసించుట[illegible] గలిగెడివిఘ్న కారణముల నుగ్గడించుచున్నవి. [illegible] నగస్త్యునకు వ్యాసునెడఁ గలుగు సహా[illegible] చున్నది. దానిని వ్యక్తము చేయుటలో శ్రీ[illegible] తీయఁదనము తో[illegible]పఁజేసినది.

సీ. లోలార్కునకు నీకు లోలోన సేమేనిఁ
బోటి పుట్టదు గదా! మాటమాట
వెనకయ్య శ్రీడుంఠివిఘ్నేశ్వరస్వామి
ధిక్కరింపఁడు గదా! తెగువ నిన్ను
వాఁకొన్న నిన్ను మధ్యాహ్నకాలంబున
నరయకుండదు గదా! యన్నపూర్ణ
సెప మేమియును లేక నీయెడాటమ్మునఁ
జాటిఁ దప్పఁడు గదా! భైరవుండు

నెట్లు పాపితి మిస్నేటి యిసుకతిప్ప
యెట్లు పాపితి వాస్తలం బేనుకోసు
లెట్లు పాపితి చవిముక్తహట్టభూమి
యెట్లు పాపితి విశ్వేశు నిందుధరుని.

వ్యాసునకుఁ గాశిపైఁ గోపము గలుగుటకుఁ గారణము వర్ణించునప్పటి గద్యము రసానుగుణ మగు శైలిలో నడచినది. శైలిలోని వేగమే కోపమునకుఁ గూడ నొక వేగమును గూర్చునదిగా సిద్ధమైనది. వ్యాసుఁ డగస్త్యునితోఁ గాశిలోఁ దాను బడిన యిడుములు తెలుపుచున్నాఁడు. "మధ్యాహ్నకాలం బగుట నిరూపించి, భిక్షాపాత్రింబులఁ గేలఁ బూని, యతికఠోరజఠరక్షు ధాగ్నిత్రాసంబునకుఁ దోడగు తపనమయ ప్రచండకిరణకాండ ప్రకాండంబులు నెత్తి మండింప, లేదు నడువుండు పొండు కూడ దనునిషేధవాక్యంబులు చెవులు నిండికొన విప్రవాటంబులఁ బ్రతి గేహంబును బరిభ్రమించి, విసికి విసిమాలి వేసరి యలసి యారటం బొంది సొలసి జుంకించి తూలి దూపటిలి యుల్లంబునఁ గ్రోధం బగ్గలించినఁ వ్యాసుండు క్రోధాంధకారముచేఁ గన్నులు

చీకటులు గ్రమ్మఁగా, తన్నుఁ జూచెడి శిష్యులు భయభ్రాంతులగు నట్టు లతివేగముతోఁ జేతఁ దాల్చిన భిక్షాపాత్రమును నూఱు వ్రక్కలగునట్లు జాతి మీఁద నడివీథిలోఁ జిమ్మినాఁడఁట. వ్యాసుని క్రోధోద్రేకము తదనుగుణమైన బంధమున [illegible].

శా. కుక్షిప్రోద్భవనిస్ఫురత్క్షుధితసుక్రోధాంధకారంబునన్
జక్షుల్ రెండును జిమ్మచీకటులుగా సంరంభశుంభద్గతిన్
ప్రేక్షచ్ఛాత్రులు భీతిఁబొందఁ గడు నుద్రేకించి హస్తంబునన్
భిక్షాపాత్రము జాతిమీఁద శతధా భిన్నంబుగా వైచెన్.

రౌద్రరసస్ఫూర్తికి నరిపడినవృత్తము, ఆరభటీవృత్తి, ఓజో గుణము, తదనుగుణమైన ద్వితీయచతుర్థవర్ణ సంయోజనముతోఁ గూడిన సమాసములు, క్షకారప్రాసము నీపద్యమునం దమరినవి. పద్యము పూర్తియగుసరికి వ్యాసుఁడు భిక్షాపాత్రము నిశ్శేషముగఁ బగులఁ గొట్టినాఁ డనిపించుచున్నది.

ఆసమయంబున ప్రత్యక్షమైన విశాలాక్షిని శ్రీనాథుఁడు [illegible] వచన శైలిలో నతివిచిత్రముగఁ జిత్రించినాఁడు. అన్నపూర్ణా[illegible] శ్రీనాథుని హృదయములో వేదాంతవద్యో[illegible]గా, వృద్ధసీమంతిని, పంచాశద్వర్ష వయస్కయును; ఆమె [illegible] పలితసారమై యొప్పినదఁట. ముసుఁగుచెఱఁగు [illegible] సకేశంబాడు వేఁగు చన్నుల ప్రేఁగుఁదనంబున [illegible] జలదరించిన దని శ్రీనాథుఁ డనినంతనే మనకు [illegible] జలదరించును. ఆమె బోరుతలుపు వాయఁదట్టి, [illegible] చరణపల్లవంబు సాఁచి చూచిన చూపులో నొకనాట్యభంగిమను చిత్రించి పెట్టినాఁడు. అప్పటిరూపము పెణఁదకన్నులు [illegible]

కతోరపాతీనచ్ఛాయాదాయాదంబులై తలచుట్టును బలిసి పొలిచి నవఁట. ఈయుపమానము, కన్నులవిస్తృతియు నిరుపమానములు. అప్పటిమాపెయెలుఁగు కలమధురవీణాక్వాణ పాణింధమమై తెలసిన దఁట. ఇచ్చటి గద్యమున శ్రీనాథుని మధురభావన భావకులైనవారికి అనిర్వచనీయ మనిపించును. ఆమెను బరికించు నప్పటికి వ్యాసునకేగాక పాఠకులకు సైతము భయసంభ్రమ ములు పొడమును. ఈభావములే కాశీఖండమునఁ బద్యరూప మున వెలసినవి. ఉదాహృతిగా నిచటిగద్యము నచటిపద్యములు కూడఁ బరికింతము—

వ. అసమయంబునఁ గాశికానగర సోమవీథికా భవనవాటికా మధ్యంబున నొక్కయింటిమచ్చుకంటి, పంచాశద్వర్ష దేశీయ పలితసారంబైన వేణికాభారంబు కైవడ, ముడుసలి చక్రి వాకంబులతో నెకసక్కెం బాడువేఁగుచన్నుల ప్రేఁగుఁద నంబునఁ దనూవల్లి జలదరింపఁ, గంకణ ఝణఝణత్కా రంబు దోరంబుగాఁ గ్రక్కున గోపురద్వారంబు బోరుతలుపు వాయుందట్టి, యందియలరవలితోడం గూడి మట్టియల మ్రోఁత త్రిభువనంబుల నురుజగొనం, దేరుగడపయోలం జరణ పల్లవంబు సాఁచి, యనంగధ్వజపటకతోరపాతీన చ్ఛాయాదా యాదంబులైన వేణిదకన్నులు తలచుట్టునుంబలిసి సొలయఁ, గలమధురవీణాక్వాణ పాణింధమంబైన యెలుంగు నెత్తి మోఁబార్చిహ్మాగోత్తమా! శాపము సంహరింపుము."

భీమ. ౨. ౧౧౨

వేనలి పాటపాట వరవెండ్రుకతోఁ బలితండులాన్వయ
శ్రీ ఘటియింపఁ గై ఒదలి ప్రేఁక నిచన్నులు పాలవంకలై

కాఁ నసియార్ప వాలు తెలిగన్నులు కల్కితనంబు వీడ్కొనన్
మానినిహస్తమూఁది యొకమంజులభాషిణి వచ్చె వీథికిన్.

ఉ. వేదపురాణశాస్త్రపదవీనదవీయసియైన పెద్దము
త్తైదువ కాశికానగరహాటకపీఠశిఖాధిరూఢ య
య్యాదిమశక్తి సంయమివరా! యిటు రమ్మని పిల్చె హస్తసం
జ్ఞాదరలీల రత్నకటకాభరణంబులు గల్లుగల్లనన్.

ఈప్రకరణమున విశాలాక్షీదేవి వృద్ధసీమంతినియైనను విశ్వనాథుని శుద్ధాంతము గావుననే శ్రీనాథుఁడామెరామణీయకమును మఱింత యందముగాఁ జిత్రించినాఁడు. ఇంతకు శ్రీనాథునకు స్త్రీమాత్రము గానవచ్చిన నామెవేణీభరమును, యురోజములతీరును, కంకణ క్వాణమును, అందియులరవళిని మట్టెలమ్రోఁతను వినిపింపక మానఁడు. కాని యవి యన్నియు వయసునుబట్టి యౌచిత్యమును పహించియుండును.

అన్నపూర్ణాదేవి వ్యాసునితో నిందలపాటు నణఁచి, "కాశీ పరమేశ్వరునకు కూరిమిభోగపురంధ్రి; దానిపై నీవుఁ గోపింప దగదు. ఇప్పటికే నీపై నిందుమౌళికెంతకోపము వచ్చియుండునో! నీవు బ్రాహ్మణుఁడవుగావున నీవు చేసిన నేరము సహించినాము. మఱి మాటాడక నీవు భిక్షగొనుటకు ర"మ్మని వ్యాసుని సిగ్గు పడు రునిగఁ జేసినది. ఆదేవిదాక్షిణ్యమునకు వ్యాసునిహృదయము కరగిపోయినది. విశాలాక్షికి మఱింత జాలికలుగునట్లు ప్రసంగించినాఁడు. ఇచటి వ్యాసుని ప్రసంగమును గవి సమయోచితము సరసముగ నడిపించినాఁడు. పద్యమంతయు వాత్సల్యము ముద్రకపడు నట్లు సాగినది.

శా. తల్లీ! యిన్నిదినాల కేనియు సుధాధారారసస్యందియై
యుల్లంబున్ సుఖయింపఁజేయు పలుకుల్లో వింటి మీవీటిలోఁ
బెల్లాఁగొన్నకతాన నే నొకఁడనే భిక్షానకు వ్యర్థునో
యెల్లన్ శిష్యులఁ గొంచువత్తునో నిజం బేర్పాటుగాఁ జెప్పుమా!

అనుపలుకులతో నాజగన్మాతహృదయము ద్రవించినది. శిష్యులను నీవుఁ గూడుకొని మాధ్యాహ్నికక్రియలు గంగానదిలోఁ దీర్చి వెంటనే రండు. ఇంతలో నే నింటిలో వంటకము చేయించి మీ కందఱకుఁ దృప్తిగ భోజనముఁ బెట్టెద ననినది.

ఈభోజనపరికరణ మంతయు శ్రీనాథుఁడు చాల వింతగను సంప్రదాయానుగతముగను నడిపించినాఁడు. కాశిలో నన్నపూర్ణా వడ్డి పెట్టించిన భోజనము లన్నియు, ఆంధ్రదేశములోని భోజనములై వెలసినవి. రాణివాసపుమర్యాద లన్నియు నేర్పడినవి. తంబళీజనంబుచేత వ్యాసుని రాక యెఱిఁగించిన వెనుక, విశాలాక్షి బంగారుగోడుగుపావలు తొడుగుకొని, రెండవవయసుతాంబూలకరండవాహినికై దండ పట్టుకొని యేతెంచి రండు విచ్చేయుం డని సగౌరవముగా లోనికిఁ దోడ్కొనిపోయి, వివిధోపచారసమేతమైన చతుశ్శాలాభోజనమందిరమున వృద్ధానుపూర్వంబుగ వ్యాసుని శిష్యులనుగూడ నుచితాసనంబులఁ గూర్చుండ నియమించినది. దీనిలో మునిమీఁది గౌరవము అన్నపూర్ణకుఁ గల నాచరికము తెల్లమగుచున్నవి.

ఆదేవియాజ్ఞచే దివ్యవనితలు వచ్చి అరటాకులు వెట్టిరి. ఆయరటాకులలో తెలుఁగుతన ముట్టిపడినది.

క. మొగి విరిసి కలువ గూడక
పగులక వెడలుపున నిడుపుఁ బసిమియుఁ గలతేఁ

జిగురరటాకులు పెట్టిరి

జిగదిగ నద్దేవియాజ్ఞ దివ్యపురంధ్రుల్. [illegible]

అగ్రిము లున్న యరటాకులు; చివరివఱకు పఱచి, [illegible] లేక పగిలిపోక పొడవు వెడలుపు పచ్చందనము గల లేతయరటాకులు దివ్యపురంధ్రులచే వేయించినాఁడు కవి. పదార్థములకేంతేకాను ఆకు లెంతయు నాకర్షకములుగా నుండెను. ఇట్టి యరటాకులలో భుజించుట తృప్తికర మనెడి కవియూహాను మన కేసద్యము చెప్పక చెప్పుచున్నది. కావుననే శిష్యులకు వ్యాసునికి గూడ నాయరటాకులు చూచినంతనే గుండె ఝల్లనినది.

పిమ్మటఁ బంక్తిపంక్తికి వచ్చి విశాలాక్షి గంధపుష్పధూప దీపములతో నర్చించి పూజ లొనర్చినది. అందఱుఁ గూడి శాంతి సూక్తములు పఠించి యాశ్వరున కభిషేకములు చేయు మనినది. ఈయమృతాన్నములు ఈపదార్థములు మెల్లఁగ భుజింపుఁడు : మీభుక్తిచే విశ్వనాథుఁడు తృప్తి వహించుఁగాక యని, [illegible] కాచారప్రపత్తు లన్నియు వెలయింపఁజేసినాఁడు [illegible] దేవిచే కవి. క్రమముగా నందఱికి నిట్లు ప్రార్థించుచు [illegible] యాపోశనములు పోయించినది. అరటాకులు వేసి, [illegible] లేకుండ నీయమృతాన్నములు మహదానంద భోజనము [illegible] వారికయినను వింత గొలుప కుండునా? [illegible] కవి సహజముగఁ జిత్రించినాఁడు.

ఉ. వండినచొప్పునుం బొగపువాసనయుం [illegible]
భాండసమృద్ధిసంపదయుఁ బానవిధూళియు సర్వమంగళం
బండజయాన రిత్త ప్రియ మాఁడెడు నేఁడును భోజనంబు లే
కుండుట గాననయ్యె ససితోత్పలగంధిని యేమి మాయయో!

చ. చల్లని సౌమ్యదృష్టియుఁ బ్రసాదము మాధురియు న్వివేకము
న్వెల్లదనంబు మాఘ్యమును నిర్మలినత్వముఁ జూడవచ్చినన్
గల్ల యొకింతయేనిఁ బొడగానఁగరా; దరటాకు చూచినన్
బుల్లని గుండె యోగిరము శాకములుం బొడగానరామికిన్.

ఆ. ౧౩౩, ౧౩౪.

పాత్రశుద్ధ కాజ్యము చిలికి పదార్థములు వడ్డింప కుండుట యేమి ద్రోహమా? యనుకొనిరి. కాని యిన్నాళ్లవలెఁ గాక యీనాఁడు మనల సందఱను బూజించి, మనచే దీవనలు గైకొని, యపోశనంబులు వడ్డించిరి. ఇది యంతయు వ్యర్థము కావచ్చునా? యని తృప్తిపడిరి. ఆఁకలిచే నటమటించువారి కాపాటియూరట గలుగుటయు సహజముగనే యున్నది. ఎల్లవారికి నాపోశనములు పోసిరా? భుజింపుఁడు. లెండు. మీ కిది యమృత మగుఁ గాక. ప్రార్థన పోయెను సుండి. అని దోసిలి యెత్తి నమస్కరించుటయు, భోజనావసరములలో పూజ్యులకుఁ జేయు గౌరవపరిపాటి. ఈ నాఁటికి నాంధ్రదేశమునఁ గానవచ్చు నదియే.

"ఆముక్తైదునయాజ్ఞచే బ్రాహ్మణు లందఱు ఆపోశనము లెత్తినంతనే అరటియాకునడిమికిఁ, బిండివంటలు దివ్యాన్నములు, షడ్రసములతో నిండిన పదార్థములు నొక్కపెట్టున నవతరించినవి" అని తెలిపిన శ్రీనాథుఁడే, వచ్చినపదార్థము లన్నిటి నొక్కొక్కటిగ మరల వివరించి తెలిపినాఁడు. ఈవివరించుట శ్రీనాథునకుఁ గల భోజనప్రియత్వమును, ఆతనినాఁ డాంధ్రదేశములో నుత్తమ భోజనావసరములం దుపయోగించు పదార్థములును మనకుఁ దెలియుచున్నవి. లేకున్న పై వాక్యముననే పత్త్రిపాత్రి

మధ్యంబున నవతరించిన పదార్థములజాతి యంతయు [illegible] చునే యుండఁగ, ఈవిస్మృతి యక్కఱయేలేదు.

ఉ. పప్పును పిండివంటలును బాయసముల్ ఘృతముల్ గుడంబులుం
గుప్పలుగాఁగఁ బెట్టినను గూర్పఁగఁ గూడిన యేఱుఁబ్రోలతె
ల్గపప్పురభోగివంటకముఁ గమ్మని తాలెపుసాజపిండితో
నొప్పులుగా భుజించిరి బుధోత్తము లాఁకటిచిచ్చుపెచ్చునన్.

ఈ తెలుఁగునాఁటి పిండివంటలను తెలుఁగునుడికారముతోఁ బలికినాఁడు.

శా. ద్రాక్షాపానకఖండశర్కరలతో రంభాఫలశ్రేణితో
గోక్షీరంబులతోడ మండెగలతోఁ గ్రొన్నేతితోఁ బప్పుతో
నక్షయ్యంబగు నేఱుఁబ్రోలకలమాహారంబు నిశ్శంకతం
గుక్షుల్నిండఁగ నారగించితిమి యక్షుద్రక్షుధాశాంతికిన్

భీమ. ౨. ౧౩౯, ౧౪౦

ఇది సంస్కృతశైలిలో నడచిన పదార్థవర్ణనపరిపాటి. ఇంతటితో సరిపెట్టక "ఇవ్విధంబున నాజ్యధారాప్రవాహంబును శర్కరాక్షోదసికతాంచితంబును, పాయసాపూపసంపన్నంబును, కలమాన్నపూర్ణంబును, ద్రాక్షాగోక్షీరక్షౌద్రపుంప్రేక్షుఖండ మండితంబును, రంభానారికేళఫల శాకపాకసాకల్యకల్యాణంబును, సూపసారసావళీపానకప్రచురంబును, శరచ్చంద్రచంద్రికాధవళ[illegible]సమృద్ధంబైన భోజనోత్సవంబు...అస్మన్మనోరథవిహారఘంటాపథంబై ప్రవర్తిల్లె" నని తనివితీఱ మఱియొక మాఱు విస్తరించినాఁడు. ఈవర్ణనములో తుదిని వ్యాసునినోట ననిపించినాఁడేగాని నిజముగను "అస్మన్మనోరథవిహారఘంటాపథము" అని తనకుఁ దృప్తియైన భోజనమునే యుగ్గడించినాఁ డని చెప్పవచ్చును. శ్రీనాథుఁడు

భోజనము నెవరిచే నెవరికిఁ బెట్టించినను ఖండశర్కర పాయసము పెసరపప్పు కమ్మఁగాఁగాచిన ఆలనేయి పానకములు దధిఖండములు లేకుండఁ బోసియుండదు. కృత్యాదిని లింగనమంత్రిని నవీనరుక్మాంగదునిఁ జేసి యాతనిచే ద్వాదశీపుణ్యవేళలందుఁగూడ నిట్టిభోజనమునే పెట్టించినాఁడు.

సీ. ఖండశర్కర జున్ను కండచక్కెరలు దో
సెలు వడ లేసె పాసెములతోడఁ
కమ్మఁగాఁ గాచిన కటియాల నేతితోఁ
గమనీరు పంచభక్ష్యములతోడ
సంబారములతోడి శాకపాకములతోఁ
బక్వమైన పెసరపప్పుతోడఁ
తేనియధారతోఁ బానకంబులతోడ
శిఖరపాడబరసశ్రేణితోడ
వచ్ఛలవణాదికముతోడ నమృతఖండ
పాండరంబైన దధితోడ బ్రాహ్మణులకు
భోజనము పెట్టు ద్వాదశీపుణ్యవేళ
లింగమంత్రి నవీనరుక్మాంగదుండు. భీమ ౧. ౭౦.

ఇంతవఱకుఁబోనేల? ఓరుగల్లులో పూటకూళ్లయింటిలోఁగూడ నొకసూఁ ఇట్టిభోజనమునే పెట్టించినాఁడు క్రీడాభిరామములో.

ఉ. కప్పురభోగివంటకము కమ్మనిగోధుమపిండివంటయున్
గుప్పెడు పంచదారయును గ్రొత్తగఁ గాచిన యాలనేయి పెస
రప్పును గొమ్మునల్లనఁటిపండులు నాలుగు నైదు నంజుడుల్
ఉప్పలతోడఁ గ్రొంబెరుగు లక్ష్మణవజ్ఝులయింట రూకకున్.

ఇట్టి యుదాహరణము లన్నియు శ్రీనాథునిభోజనప్రియత్వమునకే తార్కాణములు. ఈప్రకరణమునం దది కొంత యతిమాత్ర

ముగా నడచినది. అప్పుడు వ్యాసునకు శిష్యులకు నేర్పుచేసినయాఁకలియు నట్టిదే.

తరువాత విశాలాక్షీవిశ్వేశ్వరులు మహానిబ్బరము నెదుట సాక్షాత్కరించినప్పటి మూర్తివైభవము చిత్తాకర్షకము. ఇరువురకు సమానమైనభూషణాదికము గుణసంపదయుఁ గల్పించి కవి నొయ్యారముగ రంగస్థలము మీఁదికిఁ బ్రవేశపెట్టినాఁడు. ఆ మూర్తివిభవము పరికింతము.

సీ. చంద్రబింబానన చంద్రశేఖరమౌళి
నీలకుంతలభార నీలగళుఁడు
ధవళాయతేక్షణ ధవళాఖిలాంగుండు
మదనసంజీవని మదనహరుఁడు
నాగేంద్రనిభయాన నాగకుండలధారి
భువనమోహనగాత్రి భువనకర్త
గిరిరాజకన్యక గిరిరాజనిలయుండు
సర్వాంగసుందరి సర్వగురుఁడు
గౌరి శ్రీవిశ్వనాథుండు కనకరత్న
పాదుకలు మెట్టి చట్టలు పట్టుకొనుచు
వేఁగుదెంచిరి యొయ్యార మెసఁగ మెసఁగ
విహరణక్రీడ మాయున్న వేదికకును.

భోజనములు పెట్టునపుడు పంక్తులనడుమఁ జరించునప్పటియన్నపూర్ణసౌభాగ్యము ప్రత్యేకముగ నొకదృశ్యమునఁ జిత్రించి ప్రదర్శించును. ఆదృశ్యము వ్యాసునకేగాక మనకును భక్తిభావమును గలిగించును. ఆచిత్రణములోని యొయ్యార మతిసరసము, మిక్కిలి సున్నితము. అన్నపూర్ణాదేవిపాదనూపురఝుళంఝుళనాదములు పద్యములోఁ బ్రతిధ్వనించినవి.

ఉ. వేలుపుగిడ్డియుం బరుసవేదియుఁ గల్పకుజంబుఁ దోఁప రా
లాలితపాదనూపురఝుళంఝుళనాదము లుల్లసిల్లఁ బైఁ
జేలచెఱంగు దూలఁగ విశృంఖలవృత్తిఁ జరించుచుండె నీ
లాలక యన్నపూర్ణ యమృతాన్నముఁ బెట్టుచు సన్నిపంక్తులన్.
ఆ.౧౮౩

ఈ యన్నపూర్ణయే కరుణాకటాక్షముతో నీక్షించి, భీమనాథుని గొలిచి మోక్ష మొందు మని యుపదేశించినది. ఆ యుపదేశమే వ్యాసుని భీమమండలికిఁ గొనితెచ్చినది. విశ్వనాథుని యాగ్రహమునకు లక్ష్యభూతుఁడైనను విశాలాక్షి యనుగ్రహమునకుఁ బాత్రుఁడైనందుననే యాతనిపాదరజఃస్పర్శచే భీమమండలి పవిత్రమగుట చేకూడి, శ్రీనాథునకు రసభరితమైన కావ్యవస్తువు సమకూడుటకు నదను చిక్కినది. వ్యాసునకు విశాలాక్షి యిట్లభయ మొసఁగినది.

చ. వెఱవకు మౌనికుమార! పదివేలవిధంబులనైన నిన్ను నే
మఱవ; మహోదకుం బనుట మాని, సుఖంబున దక్షవాటికన్
దుఱఁగలి గొన్న సమ్మదముతో గమనింపుము; భీమనాయకుం
డెఱుఁగొఱలేని వేల్పు నిఖిలాభ్యుదయంబులు నీకు నయ్యెడున్.
భీమ ఆ. ౧౨౨,

ఈ విధముగ నీ ద్వితీయాశ్వాసమునందలి వర్ణనములు, ఇతివృత్తము, కథాకల్పనాసౌష్ఠవము, రచనలోని పరిపాకము భీమేశ్వరపురాణమునకుఁ గావ్యత్వమును సమకూర్చినవి.

హాలాహలభక్షణము

భీమేశ్వరపురాణమునకుఁ గథానాయకుఁడు శ్రీభీమేశ్వర మహాదేవుఁడు. దేవహితమునకు సకలలోకరక్షార్థము నాతఁడు

గావించిన మహత్తరకృత్యములలో ముఖ్యముగఁ బేర్కొనఁదగి నవి అద్భుతావహములు నైనవి రెండు. వానిలో మొదటిది హాలాహలభక్షణము; రెండవది త్రిపురాసురసంహారము. ఈ రెండును నితరదేవతల కేపాటియు సాధ్యములు గాక, పరమేశ్వరుని నిగ్రహానుగ్రహపరత్వమున నిర్వహింపఁబడినవి గావున, పార్వతీ పతి మహత్త్వమును గొనియాడఁ గడఁగిన వేదములందు నైత మీయితివృత్తములు వర్ణింపఁబడియున్నవి. హాలాహలభక్షణమునకుఁ బూర్వరంగమైన క్షీరాబ్ధిమథనమునందుఁ గొంతవఱకు విష్ణువునకుఁ బ్రాధాన్యము కలదు; కాని త్రిపురాసురసంహారము మాత్రము కేవలము శివునియవదానమే. కావుననే శివభక్తు లందఱు పరమేశ్వరుని మహిమ నుగ్గడించుపట్టులందు ముఖ్యముగ త్రిపురాసురసంహారమును బేర్కొందురు.

కవికులగురువగు కాళిదాసు, మేఘసందేశమున హిమవత్పర్వతమునందలి హరచరణన్యాసమును వర్ణించుసందర్భములో,

"శబ్దాయంతే మధుర మనిలైః కీచకాః పూర్యమాణాః
సంరక్తాభి స్త్రిపురవిజయో గీయతే కిన్నరీభిః"

అని హిమవత్పర్వతమునందు, కిన్నరస్త్రీలు మధురగానములతో త్రిపురవిజయమును గానము చేయుచుందు రని తెలిపినాఁడు. ఇట్టి గేయమైన యితివృత్తమును శ్రీనాథుఁడు భీమనాథుని మహిమ నుగ్గడించుటకై యీకావ్యమున సంతరించియున్నాఁడు. త్రిపురాసురసంహారము చేయవలసినయక్కఱ యేర్పడుటకుఁ గారణముగా క్షీరసాగరమథనము జరిగినది. ఆమథనవేళ జన్మిం

పిన హాలాహలమును భక్షించుటచే బరమేశ్వరుని మహత్త్వము పరిపుష్టమై, భీమనాథునకు భీమేశ్వరనామధేయము సార్థకమైనది. ఈవిధముగఁ గార్యకారణభావ సమన్వితములై యీరెండుకథలును చతుర్థాశ్వాసమునందుఁ గవగూడి యీపురాణమునకుఁ గావ్యత్వము నాపాదించిపెట్టినవి.

కావ్యమునందు తప్పక యుండవలసినవి నాయకుఁడు ఇతివృత్తము రసము అనుమూఁడును. ఈమూఁడిటికి సమపరిపుష్టి జరిగినపుడే యది యుత్తమకావ్య మగును. ఈమూఁడింటి నిర్వాహణమునందే కవికిఁ గల ప్రతిభ వ్యక్తమగును. ఈకావ్యమునకు నాయకుఁడు భీమనాథుఁడు. అతని మహిమను వ్యక్తముచేయు నితివృత్తములో ననవత్తరమైనది త్రిపురవిజయము. ఇచటి రసము వీరము. దానికిఁ బుష్టిని తెచ్చినది హాలాహలభక్షణము, నప్పటియద్భుతరసమును. ఈవిధముగ నీచతుర్థాశ్వాసము రసబంధురమై, తీర్థక్షేత్రమాహాత్మ్యములనుమ నవతరించి, కావ్యవస్తు విస్తారకమై విలసిల్లినది.

దక్షారామమున మహర్షు లందఱు నొకచోఁ జేరియుండఁగ 'మండవ్యుఁ'డను మహర్షి భీమనాథు మహత్త్వంబు వింపు వింపఁగ వేడ్క యగుచుండు నాకు నానతీఁ దగు మీలోన నొక్కరుఁడు" అని యడుగఁగా, కుంభసంభవు నియోగంబున వసిష్ఠ మహర్షి యుపక్రమించి, పరమేశ్వరునకు దక్షారామవాసికి భీమేశ్వరనామము వెలసినవిధము నిట్లు ప్రస్తావించినాఁడు.

౪ భీమునకు గరళకూటము

భూమియు గగనము దిశలఁ బొడచూపినచో

భీమగతి మ్రింగెఁ; గావున
భీమేశ్వరుఁ డయ్యె నితఁడు బిరుదాంకమునన్. భీమ. ౪. ౫.
భూమిని గగనమున దిశలఁ _ అని యుండుట యుక్తముగాఁ దోఁచెడిని.

భూమ్యాకాశములందు, దిక్కులన్నిటను నిండి మిక్కుట మైన భయము నొదవించిన కాలకూటవిషమును భయంకరమైన రీతిని మ్రింగినాఁడు గావున దక్షారామవాసియగు పరమేశ్వరునకు భీమేశ్వరుఁ డను పే రేర్పడిన దని నిర్వచనము. దేవతల నమరులఁ జేయుటకై యమృతము నుత్పాదించు యత్నమున శివకేశవుల కిరువురకును సమప్రాధాన్య మేర్పడియున్నది. ఇరువుర తోడ్పా టును లేకున్న నమృతము దేవతలకు లభించునదిగాదు. కావున నీ క్షీరసాగరమథన వృత్తాంతము శివవిష్ణు మహిమలఁ దెలుపు వృత్తాంతములందు రెండిటను గూడ ప్రసక్తమే యగుచుండును.

కాలకూటోత్పత్తి ప్రకారము హరవిలాసమునందును వర్ణి తమైనది; కాని యచట దుర్వాసుని శాపమున నిప్రసన కున్న యమృతభాండాది వస్తుజాతము క్షీరాంభోనిధిని బడి, దేవతలకు దూరముకాఁగా వానిని మరల నుత్పాదించుటకై క్షీరాబ్ధిమథ నము కావింపఁబడినది. ఇచట నట్లులుగాక దేవదానవు లొకరొక రులతోఁ గలహించుకొనునపుడు, దానవులను బరిమార్చుటకై, దేవేంద్రుఁడు విష్ణువుతో మంతనముచేసి రాజనీతితంత్రముగా నమృతోత్పాదనమున కారంభ మేర్పడును.

దేవదానవులిరువురుఁ గూడినఁగాని మందరపర్వత మంథా నమున క్షీరసాగరమథనము గావించుట వలనుపడదు. అట్టి యెడ

నున నొంటొరులపైఁ బగఁబూని యుద్ధసన్నద్ధులైన దేవదానవులకు సంధిని జతగూర్పవలయును. దానికి సర్వవిధములఁ దగినవాఁడు జగన్నాటక సూత్రధారుఁడగు శ్రీమన్నారాయణుఁడే; కావున నాతనితో మంతనముచేయుట కదను, క్షీరాబ్ధిశాయి నిద్ర మేల్కాంచిన సమయము. అతఁడు శేషతల్పమున నిద్రించి యుండఁగా క్షీరసాగరమును మథించుట వలనుపడదు గదా! కావున నట్టియవకాశముఁ బడికించి, ఇంద్రుఁ డుపేంద్రునితో మంతనము చేసె నని తెలుపుటకు, శేషశాయి నిద్రమేల్కొన్నయుప్పటి చిత్తరువు నీరీతిగఁ గవి యవతరింపఁజేసినాఁడు.

సీ. దివ్యాయుధము లైదు ధృతచేతనంబులై
శత్రుసంహారంబు సంస్తుతింపఁ
బులుఁగుఱేఁడు కరాబ్జములు రెండు మొగిడించి
భూరిలతాజీకంబు పొలుపు నరయ
సౌఖ్యాయుతులైన సనకాదియోగీంద్రు
లనురాగవీక్షణం బభిలషింప
నూగుకంభాస్తంభయుగళంబుపై నుంచి
లక్ష్మి శ్రీపాదపల్లవము లొత్తఁ
బన్నగాధీశభోగతల్పంబుమీఁదఁ
దత్పురాదత్తదృష్టి వైతాళికులఁ జూపఁ
బాలభాస్కరకాంతిలో నిద్ర మేలుకొన్న
హరికిఁ బ్రొద్దుమాపు సేవింతు హరిహరాయుఁడు. ర. రా.

క్షీరాబ్ధితల్పమునుండి నిద్ర మేల్కాంచిన దివ్యవైభవ మీపద్యమునందు సుందరముగఁ జిత్రితమైనది. నిద్ర మేల్కాంచిన తఱి నెవ్వానిమానసమైన ప్రసన్నముగ నుండును. ఇంద్రియములు

బాహ్యప్రపంచ విషయములందుఁ బ్రవృత్తి మఱుటకుఁ దగిన యోద నదియే. కావున నట్టి యదను జూచుకొని యోగనిద్ర నుండి మేల్కాంచి, జగదవనరతుఁడౌ ప్రవణుఁడైన నారాయణు నొద్దకు దేవేంద్రుఁ డొంటరిగ వచ్చి, రహస్యముగా హితకార్య చర్చ చేసి, ఆవిషయము రెండవచెవికిఁ దెలియకుండఁ సంతృప్తిఁ బడసి తనశిబిరమునకు వెడలిపోవుట నిటఁ గవి సున్నితమైన తెలుఁ గునుడికారములోఁ దెలిపినాఁడు.

గీ. ఒంటి నేతెంచి మంతనం బుండి నిలిచి
చక్రధరుతోడ హితకార్యచర్చ చేసి
యేఁగె దేవేంద్రుఁ డిరుచెవి నెఱుఁగకుండ
సిద్ధసంకల్పుఁడై యాత్మశిబిరమునకు క. ౫౦

రాజకీయవ్యవహారములు చాల రహస్యముగా నాలోచింపదగినవి. అందును యుద్ధమునకు సంబంధించిన వ్యవహారములు మఱింత యేకాంతముగా జరుగవలయును. కావుననే యింద్రుఁ డొంటిగా వచ్చి, దేవతాకార్యసిద్ధికై కేలఁ జక్రము దాల్చిన శ్రీహరితో మంతనముండి, హితకార్యచర్చ చేసినాఁడు. తాము చర్చించినవిషయ మేపాటి బాహ్యమైనను, వ్యవహార మంతయుఁ జెడి పోవుటయే గాక శత్రునిరోధ మసాధ్య మైపోవును. శ్రీహరితో మంతనముచేసినంతనే యింద్రుఁడు సిద్ధసంకల్పుఁడై తనకార్య పరిపాటి నిరుచెవి నెఱుఁగకుండఁ దనశిబిరమునకుఁ దరలిపోయి నాఁడు. ఇరుచెవి నెఱుఁగకుండఁ జేయవలయును గావుననే కవికూడ మన కాయిరువురచర్చ నించుకైనను దెలుపకుండఁ దరువాతి కార్యమునకుఁ దిగినాఁడు.

వెంటనే శ్రీమన్నారాయణుఁడు, దేవదానవులనడుమ సంధి సేయ సమకట్టి యిట్టు లుద్బోధించెను.

క. ఓ వెఱ్ఱులార! యేఁటికి
నీ వెడఁగు విచారములు సహింపఁగ రాదా
యేవారికైన మేలా
చావు లతర్కితము లుగ్రసంగ్రామములన్?
గీ. కుడిచి కూర్చుండి మీ కేల కొఱంతయైన
కుమ్ములాడెద రో యన్నదమ్ములార!
గోష్ఠి క్రొవ్వియు సెలగట్టెఁ గోకినట్లు
కటకటా! సువివేకంబు గాదు పడఁగ.

ఈపద్యమంతయుఁ జక్కని తెలుఁగుజాతీయములతో నిండి సంభాషణలు సమన్వితములుగఁ గూడినది. కుడిచి కూర్చుండి కుమ్ములాడుట కుపమానముగ, గోష్ఠి క్రొవ్వి సెలగట్టెఁ (బాణమును) గోకినట్లున్నదనుట మఱింత చక్కఁగ పొసఁగినది. సంస్కృతసమాసాడంబరములతో నిండించెడి శ్రీనాథుఁడచ్చ తెలుఁగుపదముల కూర్పునందును నీడఁబోని రచన సాగింపఁగలుగు ననుట కిది తార్కాణము. మఱియు వారితో—

"భద్రసువర్ణపీఠికలపైఁ గొలువుండి త్రిలోకరాజ్యము
చ్ఛిద్రముగాఁగ నేలుట విశేషమొ చచ్చుట తా విశేషమో"

కావున సుధాపానంబున జరామరణంబు లుజ్జగించి సుఖం బనుభవింపుఁడు; క్షీరసముద్రమథనంబునం గాని సుధారసంబు సంభవింపదు; గావున ఆదికచ్ఛపము మూలాధారముగా, మందరపర్వతము మంథనదండంబుగాఁ, శేషుఁడు తఱితాడుగా క్షీర

సముద్రమును మథింపవలయునని చెప్పివారి నొడఁబఱచినాఁడు. ఇంద్రోపేంద్రుల రహస్యకార్యాలోచన మిట్టియమృతమథనకార్యారంభమునకు దారి చూపినది. శౌరిపల్కులు విని సమ్మతించి సముద్రమథనమునకుఁ బూనుకొనినంతనే మురాంతకుఁడు బాహాస్తంభచతుష్టయంబున మందరమహీధరము నెత్తి ఘోషసందోహములు బ్రహ్మాండముఁ దాఁక, నుద్ధతితోఁ దెచ్చి క్షీరసముద్రముఁ జేర్చెను.

మందరమంథానమునఁ గావించిన సముద్రమథనపద్ధతిని, మథనమునకు వలయు సామగ్రిని శ్రీనాథుఁ డొక్కసీసమునఁ జక్కఁగఁ బ్రదర్శించి యున్నాఁడు. సంస్కృతమూలమున సంక్షేపముగ నుండిన యీవిషయమును విపులీకరించి చక్కనిదృశ్యము సర్వాంగసౌష్ఠవముతోఁ జిత్రించినాఁడు.

సీ. కపటకచ్ఛప మైన కైటభాంతకుపీఁపు
      తామరు మీఁటిన చుట్టుకుదురు గాఁగ
  వారపాతలమూల మైన మందరమహా
      ధరణీధరంబు మంథానకముగ
  దందశూకాన్వయాధ్యక్షుండు వాసుకి
      తతపరిగ్రహణసూత్రంబు గాఁగ
  ఆవహప్రవహాదు లగుమారుతంబులు
      తగులఁగట్టిన యాఁకత్రాళ్లు గాఁగ
  బలిపురోగములగు దైత్యపరివృఢులును
  దివిజనాయకుఁ డాదిగా దేవతలును
  దరిచి రంభోధి ఘుమఘుమధ్వానరవము
  భువనగోళంబు దిక్కులు చెవుడుపడఁగ

ఆదికూర్మమువీఁపు చుట్టకుదురు. పాతాళము నంటిన మూలముగల మందరాచలము కవ్వము. పాపతేఁడగు వాసుకి తరిత్రాడు. ఆవహము ప్రవహము మున్నగు మారుతములు ఆఁకత్రాళ్లు. బలిముఖ్యదానవవీరులు దేవేంద్రాదిదేవతలు కవ్వము త్రిప్పువారు. క్షీరాంభోధిని మథింపఁగాఁ జెలరేఁగిన ఘుమఘుమ ధ్వానము లోకములు దిక్కులు నన్నియుఁ జెవుడుపఱచినది. ఈ మథనమునుండి ముందుగఁ బుట్టవలసినది సర్వలోకభయంకర మైన కాలకూటవిషము గావున, దానియాటోపము తోడనే హాలాహలోత్పత్తిప్రకారమును వర్ణించిన వచనరచనయుఁ గొన సాఁగినది.

ఈవచన మనుప్రాసబహుళమై బీభత్సరసమున కనువైన శైలిని గొనసాఁగినది. ఇరువదిపంక్తుల యీవచన మంతయు హెచ్చుతగ్గులు లేకుండ నేకరీతిగ నడిచినది. హాలాహలోద్భూతిచే లోకము లన్నియుఁ బరిభ్రమింపఁ జాలినయుద్ధతి చెలరేఁగినట్టులు చిత్రించినాఁడు కవి. ఈ రచనలో శబ్దచిత్ర మధికమే యైనను అర్థసౌష్ఠవమునకుఁ గొఱఁత మాత్రము లేదు. కొంత యుదాహరింతును.

వ. ఇవ్విధంబున సురాసురవ్యూహంబులు మదంబులు ముదంబులు శౌర్యంబులు ధైర్యంబులు క్రౌర్యంబులు వీర్యంబులు హంకారంబులు హుంకారంబు లుల్లాసంబులు ప్రహాసంబులు బలంబులు చలంబులు... బెంపులు గుంపులు పరువులు మురువులు గెఱియ మెఱయ, బాహావష్టంభసంరంభవిజృంభణంబునఁ

దరతరంబ తరువందరువం దరిత్రీమసాపత్రేని రోమశ్రీమలకలు పురులు విడి ...... దుగ్ధార్ణవంబు ఘూర్ణమానంబయ్యె ; నప్పుడు ... భృంగసంకాశంబును నీలజీమూత సన్నిభంబును గల్పాంతసమయ వహ్నికల్పంబును గాలమృత్యు ప్రతిమంబును యుగాంతాగ్నివర్ణంబును నైన ... కోలాహలాభీలంబయి హాలాహలం బుద్భవింప—

నది చూచి విష్ణువుతోసైతము దేవత లందఱు వెన్ను తిరిగి భయభీతులై పరమేశ్వరుని శరణుజొచ్చిరి. పరమేశ్వరుండును దనయుభయహస్తము సాచి, దేవతలకు మీరారు వెఱవ కుండుం డని తెలిపి, హుంకారముతోఁ బాటు అట్టహాసము గావించి యా కాలకూటమును దనహస్తపద్మమునందు నిలిపిన తీరును కవి రౌద్రమునకుఁ దగినయారభటిలో సూచించినాఁడు.

మ. పటుహుంకారమహాట్టహాసకలనం బాకాశభూస్వర్గసం
కటసన్నాహసముద్భవం బయిన యా కాకోలకాలాగ్ని ధూ
ర్జటిహస్తాబ్జమునందుఁ గ్రక్కొనియె సాజ్యాంగాకులత్వేశ ము
ప్పటివేళన్ మదభృంగ మయ్యె శశిభృత్పాణ్యబ్జమధ్యంబునన్.

ఆహాలాహల మావిర్భవించినపుడు తొలుత భృంగాకృతిలో బయలుదేఱినను క్రమముగా బ్రహ్మాండమంతయు నిండిన కాలాగ్ని సన్నిభంబైనది. కాని యీశ్వరునిహుంకారముతోఁ గూడినయట్టహాసముచే మరల మదభృంగాకారమునకే వచ్చినది.

ఇచట నడుమ నొందినవృద్ధిని వచనములోఁ దెలిపినాఁడు గాని తగ్గుటలో మాత్రము క్రమపరిణామమును దెలుపలేదు.

హారవిలాసములో హాలాహలోద్రేకము క్రమముగ తెలుపుటను సొగసుగఁ జిత్రించినాఁడు.

చ. జలధర మంతయై కరటిచందము గైకొని సూకరాకృతి
న్నిలిచి పికంబుతోఁ దొరసి, నేరెడుపండునుబోలె నుండయై
కలశపయోధిమంథనముఖంబునఁ బుట్టిన యుగ్రహాలహా
హాలము క్రమమొందెనన్ శివునిహస్తసరోరుహ మెక్కఁ జొక్కఁగన్.

హర. ౬. ౬౫.

ఈపద్యమునందలి వర్ణన మెంతయు సముచితముగ జతగూడినది. లోకమునంతయు నిండిన కాలకూటము పరమేశ్వరుని హుంకారముచేఁ దొలుత మేఘమంతయై, ఆవెనుక నేనుఁగు వరాహము పికముల యాకృతితోఁ బోలినదియై క్రమముగ నేరెడుపండువలె నుండయై తుదికి నీశ్వరునిహస్తసరోరుహము నెక్కునప్పటికి నొకచుక్కయాకృతి వహించినది. కావుననే శివుఁడు రససిద్ధుఁడు రసగుటికను మ్రింగినట్లు విషమును గుటుకున మ్రింగెనఁట. ఈగరళభక్షణపద్ధతి రెండిట నొకే పద్యమున శ్రీనాథుఁ డిట్లు చిత్రించినాఁడు.

క. కటుక మగువిషము విషధర
కటకం బగుకేలఁ బూని కౌతూహలియై
ఘుటికాసిద్ధుఁడు రస
ఘుటికయునుం బోలె శివుఁడు గుటుకున మ్రింగెన్.

రససిద్ధిని సాధించిన యోగులు ద్రవరూపమయిన పాదరసమును ముద్దగాఁ జేసి, దానిని మ్రింగి, జరామరణవర్జితు లగుదురు. విషభక్షణముచేయుట యలవరించుకొనినవారికిని రససిద్ధి

యేర్పడునని రసశాస్త్రమునకు సంబంధించిన రహస్యము. నీలకంఠు నారాధించిన భక్తులకే,యీశ్వరవీర్యమగు పాదరసము నాస్వాదించి తన్మూలమున విలక్షణసిద్ధులను బడయుట, విషధారణము చేయఁగలశక్తిఁ బడయుటయుఁ గలుగుచుండఁగా, సకలసిద్ధులను భక్తుల కొసఁగఁజాలిన యీశ్వరుఁడు కాలకూటమును మ్రింగుటలో నాశ్చర్య మేమియు లేదనుటను ధ్వనింపఁజేయుచు శ్రీనాథుఁడు శివుఁడు 'విషము గుటుకున మ్రింగెన్' అనినాఁడు.

హాలాహలము పరమేశ్వరుని కంఠమునందే నిలిచిపోవుట కీసమయమున నొకవింతసన్నివేశము జరిగినది. కాలకూట విషము కంఠసీమఁ జేరుసరికి హిమాచలకన్యక, తనభర్తను కౌఁగిలించుకొనునెపమున తనబాహువులను జుట్టి యిట్లు వాకొనినది.

ఉ. చుట్టు బిగించి పట్టి, పురసూదన యీగరళాగ్నిఁ గంధరా
ఘట్టమునందు నిల్పు; మది గాక దిగంబడనిచ్చితేని లోఁ
బట్టున నున్న లోకముల భస్మము సేయు; వెలార్చితేని, వె
ల్పట్టున నున్న లోకముల భస్మము సేయు; నిజంబు చెప్పితిన్.

పరమేశ్వరుఁడు కుక్షిలో నిమిడినసమస్తభువనములు గలవాఁడు. సముద్రమథనమునఁ బుట్టి లోకములన్నియు దహింపఁజేయు హాలాహలమును బాహ్యప్రపంచము భస్మము కాకుండుటకై, లోకానుగ్రహార్థము మ్రింగ నుద్యమించినాఁ డీశ్వరుఁడు. అది గొంతు దిగనేని కుక్షిలోనిభువనము లన్నియు భస్మమగును. వెలుపలి కుమిసిన బాహ్యప్రపంచము భస్మమగును. కావున నిరుతెరఁగుల భువననాశము తప్పదు. అందులకై గరళమును గళసీమయందే నిలిపివేయు మని సర్వలోకజనని ప్రార్థించినది.

ఆజగజ్జననిప్రార్థన నంగీకరించి, సర్వలోకసుఖసంధాతయగు శంభుఁ డిందనీలమణిభూషానిర్విశేషముగ రౌద్రమైన యాకాకోలవిషమును దనగళసీమయందే నిలిపినాఁడు. హాలాహల మతి రౌద్రము. దానిని భక్షించుటయుఁగూడ నతిరౌద్రమైన కృత్యమే. అట్టి లోక కల్యాణకరమైన కృత్యమును రుద్రుఁడే చేసె నని యీక్రిందిపద్యమున రౌద్రరసభావావిర్భూతి యేర్పడునట్లుగ చిత్రించినాఁడు.

శా. శంభుం డంబికపల్కు నైకొని, జగత్సంరక్షణార్థంబు సం
స్తంభించెన్ నిజకంఠగోళమున విశ్వక్షోభ సంత్రాససం
రంభారంభ విజృంభణోద్భటకరౌద్రంబుఁ గాకోలమున్
జంభారాతిమణిప్రకల్పితవిశేషానిర్విశేషంబుగన్. ౪. ౩౦.

నాఁటినుండియే పరమేశ్వరుఁడు నీలగ్రీవుఁడై వేదపురాణాదులందు నుతి కెక్కినాఁడు. కాలకూటవిషవిజృంభణము సమసినవెనుక పునర్మథనమున నమృతకుంభాది దేవభోజ్యపదార్థములు పాల్కడలినుండి వెలువడఁగా, వాని నన్నిటి నొక్కటొక్కటిగ దేవతలు గైకొనిరి. ఆపుట్టిన సర్వమంగళాస్పదంబయిన వస్తువులలో కమలాలయయుత్పత్తి, యామె పుండరీకాక్షుని వరించుటయు సర్వాంగసౌష్ఠవముగఁ గొనసాగినవి.

సీ. సంపూర్ణపూర్ణిమా చంద్రబింబంబుతో
బుట్టెఁ దెల్లని తమ్మిపువ్వు మొగ్గ
విరిసె నొయ్యొయ్యన వేలావనీవాటి
పవమాన కోమలాస్ఫాలనమున

వాసించె నఖిలదిగ్వలయంబు మధుగవి
స్తారకేసరధూళి సౌరభములు
నంభోజమధ్యంబునం దుద్భవం బొందె
మహిత కాంతిచ్ఛటా మండలంబు
అందు మణికర్ణికాగ్రసింహాసనమున
లక్ష్మి యుదయించి హస్తపల్లవమునందు
బసిడిపూదండఁ బూజించెఁ బద్మనాభు
నర్థి వరియించె లీలాస్వయంవరమున. [illegible]

క్షీరసముద్రమును దరువఁదరువఁ గల్పవృక్షము కామధేనువు కౌస్తుభములు, ఉచ్చైశ్శ్రవైరావతములు మొదలగు నానాపదార్థములు వెలిసి పద్మాలయయుత్పత్తికి ముందు పద్మము, సెగ తఱుఁ జలమునగఁ జలించినాఁడు. ఆ పద్మము మొగ్గగా మొగ్గ రూపమునఁ బొడసూపుచు, పూర్ణచంద్రునివలె ప్రకాశించి, [illegible] బుద్దినిబోలికఁ [illegible] వహించినది. [illegible] సముద్రతీరవనమునుండి పొదలిన మందమారుత[illegible] మెల్లమెల్లఁగ వికసించినది. రేకులు విచ్చి కేసరములు [illegible] నంతనే పరాగమునుండి పరిమళములు [illegible] దిక్కులన్నియు నలముకొనినవి. అట్టి పద్మమధ్యమునుండి [illegible] కాంతి మండలపూర ముప్పతిల్లినది. [illegible] కర్ణిక (దుద్దు) యను సింహాసనమునందు లక్ష్మీదేవి [illegible] వించినది ఆమె కరపల్లవమున బంగారుపూదండఁ దాల్చి, [illegible] కాంతుని స్వయంవరమున వరించి, యా పూదండతోఁ బూజచేసి నది. ఈ పద్యమునందు పై నాలుగు పాదములందు కావ్యమునకుఁ

బ్రౌఢమైన మాధుర్యము వెల్లివిరిసినది. సౌకుమార్యము పద్మ మునందే కాక, దానిని జయించు తీరునందు మఱింత తొలఁకిసలా డినది. శ్రీనాథుని సీసముల కూర్పులోని శిల్పము సర్వాంగసుం దరమై యావతరించినది. ఒక్క పద్మము వికసించిన తీరు నాలుగు సీసపాదములలోఁ [illegible] పుట్టినదనిపించెను. [illegible] సర్ది వరియించె లీలా స్వయంవరమున [illegible]. పద్మాలయ యగుటచేతనే పద్మనాభుని ప్రీతితో లీలాకల్పితమైన స్వయంవరమునందు వరి యించినదఁట. ఈ స్వయంవరమును సంస్కృతకవి యొకఁ డిట్లు చమత్కరించియున్నాఁడు.

శ్లో. అభ్యాతే హసితం పితామహ ఇతి త్రస్తం కపాలీతి చ
వ్యావృత్తం గురు రిత్యయం ద[illegible] ఇత్యావిష్కృతా భీయతా
పౌలోమీపతి రిత్యసూ[illegible] ప్రోదావిష్టప్రియా
నారాయణ్యుపగూహితో [illegible]యమితియో న్యస్తస్స పుష్పాంజలిః.

క్షీరసాగరకన్యక పద్మమధ్యమునుండి లేచి, సముద్రతీర మునందున్న దేవతాగణమును లక్షించి, పూలమాల చేతఁ బట్టు కొని, స్వయంవరమునకు బయలుదేరినది. ముందుగ బ్రహ్మను జూపి 'ఈతఁడు పితామహుఁడు' అనినంతనే నవ్వినది. యువతి తాతను పెండ్లాడుట కంగీకరించునా? పిమ్మట నీశ్వరుని జూపి 'కపాలి' అనినంతనే వికృతమైన కపాలధారణమును విని భయ పడినది. ఈతఁడు 'దేవగురువు' అనినంతనే మొగము త్రిప్పివేసి నది. 'దహనుఁడు' (అగ్ని) యనినంతనే తన్నుఁగూడ దహింపఁ జేయు నేమో యని భీతిల్లినది. ఇంద్రుని జూపి ఈతఁడు 'శచీ

పతి' అని యీతని వరింపు మనఁగా, అడుగు పెట్టినంతనే సవతి పోరు సంభవించు నని యసూయపడినది. తుదికి విష్ణుని జూచి, ఈతఁడు 'పురుషోత్తముఁడు' అని తెలిసినంతనే సిగ్గుచేఁ దలవంచుకొని పద్మాలయ పద్మనయనునివక్షమునఁ బూలమాలిక వైచెనఁట. ఇట్టి లీలాస్వయంవరమును శ్రీనాథుఁ డీపద్యమున ధ్వనింపఁజేసినాఁడు. కమలాలయ వరింప నున్నదైన దేవతాసమితి యచటనే కూడియుండెను; గాన స్వయంవరమునకై యత్న మక్కఱ లేకయే హేలగ నామె పురుషోత్తముని వరింపఁగల్గిన దనుట యిచట వ్యక్తమగుచున్నది.

కాలకూటోత్పత్తికి, దద్భక్షణమున జగదుగపద్రవ నివారణచేఁ బరమేశ్వరుని మహత్త్వము వ్యక్తము చేయుటకు మూలము అమృతోత్పత్తియే. ఆయమృత ముద్భవించుట, దానికై దేవాసురులు కలహించుట, శ్రీమన్నారాయణుఁడు జగన్మోహినీరూపమున రాక్షసులను వంచించి, దేవతల కమృతము పంచిపెట్టుట యనువిషయములను రెండు పద్యములలో సూక్ష్మముగ నిరూపించినాఁడు.

ఉ. అంతులు మీఱి మిక్కిలిగ తాఁగతనంబున దొమ్మిచేసి, దు
ర్దాంత పరాక్రమోన్నతులు దానవదైత్యులు వెల్పువెజ్జ ధ
న్వంతరిచేతి దుగ్ధమయువారిసుధారస పూర్ణకుంభమున్
సంతనకట్టి త్రచ్చుకొని చయ్యన నేఁగిరి నిర్విశంకతన్.

వ. అప్పుడు___

క. నారాయణుండు మాయా
నారీరూపమునఁ గపటనాటక లీలా
పారాయణత హరించె సు
రారులచే నమృతకలశ మాసముకమునన్. ౪-౯౩, ౯౪.

ఈవిధముగ జగన్మోహినీ రూపమును దాల్చి యమృత మును హరించి, దేవతలకుఁ బంచిపెట్టిన విష్ణుమాయను సూచ నామాత్రి సారముగఁ దెలిపి, దానవు లిట్టు లమృతమును గోలు పోవుట త్రిపురాసుర సంహారమునకు నాందిగాఁ జిత్రించినాఁడు. భీమనాథుని లీలామాత్రమునే యిందు కవి వర్ణింపఁబూనినాఁడు గావున, మాయానారీరూపవర్ణనము కావ్యాత్మమునకు ముఖ్యసా మగ్రి యయినను దానిని వదలివేసి నడుమ నారదపాత్రను బ్రవే శపెట్టి, యాతనిచే నసురులహృదయములం దమృతము గోలు పోయినందులకు దేవతలపై ద్వేషమును రగులుకొల్పినాఁడు. అమృతమును గోలుపోవుట ద్వేషకారణమే యైనను, దానిని నారదముఖమున దానవులకుఁ జెప్పించి, వారికి నుద్రేకము హెచ్చ నీశ్వరోపాస్తి నుపాయముగ నిరూపించి, దానవసంహారము నీశ్వ రునిచేఁ జేయింప సమకట్టి, వీరరసబీజమును నాఁటినాఁడు.

త్రి పు రా సు ర సం హా ర ము

శంకరుఁడు లోకకంటకు లయినత్రిపురాసురులఁ బరిమా ర్చుటకై మహత్తరసంరంభముతో నుద్యమించినపుడు భూమి రథముగను, సూర్యచంద్రులు చక్రములుగను, బ్రహ్మ సారథి గను, నాల్గువేదములు గుఱ్ఱములుగను, ఓంకారము ప్రతోదము గను (కొరడాకఱ్ఱగ) నక్షత్రపంక్తి జండాగను, మేరుపర్వతము ధనుస్సుగను, ఆదిశేషుఁడు నారిగను, వాయువులు బాణమునకు ఱెక్కలుగను, ప్రళయకాలాగ్ని ములికిగను, విష్ణువు బాణము గను జతగూడఁగా, పట్టణములతోపాటు త్రిపురాసురులను సంహ

రించి, వారల కుపాస్యమైన లింగమును, పంచవిధములుగా విభజించి పంచారామములందును పంచలింగములుగా నెలకొల్పుట యీ త్రిపురాసుర సంహారమునందలి ప్రధానమైన యుపాఖ్యానము. త్రిపురాసురసంహారమునకుఁ బరమేశ్వరుఁ [illegible] త్రిపురాసురుల [illegible] శ్లోకముల [illegible] పట్టి యుద్ధ[illegible] [illegible] ముండు వారిని బరమేశ్వరు నారాధింపుఁ డని ప్రోత్సహించెను.

దేవాసురులు సముద్రమును మథించినప్పుడు వెలువడిన యమృతమును, విష్ణువు దేవతలకే పంచిపెట్టి [illegible] నారదుఁడు దానవులకడ కేఁగి వారితో—

శా. [illegible] విస్తర[illegible]
[illegible]
[illegible]
దక్షారామపురాధినాథుని సుధాధామార్ధ[illegible].

అని యుపదేశము చేసినాఁడు. అమృతాంశువను చంద్ర ఖండమును శిరోభూషణముగఁ దాల్చిన భీమనాథు[illegible] కమృతము క్రోలుపోతి మనుమంత కీలును. ఆతని [illegible] కములు నిమిడియున్నవి. ఆతని యనుగ్రహము సంపాదించిన నమృతము లభించుట యెంతపని యని [illegible]. [illegible] త్రైలోక్యమును గుక్షిలో నంతర్హితము చేయు ననుమాటకు నిందు ధ్వనించుచునే యున్నది. ఇచ్చట నారదోక్తివలన నుత్సుకులై దానవులు త్రిపురాసురులతోఁ గూడి, దక్షారామమునకుఁ జేరి, పాశుపతవ్రతాచారముచేఁ బరమేశ్వరు నారాధించి రని

తెలిపిన యీ ఘట్టములో షట్కాలములందు శంభుపూజావిధాన మెట్టు లుండెనో తెలియఁగవచ్చును.

సీ. అరుణోదయంబున నాకాశవాహినీ
హేమాంబుజంబుల నించుభక్తుని
మిహిరోదయంబున మహిషాక్షిగుగ్గులు
ధూపధూమంబుల పూరితహరుని
సంగవంబున గంధసారకుంకుమపంక
జంబాలమునఁ బుష్పచాపహరుఁగను
మధ్యాహ్నమునఁ బక్వమధురాన్నపాయసా
పూపాజ్యదధిఫలంబులఁ దృప్తుఁజేసి
పరమసంధ్యాగమంబునఁ బటహశంఖ
ఝల్లరీమృదంగముల నిస్స్వనములమ్రోఁత
నర్ధరాత్రములందు వీణారవముల
హరుని బూజింతు రతిభక్తి ననుదినంబు.

అరుణోదయకాలమునకుఁ బరమేశ్వరున కంబుజములతోఁ బూజలు, సూర్యోదయకాలమున ధూపము, సంగవకాలమున (నాల్గు గడియలు ప్రొద్దెక్కినప్పుడు) చందనాదిసుగంధద్రవ్యములతో మైపూఁత, మధ్యాహ్నకాలమున మధురాన్నఫలాదినైవేద్యసమర్పణము, సాయంసంధ్యాసమయమున భేరీశంఖాదివాద్యములు మ్రోయించుట, అర్ధరాత్రిసమయమున వీణారవములు కూయునట్లు లర్చించుట పాశుపతవ్రతులకుఁ జేయవలయు ననువిషయము మన కీయసురపూజావిధి తెలుపుచున్నది. పరమశైవులు కొందఱీవిధిని నేఁటికిని జరిగించుచునే యున్నారు. షట్కాలశంభుపూజ శివభక్తుల కవశ్యకర్తవ్యమగుట నీ కావ్యమున వ్యాసునిచే

“షట్కాలశంభుపూజావిధానములకుఁ బల్లవప్రసవసర్భలును గలవె?” యని యగస్త్యు నడిగించినాఁడు. అట్టి షట్కాలశంభుపూజా విధానమున కీపద్యము వివరణము.

అంతటితోఁ బోక యసురులు పరమేశ్వరునిప్రసాదమును బడయుటకు పంచప్రణవములతోడను షడంగములతోడను గూడిన ప్రాసాదపంచాక్షరీమంత్రముల నీశ్వరుని బిల్వపత్రములతోఁ బూజించుచు, వేదపురాణములచేఁ బ్రస్తుతించిరఁట. ఆ తీరు నిట్లు వివరించినాఁడు శ్రీనాథుఁడు.

ఉ. పంచబ్రహ్మషడంగమంత్రములనుం బ్రాసాదపంచాక్షరిం
బంచాస్యుం బహుబిల్వపత్త్రముల నభ్యర్చింతు రవ్యగ్రత
న్మంచుంగొండయనుంగుఁబెండ్లికొడుకు న్వర్ణింతు రేకాగ్రతం
బంచద్వేదపురాణమంత్రముల నిష్ఠాయుక్తి నక్తంచరుల్. ౪. ౧౧౪.

ఇచట సంస్కృతమూలములో,

“మంత్రైః పంచాననం పంచబ్రహ్మపంచాక్షరాదిభిః
పూజయంతి ప్రతిదినం భక్త్యా బిల్వదళై ర్దృఢైః
నిష్ఠాపరాః కీర్తయంతి వేదమంత్రై స్స్వరద్విషః
తథా పురాణమంత్రైశ్చ విశ్వైకస్తుత్య మీశ్వరమ్.”

అని పంచప్రణవములతోఁ గూడిన పంచాక్షరీమంత్రములచేఁ బరమేశ్వరునిఁ బూజించిరని యుండఁగా, శ్రీనాథుఁ డా పంచాక్షరీమంత్రమును ప్రాసాదపంచాక్షరినిగా నిరూపించుటచే, శ్రీనాథుఁ డుపాసించిన మంత్రము ప్రాసాదపంచాక్షరి యని స్పష్టముగఁ దెలియవచ్చుచున్నది. ఈతఁడు ఆ ప్రాసాదపంచాక్షరితో మంచుంగొండయనుంగుఁబెండ్లికొడుకును బూజించినవాఁడు గావుననే పర

మేశ్వరుని యెడ నింతటిభక్తి భావము.

ఇట్టి భక్తితో దానవులు పరమేశ్వరు నారాధించి వరము లు వడసి యుద్రేకించి, దేవతలను హింసింప మొదలుపెట్టఁగా వారు భీమనాథుని రక్షింపు మని వేడుకొనునవసరమున వారిచేఁ జేయించిన స్తుతి వేదాంతసారము, భక్తిరసభరితమును. ఇచట శ్రీనాథునకు వేదాంతశాస్త్రమునందుఁ గల పాండిత్యవిశేషము వ్యక్త మగుచున్నది.

దేవతల మొఱ విని పరమేశ్వరుఁడు దివ్యరూపమున నావిర్భవించిన రీతియు భక్తిభావ భరితము; అతివిస్తృతము. కైలాసవాసి సర్వాంగశృంగార మొక్క విస్తృతమైన వచనము నందుఁ జిత్రితమైనది. అతని పారమేశ్వరరూపమున లోకప్రతికృతి నిర్మితమైనది. ఆ తరువాత భీమనాథుఁడు త్రిపురాసుర సంహార మున కాయత్తపడినప్పుడు స్మరణమాత్రమున సమకూడిన సన్నాహము నిట్లు వివరించినాఁడు.

సీ. జలరాశిమేఖలావలయంబు రథ మయ్యె
రవియుఁ జందురుఁడుఁ జక్రంబు లైరి
శారదాజీవితేశ్వరుఁడు సారథి యయ్యె
శ్రుతులు నాలుగును వారువము లయ్యెఁ
బ్రణవమంత్రాక్షరము ప్రతోదం బయ్యెఁ
దారకావీథి పతాక యయ్యె
రత్నసానుధరాధరము ధనుర్లత యయ్యె
నాగప్రధానుండు నారి యయ్యె
గంధవాహాశంబు లేదును గఱులు గాఁగ
విలయకాలానలజ్వాల ములికి గాఁగ

లచ్చిచనుదోయికుంకుమ బచ్చనయుఁగఁ
బాలమున్నీటియల్లుండు బాణ మయ్యె ౪-౧౪౧

త్రిపురసంహార సమయమునం దిట్టి సామగ్రి సమకూడుటను మహిమ్న స్తవమునందును పుష్పదంతుఁ డీ క్రింది శ్లోకమునఁ దెలిపియే యున్నాఁడు.

శ్లో॥ రథః క్షోణీ యంతా శతధృతి రగేంద్రో ధను రథో
రథాంగే చంద్రార్కౌ రథచరణపాణిః శర ఇతి,
దిధక్షో స్తే కోఽయం త్రిపురతృణ మాడంబరవిధి
ర్విధేయైః క్రీడన్త్యో నఖలు పరతంత్రాః ప్రభుధియః

త్రిపురాసురసంహారమున విష్ణువు బాణ మగుట వేదములందును బురాణములందును శివభక్తుల స్తవములందును నన్నిటను నేక రూపమున నుండిన విషయమే. శ్రీనాథుఁడు వర్ణించినపద్యమున మాత్రము "లక్ష్మీకుచకుంకుమా లిప్తుఁడై న క్షీరసముద్ర జామాతయే యల్లుఁడు బాణ మగుట" విశేషము.

కావుననే శంకరుఁ డట్టహాసంబు సేసి యుపహాస [illegible] సేయఁగా నారాయణాస్త్రవహ్ని త్రిపురదైత్యుల [illegible] కాంతలందు వింతచేష్టలు గావించినది. ఈచేష్టలు కొన్ని శ్రీనాథుఁడు చేయించినవి; కొన్ని అమరుకావ్యమునందు [illegible] నవియును. పాలమున్నీటియల్లుఁడు గావుననే వానిచే [illegible] రచేష్టలు కాదగ్రరసమునకుమ చేయించినాఁడు [illegible]
అమరుకావ్యమునం దీవిలాసచేష్ట [illegible]—

శ్లో॥ క్షిప్తో హస్తావలగ్నః ప్రసభ మభిహతోఽప్యాదదానోంశుకాన్తం
గృహ్ణన్కేశే ష్వపాస్త శ్చరణనిపతితో నేక్షిత స్సంభ్రమేణ
ఆలింగ న్యోఽవధూత స్త్రిపురయువతిభి స్సాశ్రునేత్రోత్పలాభిః
కామీవార్ద్రాపరాధ స్సదహతు దురితం శాంభవో వ శ్శరాగ్నిః

అమరు. ౨.

సీ. కరపల్లవంబులు కబళించుఁ గబళించి
ప్రబలనితంబభారముల వ్రాలుఁ
చెక్కుటద్దములపైఁ జెరలాడుఁ జెరలాడి
శ్రవణావతంసముఁ జరులు ముట్టు
వళిచన్నుఁగవలపైఁ బొలపోడుఁ బొలపోడి
నాభిరంధ్రములపై నటనసేయు
వేణీభరములపై విహరించు విహరించి
బింబాధరములపై బిత్తరించు
నభవుకరముక్త నారాయణాస్త్రవహ్ని
కాముకుని కోమలాంతసంగంబు పగిదిఁ
దగువమీఱంగఁ ద్రిపురదైతేయరాజ
సదనశుద్ధాంతభామినీజనములందు. ౪-౧౪౦.

భీమనాథుఁడు త్రిపురాసురసంహారము చేయుటకై దివ్యస్యందనం బెక్కి బయలుదేఱునపుడు యాత్రాసన్నాహము రాజఠీవిలో నడిచినది. ముత్తైదువలు సేసలు చల్లుట, వేత్రహస్తులు బరాబరి సేయుట, అంతరిక్షమునుండి దుందుభిధ్వనులతోఁ బుష్పవృష్టి కురియుట, మునిబృందము జయజయధ్వనులు గావించుట మున్నగునవి వీరరససన్నాహమునకు సరిపడినట్లు నడిచినవి. ప్రబంధమునకు యాత్రావర్ణనము సమకూడవలెఁ గదా!

సీ. సరి బ్రాహ్మి మొదలైన సప్తమాతృకలు ద
గ్గూడ సేసలు చల్లె గోగులమ్మ
పసిఁడివేత్రము పట్టె పాతాళభైరవుం
డందంద సందడి నపనయించె

దివ్యదుందుభినాద దీర్ఘగర్జితముతోఁ
　　　　గురిసె మిన్నునుఁడి కుసుమవృష్టి
జయజయధ్వని దేవసంయమీశ్వరకోటి
　　　　సంఘటించెఁ గరాంబుజంబు నొసలఁ

త్రిపురసంహార మొనరింప దీక్ష చేసి
భీమనాథేశ్వరేశ్వరస్వామి శివుఁడు
దక్షవాటీవిభుఁడు మేరుధనువు పట్టి
యేచి పంటకలంతి తే శక్కనపుడు.

భూమి రథమై మేరువు ధనుస్సయిన దనిగదా యీ వర్ణనము. పర్వతరూపమైన ధనుస్సును బరమేశ్వరుఁ డెట్లు లెక్కనెట్టునా? యను సంశయ మెవ్వనికైనఁ బొడమక మానదు కాని యట్టి సంశయము తీర్చినాఁడు కవి. అదియు సరిపడియే యున్నది.

క. ముక్కంటి మేరుచాపం
　బెక్కిడి సారించెఁ బన్నగేంద్రగుణంబున్
　మక్కువ హిమగిరికన్యక
　క్రిక్కిఱిసిన కుచము లలము కేలం దమ్మిన్. ౭-౧౩౯

పరమేశ్వరుఁడు గిరిరాజసుత యొక్క క్రిక్కిఱిసిన కుచములను సారించు హస్తపద్మముతో మేరుధనువు నెక్కిడఁ గల్గుట యాశ్చర్యమేమున్నది? పర్వతము లన్నిటికిని సేటిగదా హిమవంతుఁడు. వాని కూఁతురగు పార్వతియాకృతి, యామె కుచములు పర్వతప్రతిమములే యయి యుండవలెను గదా! అవియును క్రిక్కిఱిసినవి. వానితో నిత్యము విహరించు నలవాటుగల కరముతో బంగారుకొండను వంచుటలో శ్రమ యంతగ నుండ దనుట యెంతయుఁ బొసఁగియున్నది. ఇట్టి కల్పనలోఁ గావ్యశ్రీ యుట్టిపడును గదా!

అట్టి ధనుస్సునకు నారియయిన శేషు నెక్కువెట్టుటలోఁ గూడ సున్నితమైన భావసంపద, కల్పనాసమృద్ధి యేర్పడినది.

సీ. కమ్మినూకిన నూత్నకలధౌతమును బోలెఁ
జక్కంగ నిక్కి మైసోకు మాని
సంతరాంతరములం దస్థిబృందంబులు
పెళపెళ మనియెడు గిలకు లెసఁగఁ
బగిలి బీటలువాఱి తగఁ డొత్తెఁ గుబుసంబు
తోరంపు వెల్లుల్లిపొనుక లట్లు
మహనీయతరఫణామండలంబులు లేఁత
చిగురుటాకుల ఛాయ జేగురించె
హాటకాద్రి ధనుర్దండ కూటకోటి
వంచి బాహావలేప దుర్వారలీలఁ
గాలకంఠుండు త్రిపురసంక్షయము నెఱప
నెక్కువెట్టిన యప్పుడు భోగీశ్వరునకు. ౪-౧౩౧

కాలకంఠుఁడు మేరుధనుర్దండమునకు సరిపడిన పన్నగాధీశుని నారిగాఁ గొని, వింటిబద్దను వంచి యల్లెత్రాటిని ధనుర్దండమునకు ఎక్కువెట్టునప్పుడు వాసుకి శరీరము కమ్మిచ్చులాగిన క్రొత్త బంగారువలె శరీరము నందలి ముడుతలు వీడినది. నడుమ నడుమ నెముకలు పెళపెళమని విరిగినవి. కుబుసము బీటలువాఱి వెల్లుల్లి రేకలవోని పొరలు రేఁగినది. వెడఁదయైన పడగలు లేఁత చిగుళ్ళవలె నెఱ్ఱవాఱినవి. ఈవర్ణనమెంతయు సహజముగఁ గొనసాగినది. దృశ్యము సాక్షాత్కరించునట్టి తీరు, దానితోఁపాటు కాలకంఠుని బాహావలేపము పాఠకులకుఁ బ్రత్యక్షమైనట్లు లున్నవి.

పరమేశ్వరుఁడు ధనుష్టంకారము చేసినప్పటి యాటోపము వీరరసోత్తేజకమై వెలసినది. రసానుగుణమైన శైలీపాటవము

కూడ నీ క్రింది పద్యమునం దెనలారినది. వృత్తముకూడ సరిపడి నట్లు నడచినది.

మ. గిరిశస్థూలభుజాపరీత విభవక్రీడా సమాస్ఫాలిత
స్థిరబాణాసన గూఢఫాల్గుణలతా దీర్ఘోగ్రఘోషంబునన్
ధరణీచక్రము దిద్దిరం దిరిగెఁ బాతాళంబు ఘూర్ణిల్లె నం
బరముం దిక్కులు వ్రయ్యలయ్యెఁ బగిలెన్ బ్రహ్మాండభాండంబులున్.

అట్టి యాటోపముతో నారాయణుని బాణముచేసి, పాశుపతాస్త్రంబు సమంత్రకంబుగా నభిమంత్రించి, ఫాలలోచనాగ్నిశిఖలతో జోడించి వేయఁగా నమ్మహాస్త్రపాతమున లోహమయములైన త్రిపురాసురుల మూఁడునగరములు కరఁగిపోయి మూఁడును ముద్దలుగఁ దయారైనవి. పురములలోని భోగోపకరణము లన్నియు భస్మమైపోయినవి. ప్రాసాదములు కేళీదీర్ఘికలు బాహ్యాభ్యంతరకక్ష్యలు ఉపవనములు నన్నియు దగ్ధములైపోయినవి. కాని యచటి కాలాంతకలింగ మొక్కఁడుమాత్రము చెక్కుచెదరక యుండెను. ఆ త్రిపురాసురుల సర్వస్వము భస్మమైపోయినప్పుడు వారల కుపాస్యమైన పరమేశ్వరలింగము చెడకుండుట యెంతోగదా! అది శ్రీనాథుని నోట వింతలలో వింతగా వినవచ్చినది

మ. అమరాధీశసమర్పితంబులగు లీలారామకల్పద్రుమ
ప్రసవంబుల్ కసుగందవయ్యె; విలసత్పాటీరగోశీర్ష కా
ఘుసృణాలేపన పంకిలాకలనమై గుంఫించె నారాయణా
స్త్రసముజ్జృంభణ భీమలింగమునకున్ దైత్యాయగాటోస్వామికిన్

నారాయణాస్త్రసముజ్జృంభణమున త్రిపురాసురుల కుపాస్యమైన భీమలింగమునకు ఇంద్రుఁ డర్పించిన కల్పసుమములు కసుగందనే లేదఁట. దైత్యకులాంగనలయెడఁ గామునికనిలీల వర్తించిన యా

నారాయణాస్త్రము ఆ లింగమునకు చందనకర్పూర కస్తూరికాది లేపన పరిపాటిని సమకూర్చి పెట్టినదఁట.

ఇట్టి యద్భుతము లావహిల్లఁగఁ గాలకంఠుఁడు త్రిపురాసుర సంహారము గావించి, జయలక్ష్మిని బరిగ్రహించి, యుద్ధ సాధనము లన్నిటిని యథాస్థానమునకుఁ బంపివైచెను. గంధర్వాదులు మహాపదానమగు త్రిపురాసురసంహారము గానముచేయు చుండఁగ సంతోషాతిరేకమున శివుఁడు తాండవము చేసినాఁడు.

శా. ఆడెం దాండవ మూర్ధ్వకేశపటలీహాటోపమిథ్యార్జిత
క్రీడాడంబర ముల్లసిల్ల గరళగ్రీవుండు జూటాటవీ
క్రీడాఘాతకతోరణోత్కటతటీ కోటీలుఠద్ఛింధువీ
చీడోలాసటలీ పరిస్ఫుటతర స్ఫీతధ్వనిహా ధిమన్. ౪-౧౪౭

ఈ శివతాండవములో శ్రీనాథుని కావ్యరచనయు మహోచ్ఛ టితోఁ దాండవించినది. శైలిలో గంగాతరంగిణీతరంగధ్వనిప్రోక్షిములు ప్రతిశబ్దించినవి. శివతాండవ మెదురుగ సాక్షాత్కరించినది. ఇట్లు శంకరాపదానములలో వీరరసపరిస్ఫూర్తితో వెలసిన యీ త్రిపురాసురసంహారము, తదుపాస్యమై నతిమైన లింగమే పంచారామములందు పంచలింగములై వెలయుటకు మూలమై, భీమేశ్వరపురాణమునకుఁ గావ్యత్వ మాపాదించుటలో నన్నిఁటను మూలను మహాలంకార మని తెలియవచ్చుచున్నది.

పఞ్చారామ ప్రశంసము.

మహేశ్వరుఁడు త్రిపురాసురసంహారానంతరము, నాఁటి నాశ్వమైన లింగమును పంచఖండములుగా ఖండించి, వానిని పంచారామములందు నిలిపి, తనకు మొదలిమాఱుగు దక్ష

ప్రజాపతి యునికిపట్టయిన యారామం బగుటచే దక్షారామం బున శివసన్నిధానం బైదా నుండునట్లులుగఁ బ్రతిష్ఠితుఁ డయ్యెను. పరమేశ్వరుఁడు దక్షారామము నందుఁ బ్రతిష్ఠితుఁడై నప్పుడు భీమనాథునకు అర్ఘ్యపాద్యాచమనీయా ద్యుపచారములు నెఱపు టకు గోదావరినదిని గొనివచ్చుటకై భరద్వాజాదిమహామునులు తలపెట్టిరి. వారానది నొక శుభముహూర్తమునఁ గొనివచ్చి యా పవిత్రజలములచే భీమనాథునకుఁ బ్రతిష్ఠచేయుటయు నయి కొని, దక్షారామమునుండి రాజమహేంద్రపురిమానకు ప్రవాహి తముగ వచ్చిరి.

ఆసప్తర్షులు గోదావరీనదిని కనుఁగొనఁ గానుపించిన వారికి హృదయములం దెన్నరో పవిత్రభావము పుట్టించినది. "గౌతమీ నదిలోని నీటిని ప్రీతితో త్రాగిన మనుజులకు మరి తల్లిచనుబాలు త్రాగవలసిన యక్కఱ-అయుండదు. మహర్షులారా! కనుఁగొంటిరా! గౌతమీగంగ తరంగ హస్తములతో శంఖ ధ్వాన హుంకార ఘోషములతో పాతకసమూహమును ఖండిం చుచున్నది. ఈ గోదావరమ్మ పృథివి యెల్లను రక్షించు చేరిం బూలు." ఇట్లు మెచ్చుకొని యా యమ్మకు భక్తిభావము తుల కింప స్తుతినమస్కారములు చేయ మొదలుపెట్టినారా మహ ర్షులు. ఈ ఘట్టమున శ్రీనాథుఁడు భక్తిభావముచేఁ బులకి తుఁడై పాఠకుల హృదయము పులకరించునట్టు లీ స్తుతినమస్కా రములను నెఱపినాఁడు. గోదావరిమీఁది భక్తిభావాతిరేకమున గోదావరమ్మ, గంగమ్మ యనునట్టి చనవు శ్రీనాథునకే కానవచ్చును.

"తల్లీ ! గోదావరి ! గోదావరి ! గోదావరి ! అని ముమ్మాఱు నీ నామమును స్మరించు వారికి నీవు సకలశుభములు సంపాదింతువు గదమ్మా ! నీయంబువు లసితరుచులు; అమృతోపమరుచులు; అపి మాకభ్యుదయం బిచ్ఛుఁగావుత." ఇట్టులు ప్రార్థించి మహర్షు లా యమ్మకు నమస్కారములు నెఱపిరి.

శా. ఆపాతాళగభీరనీరకు సుధాహారామలచ్ఛాయకున్
ద్వీపాలంకృతికిన్ మహేంద్రనగరీనిశ్రేణికాయష్టికిన్
తాపోపాయవిధావిహర్త్రికి మహోదన్వద్దృఢాలింగన
వ్యాపారప్రతిపన్న సౌఖ్యకును సాష్టాంగమ్ము గంగమ్మకున్

గౌతమీనది కొన్నితావులందు నేటికిని అంతు తెలియని లోతు గలిగియే యుండును. కార్తిక మాసమునందుఁ గలఁక దేఱిన నీటితో గోదావరి శ్రీనాథుఁడు తెలిపినట్టులు సుధాహారామలచ్ఛాయయై యుండును. జంబూద్వీపమునకు నడిమి భాగమునంతటను వ్యాపించి హారముపగిది నొప్పారుచుండును. స్వర్గలోకాధిరోహణమునకు నిశ్రేణిక యీపుణ్యనది. నేఁటికి నీ నదీతీరమునఁ గల యగ్రహారములలో స్వర్గసాధనములయిన యజ్ఞయాగాది క్రియాకలాపములు జరుగుచుండుట యిందులకుఁ దార్కాణము. పవిత్రమైన నదీజలము లెప్పుడును తాపము నపనయించునవియే యగును. ఈపద్యమున శ్రీనాథుఁడు గంగమ్మకు ఋషులచే నమస్కారము చేయించుచు, నాయమ్మను మహాసౌఖ్యవతినిగా జిత్రించినాఁడు. దానికి గారణ మామె మహోదధియను భర్త నెల్లపుడు గట్టిగాఁ గౌఁగిలించుకొనియుండుట. భర్త నెల్లప్పుడు నెడఁబాయకుండఁ గౌఁగిలించుకొనియుండు సతి, మహాసౌఖ్యవతి యనుట సహజమే కదా ! అట్టిసుఖమును బడయు గంగమ్మ

నడకను మఱియొకవైపునకుఁ ద్రిప్పవలయును. ఈవిషయమును వ్యంగ్యముగ సూచించుటకై శ్రీనాథుఁడు "మహోదన్వద్భ్రూభంగిం గన వ్యాపారప్రతిపన్నసౌఖ్య యగు గంగమ్మకు సాష్టాంగ మ్మొనరింపించినాఁడు మహర్షులచేత. ఎంతగొప్పవారలైనను స్తుతిపూర్వకముగా నమస్కరించిన ప్రసన్నులగుదురు కదా! అట్టి ప్రసన్నత గౌతమికిఁ గలుగుటకే యీస్తుతినమస్కారములు.

శా॥ రంభోరూకరశాతకుంభ ఘటధారాపూరణప్రక్రియా
గంభీరక్వణసాంద్ర భిన్నకరిరాడ్గండూషనిర్భిన్నకున్
సంభావించి నమస్కరింతుము త్రిసంధ్యంబుల్ ముదంబొప్ప నీ
కంభోజాసనకుండికాఁబుజనకీహంసాభ గోదావరీ!

దీనికి మూలమునం దీక్రిందిశ్లోకము గానవచ్చుచున్నది.

శ్లో॥ కాంతాకర స్వర్ణఘటాంబుపూర్తి
ధ్వనీభగండూష విభిన్నరూపే,
అంభోజఖేలద్వరరాజహంసే
గంగే నతాస్మో భవతీం త్రిసంధ్యం.

ఈ శ్లోమునందలి భావమును శ్రీనాథుఁ డొకకొంత పోషిగించియున్నాఁడు. కాంతలను రంభోరువులనుగాఁ జేసి, వారు బంగారుకలశములలో నీరు నింపుటచే ధ్వని కొక గాంభీర్యమును జతకూర్చియున్నాఁడు. దానికి గంధగజముల గండూషధ్వనులకోదను జోడించి గోదావరి కొక ప్రత్యేక విశేషము నాపాదించిపెట్టినాఁడు. వనితల కరచాలనములతోఁ గూడిన ఘటపూరణములచేతను గంధగజముల గండూషములచేతను బాయలు పాయలై నొప్పారు గోదావరికి త్రికాలములయందు నమస్కారముల నొనరింతుమని మహర్షు లామె నగ్గించినారు. మూలములో గోదావరినది

పద్మముల నడుమ రాజహంసల విహారముచే దృష్టిప్రియ మైన ది మాత్రమే. దానికొక విశిష్టమైన పవిత్రత నాపాదించుట కై బ్రహ్మదేవుని కమండలువు నందలి పద్మవనమున విహరించు రాజహంసనుగాఁ జేసినాఁడు గోదావరిని. అట్టి గోదావరికి ముద మారఁ నమస్కరించుటలో నొక విశేషము సమకూడుననుగదా ?

ఇట్లు నమస్కరించి స్తుతించి, యావెనుక నా యమ్మను దమ వెంట రమ్మని ప్రార్థించియున్నారు. ఈప్రార్థన గోదావరీ ప్రవాహము వలె సరసమధురముగను, భావగంభీరముగను నడ చినది. ఈస్తుతి హృదయమును ద్రవింపఁజేయు మధురతరసూక్త ము. గోదావరీనదీసౌందర్యము నంతయు నీ పద్యమునందు కన్ను లకుఁ గట్టినట్టులు చిత్రించినాఁడు. భీమేశ్వరపురాణమున కీ సీస ము నాయకమణి అనవచ్చును. కనుఁడు:—

సీ. విచ్చేయుమమ్మ శ్రీవృషభవాహన శిర
స్స్వామజ మకరకటాసారధార !
పయనంబు గావమ్మ భర్గజటాటవీ
కుటజశాఖాశిఖాకోరకంబ !
రావమ్మ యాదిమబ్రహ్మదోః పల్లవ
స్థితకమండలు పుణ్యతీర్థజలము !
లేవమ్మ విశ్వంభరా వధూటీకంఠ
తారహారాక్షిక హారదామకంబ !
తెరలతోఁ బిచికలతోడఁ దరులతోడ
విమలడిండీరఖండశకలములతోడ
మురువు శీవియు నామోదమును జవంబు
వడువు నొప్పంగ గంగమ్మ నడుచువమ్మ. భీమ. ౪–౧౭౫.

ఈ యాహ్వానమునందు వినయము తొంగిసలాడుచున్నది. హర శిరస్సంభూతయగు గంగనుగా గోదావరిని భావించి, పరమేశ్వరుని సామవేదోద్భవమగు మత్తగజముగను, సరిత్ప్రవాహమును తన్మదధారగను నారోపము చేసియున్నారు. ఆత్రిగంగాస్వామిను దమవెంట విచ్చేయుము మని ప్రార్థించినారు మహర్షులు. పరమేశ్వర జటాజూట మనువనమునఁ బొడమిన కొంగ్రొత్తకమ్ముల పొంగుగొనుచు యోజననిని బయనంబు గమ్మనినారు. ఆదిమబ్రహ్మ కరపల్లవమునఁ దాల్చిన కమండులువునందలి ప్రస్ఫుటప్రవాహమా! రమ్మని యాహ్వానించినారు. భూరమణీకంఠపేశీమునకు ముక్తాహారముగా వెలయువానా! లేవమ్మ యని ప్రేరించినారు. వచ్చునప్పుడు సీరెయుయ్యారపువతువు గానవచ్చునట్టులు చిన్న యలలు స్పష్టపరఁగలు తెల్లనినురుగుముద్దలు వెంటఁగొనుచు మురువు గీపి ఆమోదము జవము నొప్పఁగ నడువు మని నివేదించియున్నారు.

ఈ విజయవత్సరమున నొక్క-మాఱు గోదావరి యీ పద్యము నందలియార్భటితో త్ర్యంబకాచలశిఖాగ్రమునుండియు బయలుదేఱి, రాజమహేంద్రవరము వఱకు వచ్చి, యచటనుండి సప్తశాఖలు నేకమై తరంగహస్తములతో సముద్రుని కౌఁగిలించినది. ఇట్లా గౌతమిని వినయ ప్రణయములతో వేఁడుకొని మహర్షులు కర్తవ్యము నిట్టులు వెలిఁబుచ్చినారు.

మ. అదె మాస్వామి సుధారసోద్భవుఁడు దక్షారామభీమేశుఁ డ
భ్యుదయంబందె ప్రతిష్ఠ గైకొనెడు సంభోగార్థి గంభీరమం
బవమా! షట్పదమాలికాపరిలసత్పాథోధునీసంపదా
స్పదవాఃసా సలిలప్రవాహలహరీసంభార గోదావరీ! ౪-౧౩౩.

ఈ భీమేశ్వరపురాణమునందే మఱియొకతావున శ్రీనాథుడు గోదావరిని వర్ణించుచు గౌతమీగంగ సప్తసముద్రములకు వలపువనితయైన మంగళోత్సంగ యనినాఁడు.

గీ. నీరుకడఁ గోళ్ళఁగూడి మున్నీటఁ గవయు
మొగులుఁబడివాహినుల కెన్ని మెరయవచ్చు
వార్థి లేఁడింటికి వలపు వనితయైన
మంగళోత్సంగ గౌతమీగంగ యొకర.

ఈ ప్రసంగముననే గోదావరి నాసికసమీపమున నున్న త్ర్యంబకాచలము నుండి బయలుదేఱి క్రమముగా నార్యావర్తము మీఁదుగా తూర్పు సముద్రమునకుఁ జేరినతీరు నొక పద్యమున రేఖాచిత్రమును దీసినాఁడు.

సీ. త్ర్యంబకాచలశిఖాగ్రంబునం దుదయించి
పొదలి యార్యావర్తభూమి దఱిసి
మలఁగి దండకవనీమధ్యభాగమున నా
ప్రస్రవణాచలప్రస్థ మొఱసి
పట్టిసశ్రీవీరభద్రేశు సేవించి
తిలసోమనాథుమందిరము డాసి
ఏచి యనంతభోగేశ్వరస్థానంబు
రుద్రపాదములపైఁ ద్రోవగాఁగ
గోటిపల్లీశుసోమకాంఘ్రులకు మ్రొక్కి
కుండలాముఖతీర్థంబు గుస్తరించి
భీమమండలి డాపలఁ బెట్టికొనుచు
గౌతమీగంగ లవణాబ్ధిఁ గౌఁగిలించె. ౩-౭౧

గౌతమినది త్ర్యంబకాచలశిఖరమునుండి బయలుదేఱి, ఆర్యావర్త భూమిని సమీపించి, దండకారణ్య మధ్యభాగమునుండి వచ్చుచు

ప్రస్రవణాచలము నారసిక్కొనినది. ప్రస్రవణ మనఁగా పాపిడి. ప్రస్రవణాచల మనఁగా పాపిడికొండ. దాని నీనాఁడు పాపికొండ యందురు. గౌతమీప్రవాహము దండకారణ్యమధ్యమునందు భద్రాచలము మీఁదుగా వచ్చుచుండ నడుమ నడ్డమువచ్చిన కొండ పాపిడిపెట్టుగాఁ జీలిపోయినది. దానినే పాపిడికొండ యనెడివారు. ఈనాఁడు 'డి'కి చ్యుతి యేర్పడి పాపికొండగా వ్యవహార మేర్పడినది. దానికి మఱికొంత క్రిందికి వచ్చునరికి పట్టిస శ్రీవీరభద్రేశుఁడు. పట్టిసమునం దుండెడి వీరభద్రేశ్వరుఁడు. ఇది రాజమహేంద్రవరమున కాఱుక్రోసులదూరమునం దున్నది. అచట నెలకొనిన యీశ్వరుఁడు వీరభద్రేశ్వరుఁడు. ఈస్వామి యాలయము గౌతమీ ప్రవాహమధ్యమునం దున్నది. ఈ పట్టిస వీరభద్రేశ్వరుఁడు నీ ప్రాంతమందు ప్రసిద్ధమైన పరమేశ్వరమూర్తులలో నొక్కఁడు. నేటికి నీ యీశుఁడు శివరాత్రినాఁడు నలుజాములు వేదవచనములు వినుచుండును. గోదావరి యీ పరమేశ్వరు నానాఁడు నీనాఁడును సేవించుచునే యుండును.

తిలసోమనాథుఁడు:— ఈ స్వామి పట్టిసమునకుఁ గ్రిందుగ రెండుక్రోసుల దూరమునందున్న 'తాళ్ళపూడి' యను గ్రామమున నెలకొనియున్నాఁడు. ఈ పరమేశమందిరము గౌతమీ నదీ తీరమునందుఁ గలదు.

అనంతభోగేశ్వరము:— అనంతభోగేశ్వరుఁడు నెలకొనిన స్థానము. శ్రీనాథుని కాలమునందు సైత మీ యీశ్వరుఁడు గౌతమీనదీ తీరమం దుండియుండును. ఈ నాఁ డనంతభోగేశ్వరుఁడు కుమారదేవ మనుగ్రామమునందు స్థిరపడినాఁడు. ఇంతకు ముందు నదీతీరమునం దాలయ ముండినట్టులు నదీపతితములైన శిథిలములు కొన్ని యీనాఁటికిని గానవచ్చును. నేటికిని గల్యా

ణమంటపము నదిలోఁ గానవచ్చును. ఈ యనంత భోగేశ్వరస్థానము తిలసోమనాథుని మందిరమునకుఁ గ్రింద రెండు క్రోసుల దూరమునఁ గలదు.

రుద్రపాదములు:— రాజమహేంద్రవరమున మార్కండేయస్వామి నెలకొనియున్న అద్రి కమలాద్రి, లేక పుష్పగిరి. ఆ పుష్పగిరి పాదములు రుద్రపాదములు. యేపాటి పొంగినను నాటికి నేటికి నీ మార్కండేయస్వామి చరణములు (రుద్రపాదములు) సేవించుచునే యుండును. ఈ పరమేశ్వరుఁడు భీమనాథున కిరుగు పొరుగుల వారిలో నొకఁడై పశ్చిమ సీమ ందు నెలకొనియున్నాఁడు. ఈ రుద్రపాదములను కృత్యాదిలో శ్రీనాథుఁ డీతీరున వివరించియున్నాఁడు.

సీ. కమలాచలాగ్ర మార్కండేయ శిఖర
శృశి చంద్ర కాధాత సౌధవీథి
గోదావరీపుణ్య కూలంకషాజల
స్ఫారిత(శ్రీరుద్ర)పాదయుగళి
గీ. ...పాంచ్రవిభవంబు రాజమహేంద్రవరము. ౧-౪-౨

ఈ రాజమహేంద్రవరమున కెదురుగ నుండిన కొవ్వూరును గోపాదక్షేత్రమని యందురు. గౌతమమహర్షి గోవును జంపిన పాపము నివర్తించుటకై యీశ్వరునిగూర్చి తప మాచరించి, త్ర్యంబకాచలము నుండి గోదావరీనది నీ తావునకుఁ దెచ్చి గోవు నుత్తమలోకములకుఁ బంపుటచే నీక్షేత్రమునకు 'గోపాదక్షేత్ర' మనుపేరు వచ్చె నని గౌతమీ మాహాత్మ్యమునందలి వైతిహ్యము. రాజమహేంద్రవరమునకు దక్షిణముగ రెండు క్రోసుల దూరమున ధవళగిరి (ధవళేశ్వరము) గలదు. దానిని 'రామపాదక్షేత్ర' మని యందురు. పలివెల కొప్పులింగేశ్వరస్వామి యాల

యమున నెలకొనియున్న అనితల్లి శాసనములో "గౌతమీమహా నదీతీరమందున మార్కండేశ్వర మృకండేశ్వర రుద్రపాదాలసన్నిధని" అని యున్నది. దీనినిబట్టి మార్కండేయస్వామి వసించిన కమలాచల చరణములే రుద్రపాదములని తెలియవచ్చుచున్నది. ఈ స్థానమునుండియే గోదావరి సప్తశాఖలుగఁ జీలి సముద్రమునఁ గలిసినది. రాజమహేంద్రవరము వద్దను గోదావరిని అఖండగౌతమి యని యందురు.

శ్లో॥ తుల్యాత్రేయీ భరద్వాజీ గౌతమీ వృద్ధగౌతమీ
కౌశికీచ వసిష్ఠాచ సప్తశాఖాః ప్రకీర్తితాః.

తుల్యానది: గౌతమీనది రాజమహేంద్రవరమునుండి దక్షిణముగాఁ బ్రవహించుచు ధవళేశ్వరమునుండి యొక శాఖ గౌతమీ యను పేరను, విఘ్నేశ్వరమునుండి మఱియొక శాఖ వసిష్ఠానదిగను వేఱయినది. ఈ గౌతమీ శాఖనుండియే విడువడి — తుల్య, అత్రేయి, భారద్వాజి, గౌతమి, వృద్ధగౌతమి, కౌశికి — యను నాలు శాఖ లేర్పడినవి. వీనిలో తుల్యానదీశాఖ ధవళగిరికి ముందు నుండి వెలువడినది. ఈనాఁడా శాఖాముఖ మొక పాడుపడిన కాలువగా, రాజమహేంద్రినుండి ధవళేశ్వరము పోవుపథమున గ్రామారంభమునఁ గానవచ్చును. ఈ శాఖ ధవళేశ్వరమునుండి బయలుదేఱి కడియము అనపర్తి తాపేశ్వరము మావిడాడ వేళంగి సంపర మున్నగు గ్రామములమీఁదుగఁ బ్రవహించి కాకినాడ సమీపమున చొల్లంగి యనుచోట సముద్రగామి యగుచున్నది. ఈనదీ సాగరసంగమస్థానమున సోమేశ్వరుఁడు ప్రధానుఁడై నెలకొనియున్నాఁడు. ఇచటనే అంజనేయస్వామియుఁ గలఁడు. పుష్యబహుళ అమావాస్యనాఁడు అర్ధోదయ మహోదయాదిపర్వములం దీనదీ

మా॥ దక్షిణహిందూస్థాన శాసనసంపుటము Vol. V. No 114

సాగరసంగమమున స్నాన దానాదులు మహాపుణ్యాదము లని పెద్దలు వాకొందురు.

ఆత్రేయీనది :— గౌతమీశాఖ నుండియే తుల్యానది విడువడిన ధవళేశ్వరమునకు దరువాత కోటిఫలికి రెండుక్రోసులు క్రింద నొక శాఖ విడువడినది. దానిని ఆత్రేయి యందురు. ఇది యీ నదీతీరమున రామఘట్టమున నావిర్భావము నంది, కోరంగి యొద్ద సాగరసంగతి యైనది. ఈ సాగరసంగమస్థలమున కురంగేశ్వరుడు గలడు. శ్రీరాముడు కురంగము నీ చోట జంపుటచే నిచట ప్రతిష్ఠితుడైన యీశ్వరునకు గురంగేశ్వరు డను పేరు వచ్చినదని యైతిహ్యము.

భరద్వాజి—గౌతమి:— ఈ భారద్వాజి యను శాఖ ఇప్పుడు "అక్విడెక్టు" కట్టిన 'అన్నంపల్లి' యను చోటినుండి విడువడి ఇంజరము వఱకు గానవచ్చుచు గౌతమీశాఖలో గలసి యానాము (ఫ్రెంచినగరము) మీదుగా సముద్రమున గలియుచున్నది. ఈ మధ్యభాగమున నీనదిని 'భారద్వాజ్యంతర్భూతగౌతమి' యని వాకొందురు. ఈసాగరసంగమ క్షేత్రమును 'తీర్థాలమొండి' యందురు. ఇచట గౌతమి భాదద్వాజి రేవ అహల్య ? ఇంద్ర యను పంచతీర్థములు గూడిన వనియు కావున దీనికి తీర్థాలమొండి (మొగ) యను పేరు వచ్చినదని తెలుపుదురు. ఇచట నీశ్వరుడు భైరవేశ్వరుడు. ఇచట భైరవపాలెము అను బెస్తపల్లె యొకటి గలదు.

వృద్ధగౌతమి:— ఈశాఖ గౌతమీనదికి పశ్చిమతీరము నుండి వెలువడినది. దీనియుత్పత్తి యెచ్చటనో స్పష్టముగ దెలియదు. కౌశికినది పుట్టినచోటనే పుట్టినదేమో? ముక్తీశ్వరము

మొదలు శానపిల్లంక తానేలంక గోపల్లంక క్రొత్తలంక కుండలేశ్వరము అను గ్రామముల సమీపమునందున్న మురికికాలువను వృద్ధగౌతమి యందురు. ప్రభుత్వము ఈ సముఖములను గొప్ప చేసినను దీనిని "వృద్ధగౌతమీడ్రైను" అను పేరితోననే నేఁడు వ్యవహరింతురు. ఇది సాగరమునఁ గలసినచోట వృద్ధేశ్వరుఁ డనువాఁ డిప్పాఁడని వినికి. ఈనాఁడాలయమును లింగమును సముద్రప్రాప్తములు. అచట బ్రహ్మేశ్వరుని లింగము గలదు. సంతానగోపాలేశ్వరస్వామియు అష్టమ్మ యను సమ్మవారును గూడఁ గలరు. దీనికి బ్రహ్మసంవేద్యము అని పేరు. సంతానప్రాప్తికై సప్తసాగరయాత్ర చేయువారు ఈ స్వామియెదుట నిద్రింతురు. వారికి స్వప్నములు వచ్చుటయు, స్వప్నానుసారముగ సంతానఫలమును బడయుటను గలుగునని చెప్పుకొందురు. ఈ క్షేత్రము నీనాఁడు 'బ్రహ్మసమేధ్యము' అని యందురు.

కౌశికినది:— గౌతమీనదిపశ్చిమశాఖనుండి యీనది 'మందపల్లి' (అగస్త్యప్రతిష్ఠితుఁడగు మందేశ్వరుఁడు నెలకొనిన చోటు) సమీపమునఁ గల 'సూర్యకుండము' అనుచోటనుండి విడువడి అమలాపురము, తాలూకాలోని గ్రామములన్నియుఁ జుట్టుచు 'బెండమూర్లంక' యనుచోట సాగరమునఁ గలియుచున్నది. ఈ ప్రదేశమును 'విష్ణుసంవేద్యము' అని యందురు. ఇది బ్రహ్మసంవేద్యమునకు నాలుగుక్రోసుల దూరమున నున్నది. ఇచట రామలింగేశ్వరస్వామియును లక్ష్మణేశ్వరస్వామియును గలరు. ఈ కౌశికీనదికి కౌంతేయి యను పేరును గలదు. 'పలివెల' కొప్పులింగేశ్వరుఁ డీనదీతీరమునఁ గలఁడు. ఈ నది ప్రవహించిన చోటునంతను 'కోనసీమ' యందురు.

ఈ కౌశికినది పుట్టినచోటునకుఁ బశ్చిమముగ గౌతమీనదిలో నుండి యొకశాఖ విడువడి, యది యాత్రేయినది పుట్టినచోట మరల గౌతమీలోఁ గలిసినది. దీనిని కణ్వానది యందురు. ఈ నాఁటిది ప్రభుత్వము వారి లెక్కలలో 'ఓకిడ్రైను' అని వ్యవహరింపఁబడుచున్నది. ఈ విజయ సంవత్సరమున గోదావరి యుప్పొంగి వరదలై ప్రవహించినపుడు ఈ నదీముఖలగొయ్యనే గళ్ళు పడినవి. తుల్యానదీముఖమున ధవళేశ్వరము దగ్గఱను, కౌశకీనదీముఖమున మందపల్లియొద్దను, కణ్వానదీముఖమున కపిలేశ్వరపురమునొద్దను, ఆత్రేయినదీముఖమున పిల్లంకయొద్దను, భారద్వాజ ముఖద్వారమున పశువుల్లంకయొద్దను నదీశాఖా ముఖములు తెలుచుకొని సప్తశాఖలు నేకమై తరంగహస్తములతో సముద్రుని గౌఁగలించినది. గోదావరికిఁ బడిన, గళ్ళన్నియు సరిగా నదీముఖములందే పడుట యొక యద్భుత విషయము.

వసిష్ఠ:—ఇది కొవ్వూరునకు క్రోసుదూరముక్రింద విఘ్నేశ్వరము నొద్ద గౌతమినుండి విడువడి సరాసరిగాఁ బోయి అంతర్వేదియొద్ద సముద్రగామి యైనది. అచట నీలకంఠేశ్వరుఁడు నృసింహస్వామియుఁ గలరు. ఇది యొక గొప్ప పుణ్యక్షేత్రము. మాఘశుద్ధపాడ్యమినాఁడు చొల్లంగినుండి బయలుదేఱి, సప్తగోదావరీశాఖాసంగములలో స్నానముచేయుచు మాఘశుద్ధ ఏకాదశివఱకు సప్తసాగరయాత్ర చేయువారీ అంతర్వేదికిఁ జేరుదురు. అచట నా యేకాదశికి గొప్ప తీర్థము (తిరునాళ్ళు) నేఁటికిని జరుగుచుండును.

ఈ విధముగ గోదావరి యేడుశాఖలై ప్రవహించి సము
ద్రగామియైనను, భీమమండలి యీసప్తశాఖలనడుమనే యున్నది.
ఈ భీమమండలి నడుమనే భీమేశ్వరుఁడు పుండరీకమధ్యమునను
రాజహంసమువలె ప్రతిష్ఠ నందినాఁడు. ఆ దృశ్యమును శ్రీనాథుఁ
డెంతయు మధురముగఁ జిత్రించియున్నాఁడు.

సీ. అంధ్రభూభువనమధ్యము పుండరీకంబు
సప్తగోదావరజలము తేనె
బ్రహ్మసంవేద్యాది బహుతీర్థములు రేకు
లకరులు చారుదివ్యస్థలములు
నాళంబు లవణాబ్ధివేలావిభాగంబు
కల్యాణభోగమోక్షములు తావి
దక్షవాటీమహాస్థానంబు కర్ణిక
హంసంబు భీమనాయకుఁడు శివుఁడు
గౌతమీసింధు కౌంతేయకణ్వనదులు
తుల్యభాగయు నేలేరు దుమ్మికోనలు
భువనసంభావ్యమైన యీపుణ్యభూమి
యనఘ సంసారతాపశాంత్యౌషధంబు భీమ. 3-జ౧

ఇట్టి పుణ్యనదీశాఖలు, దత్తీరముల దివ్యమూర్తులయిన యీశ్వ
రలింగములు నెలకొనియుండిన కారణముననే భారతదేశమంతటి
లోను గోదావరీనదీతీరము పరమపావన మని యితరదేశస్థుల
నమ్మకము. ఇతరనదులకంటె నీ గోదావరి విలక్షణముగ సప్తశా
ఖలతో సముద్రుని గౌఁగిలించినది గావున నీ నదీమహాత్మ్య మిత
రనదులకంటె ప్రశస్తతర మని శ్రీనాథుఁడే వివరించినాఁడు.

నీరుకడఁ గొల్లఁగూడి మున్నీటిఁ గలయు
వెంగులంబడి వాహినుల కెల్ల వెంర యుటస్సు

వార్ధులేడింటికి వలపు వనితయైన
మంగళోత్సంగ గౌతమీగంగ యొప్పు.

ఈ తీరుగ శ్రీనాథుఁడు గౌతమీగంగను వార్ధులేడింటికిని వలపు వనితనుగాఁ జేసి మంగళోత్సంగను జేయుటయం దాతని కవితా శిల్పము ప్రతిఫలించి పురాణమును రసబంధురకావ్యబంధముగా వెలయించినది.

భీమేశ్వరపురాణము—శాసనప్రామాణ్యము.

శ్రీనాథుఁడు భీమేశ్వరపురాణమునందుఁ గృష్ణాగోదావరీ మండలములకు మధ్యనుండు నాంధ్రదేశమునకు సంబంధించినంత వఱకుఁ దననాఁటి దేశచరిత్రమును గొంత తెల్లముచేసినాఁడు. ఆతఁ డందుఁ దెలిపిన యంశములను ధ్రువీకరించు తామ్రశిలా శాసనములు పెక్కులు మన కీనాఁడు గానవచ్చుచున్నవి. భీమేశ్వర పురాణము రచించునాఁటికి శ్రీనాథుఁడు పెదకోమటి వేమారెడ్డి యాస్థానమున విద్యాధికారియై పెక్కుశాసనములు రచించియుండెను.[1] గావున, భీమేశ్వరపురాణమునకుఁ గృతిభర్తయైన బెండపూఁడి అన్నామాత్యునిఁ గూర్చియు, ఆతని కేలిక లయిన వేమవీరభద్రారెడ్లను గూర్చియుఁ దెలిపిన చారిత్రకవిషయము లన్నియు శాసనసంబద్ధములై మనకిపు డుపలబ్ధము లగుచున్నవి. శ్రీనాథుఁడు కాశీఖండమును రాజమహేంద్రవరము నందును రెడ్డిరాజులప్రాపున నుండినపుడు రచించిన కావ్యములలో, నాయా ప్రభువుల యశఃప్రశస్తుల నుగ్గడించినాఁడు. ఆతఁడు దెలిపిన యంశములను ధ్రువీకరించు శాసనాధార

---

1. చూ. విద్యాధికారీ శ్రీనాథో వీరశ్రీవేమభూపతేః
అకరో ద్దాకరో ద్వాచాం నిర్మలం ధర్మశాసనం.
Epigraphia Indica Vol XI శివరంగిపురము శాసనము.

ములు పెక్కులు గానవచ్చుటచే, రెడ్డిరాజుల పరిపాలనకాలనిర్ణయమునకును, నాఁటి సారస్వతాభివృద్ధి నిదర్శనమునకును శ్రీనాథుని ప్రబంధము లెంతయుఁ దోడ్పడినవి. చరిత్రకారు లెందఱో శ్రీనాథుని కృతుల నూఁతగఁగొని, యానాఁటి చరిత్రమును దెలిపియే యున్నారు. భీమేశ్వరపురాణమునందును శ్రీనాథుఁడు పేర్కొనిన కొన్ని యంశములను దీసికొని, వానికిఁ గల శాసనప్రామాణ్య మెట్లుండెనో? కొంత నిరూపించెదను.

ఈ కావ్యమున భీమేశ్వరుని మాహాత్మ్యమును నగ్గించుచు పంచారామములలో దక్షారామము, పరమేశ్వరుని మొదటి మామయగు దక్షుని యావాసమై యలరుట చే నచట పరమేశ్వరుఁడు స్వయముగ నావిర్భవించె నని తెలుపుచుఁ బంచారామముల నిట్లు వర్ణించియున్నాఁడు.

వ. అంబికావల్లభుండు త్రిపురదైత్యుల కలశమై నట్టి యదుద్దివ్య లింగంబును బంచఖండంబులుగా ఖండించి, కృష్ణవేణీ మహానదీతీరంబున ధరణికోట యను గ్రామంబున నమరేశ్వరుని చేతఁ బ్రతిష్ఠితం బగుటం జేసి యమరలింగంబునాఁ బ్రసిద్ధంబైన యమరారామంబును, గౌతమీతీరంబున దక్షిణకూలంబున గుణపూఁడి యను గ్రామంబున సోమునిచేతఁ బ్రతిష్ఠసేయంబడుటం జేసి సోమలింగం బనఁ బ్రఖ్యాతంబైన సోమారామంబును, పాలకోటనాఁ బ్రసిద్ధంబైన క్షీరారామంబును, చాళుక్యవంశరాజధాని యగు చాళుక్యభీమవర నామ గ్రామంబునఁ గుమార రత్నంబైన కుమారస్వామిచేఁ బ్రతిష్ఠితంబగుటం జేసి కుమార భీమలింగం బనఁ

బ్రఖ్యాతినొందిన భీమారామంబును, మొదలిమామ యునికి పట్టయిన యారామం బగుట దక్షారామంబున శివసన్నిధా నంబై దా నుండునట్టుగా...దక్షవాటంబున...భీమేశ్వర లింగంబునం దధివసించె. భీమ. ౪. ౧౫౧

ఈ పంచారామములకు సరిపడునామము లీక్రింది శాసన పద్యములోఁ గానవచ్చుచున్నవి.

సీ. భీమాపురము దాక్షేమియు (న) మాడాలు
గుడిపూండియుం బాలకొలన వీర
భద్రేశ్వరంబున భావపట్టున దాంబ్రి
పురిం బి(ద) పురమునం బరంగు మాఁట
ఘంటశాలాపురిం గోతరంబునను నే
లీశ్వరంబునను వేగీశ్వరమున
విజయవాటిక నుంపవిల్లిని వేలుపూరం
గర మొప్ప గొంటూరం గడలిపల్లి
కనకవలయములును ఘనలోహావరదండ
ములు వఖండదీపములునుం బెట్టి
మ(ఱి)లం బెక్కు గుడ్డుంజెఱువులు గొంటూర
నిలిపె మం(త్రి) మ(తి)ంపుభుడుండు
శా. భారద్వాజపవిత్రగోత్రు(డు) జగత్ప్రఖ్యాతిగాం బెక్కెం బు
ణ్యారంభుం డొరిగాండి వల్లభుండు దత్తామాత్యసోముండు దా
క్షారామప్రముఖోల్లస త్ప్రకట పంచారామతీర్థంబులన్
సారాఖండవశాస్త్ర దీపకము లాచంద్రార్కతారంబుగాన్.

ఈ శాసనము రాజమహేంద్రవరము చిత్రవస్తుప్రదర్శనశాలలోని గిడ్డంగిలోఁ బడియున్న ఱాతి స్తంభముమీఁదఁ జెక్కఁబడియున్నది, శక. సం. ౧౦౭౧ — అనఁగా క్రీ. శ. ౧౧౪౯ నాఁటిది. దత్యపెగడ

సోమన సత్త్రిసమున వీరభద్రేశ్వర మహాదేవరకు అఖండదీపము పెట్టినపుడీశాసన మేర్పడినది.[2] ఆనాఁడు సుకృతము సమర్పించువారు పంచారామ క్షేత్రములందును తదితరదివ్యస్థలములందును నఖండదీపదానములు చేయుచుండెడివారని యీ శాసనము మనకుఁ దెలుపుచున్నది.

ఇందు మొదటి సీసపద్యములోఁ గల్గొన్న—'కుమారారామము' అనఁగా నీనాఁటి సామర్లకోట భీమవరము. దీనికి కుమారారామ మనియు స్కందారామ మనియు నామములు శాసనములలోఁ గానవచ్చుచున్నవి.[3] ఇచటి యీశ్వరుఁడు భీమేశ్వరుఁడు. ఈభీమవరము చాళుక్యభీముని రాజధానిగా నుండుటచే దీనికి భీమవరము, చాళుక్యభీమవరము, చాళుక్యభీమపురము, అనునామము లచటి భీమేశ్వరాలయమునఁ గలకొన్ని యున్న పెక్కు శాసనములందుఁ గానవచ్చుచున్నవి.[4] అన్నిటి శాసనములలోనే వేఱొక దానిలో 'చాళుక్యభీమ[illegible]' అని కూడఁ గానవచ్చుచున్నది.[5] ఈవిషయము లన్నియు సమర్థించుచున్నట్లు శ్రీనాథుఁడు ఈ భీమేశ్వరపురాణమున [illegible] మొత్తఁగించుచు "చాళుక్యవంశరాజధాని యగు చాళుక్యభీమవర నామ గ్రామంబునఁ గుమారారత్నంబైన కుమారస్వామిచేతఁ బ్రతిష్ఠితం బగుటం జేసి కుమారభీమలింగం బనఁ బ్రఖ్యాతి నొందిన

2. చూ. శాసనపద్యమంజరి—ద్వితీయభాగము. ఆంధ్రసాహిత్యపరిషత్ప్రకటితము. పుట ౧౦(A. R. 40 of 1942.)

3. చూ. దక్షిణహిందూస్థాన శాసనసంపుటము. (South Indian Inscriptions) Vol V No 36.

4. చూ. S. 1. 1. Vol V No 49, 68, 82, 90.

5. చూ. S. 1. 1. Vol V No 92

"భీమారామంబును" అనినాఁడు. ఈ యాలయమునందలి కొన్ని శాసనములలో నచటి భీమేశ్వరునకు "చాళుక్య భీమేశ్వరుఁడు" అను నామము గైకొనఁబడినది [6]. ఈ విషయమును సైతము శ్రీనాథుఁడు భీమఖండమున నీక్రింది పద్యములలో,

మ. సరిసామంతుఁడు శ్రీ కుమారవనికా చాళుక్య భీమేశ్వరే
శ్వరగేహండు......" భీమ. ౨. ౮౬

సీ. అదె కుమారారామ మాహార్మ్యరేఖయ
చాళుక్యభీమేశు సదనవాటి. భీమ. ౩. ౨౨

అని వివరించియే యున్నాఁడు. కుమారారామ భీమేశుఁడు చాళుక్యభీమనగరసమీపమున నుండుటచేతనే చాళుక్యభీమేశుఁడైనాఁడు. "చాళుక్యభీమనగరీవిహితాస్పదాయ" అను శాసన శ్లోకవిషయము నింతటుల నుపోద్బలకము.

2. ఇఁక 'దాక్షారామి' యనఁగా దాక్షారామము. దాక్షారామము భీమేశ్వరాలయమునందలి శాసనములలో సంస్కృతపదముగా వ్యవహరింపఁబడినపు డీపదము దక్షారామము లేక దాక్షారామము అని పేర్కొనఁబడినది [7]. ఇఁక నచటి శాసనములలో తెలుఁగుపదముగా వ్యవహరింపఁబడునపుడు 'పెద్దదక్షారామి, పెద్దదాక్షారామి, దాక్షారామి' యని పలుతావులందుఁ గానవచ్చుచున్నది [8]. మఱియుఁ గొన్ని శాసనములలో "దక్షతపోవనే నివసతే భీమేశ్వరాయ" అనియుఁ గలదు. అనఁగా దక్షుని తపోవనమున (దక్షారామమున) నెలకొనిన భీమేశ్వరున కని

6. చూ. S.I.I.Vol.V No 46.
7. చూ. S.I.I.Vol. IV No 1021, 1031, 1040, 1050' 1051.
8. చూ. S.I.I.Vol. IV No 1020,1326,1015,1016,1102,1104.

ధుర్యము. దీనినిబట్టి 'డకరేమి' యను పదము 'దక్షారామ' పదమునకును, 'డాకరేమి' యనుపదము 'దాక్షారామ' పదమునకును వికృతిరూపములుగాఁ గానవచ్చుచున్నవి. శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటువులోఁ గూడ 'డాకరేమి' అను పదము 'దక్షారామ' పదమునకు వికృతిగాఁ బేర్కొనుచున్నారు. ఈనాఁ డాపరిసరములం దాగ్రామమునకు 'ద్రాక్షారామ' మను పేరుండుటచేతను, 'డాకరేమి' యను పదము 'ద్రాక్షారామ' పదమునకు వికృతిరూపము గానేరదు. ముద్రితమైన దాక్షారామ భీమేశ్వరాలయమునందలి 380 శాసనములలోను ఒక్క శాసనమునందు మాత్రము 'ద్రాక్షారామమున' అని కానవచ్చుచున్నది[9]. ఇదియును లేఖకప్రమాదమే కావచ్చును. ఉన్న శాసనములన్నిటిలో 'దక్షారామము' 'దాక్షారామము' అనియే యుండఁగ నది 'ద్రాక్షారామ' మెట్లు కాఁగలదు?

8. 'అమాడాలు' అనుచోట—'అమరడాలు' అని చదువవలెను. అమరడాలు—అనఁగా నేఁడు 'అమరావతి' యను పేర వ్యవహరింపఁబడు అమరారామము. అమరారామము, ధాన్యవాటి, ధాన్యకటకము, ధరణికోట, ధరణీకోట అను నీ పదములు ఆ యమరేశ్వరాలయము నందలి శాసనములలో సమానార్థకములుగా వ్యవహరింపఁబడినవి. కృష్ణవేణీనదీతీరమున ధాన్యకటకపురిని అమరేశ్వరునిచేఁ బ్రతిష్ఠితుఁడైన యీశ్వరుఁడు అమరేశ్వరుఁడు. అతఁడు నెలకొనినచోటగుటచే నది 'అమరారామమై' శాసనములలోఁ గొన్నిట 'నమరడాలై' ఇప్పుడమరావతి యైనది. ధాన్యవాటియే అమరావతి యైన దనుటకు

9. చూ S.I.I. Vol. IV No. 1043.

"శ్రీమతు వేమనంగారు శకవర్షంబులు ౧౨౮౩ అగు ప్లవసంవత్సర శ్రావణ బ ౫ గు ... పంచారామంబులకుఁ బ్రథమారామంబైన అమరారామం బను ధాన్యవాటిపురంబునకు అధీశ్వరుండైన అమరేశ్వర శ్రీమన్మహాదేవరకు" అను అమరావతిలోని యమరేశ్వరాలయ శాసనము నిదర్శనము[10]. మఱియు నీయమరేశ్వరాలయమునందలి శాసనములలో '(ధాన్యవాటి నమ్రుతేశు ...దన్నులకోట అమరేశలింగమ్ముఁ ధాన్యకటక పురాధీశ్వర ...అమరేశ్వరమహాదేవర" అని కానవచ్చుచుండుటచేఁ బైపదములన్నియు పర్యాయములే యగును[11]. కావుననే శ్రీనాథుఁ డమరారామమును గూర్చి శాసనములందలి విషయములకు సరిపడునట్లుగా "కృష్ణవేణీ మహానదీతీరంబున దరణాలకోటయను గ్రామంబున నమరేశ్వరునిచేతం బ్రతిష్ఠితం బగుటంజేసి యమరలింగంబునాఁ బ్రసిద్ధంబైన యమరారామంబును" అని వివరించి యున్నాఁడు. కృష్ణవేణీ నదీతీరమున శ్రీశైలము తరువాతఁ బ్రసిద్ధమైన శైవక్షేత్ర మీ యమరారామమే. ఇది ప్రాచీనకాలమున బౌద్ధులకుఁగూడఁ దీర్థరాజమై వెలసినది. కావుననే యీ ధాన్యకటకమునందలి యమరేశ్వరాలయ సమీపమున బౌద్ధస్తూపములు శాసనములుకూడ నెలకొనినవి.

4. గుడివ్రాండి యనఁగా పశ్చిమగోదావరి జిల్లాలో నుండిన నేఁటి గుణుప్రూఁడి భీమవరము. ఇచటి యీశ్వరుఁడు సోమప్రతిష్ఠితుఁడైన సోమేశ్వరుఁడు; గావున దీనిని సోమారామ మనినాఁడు శ్రీనాథుఁడు. మఱియు పై శాసన పద్యమునందలి

---

10. చూ. S.I.I.Vol VI No 226.

11 చూ. ,, ,, No 227, 228, 231, 248

విషయమునకు సమ్మతి యేర్పడునట్లు "[illegible] కాలంబున గుణపూండి యను గ్రామమునందు సో[illegible]చే ప్రతిష్ఠ సేయంబడుటంజేసి సోమలింగం బనఁ బ్రఖ్యాతి[illegible] రామంబును" అని గుణపూండిని స్మరించినాడు. [illegible] నదీతీరమున కిది దక్షిణముగ నున్నదనియు [illegible] గూడ నెఱిపియున్నాఁడు.

5. పాలుకొలను_అనఁగా [illegible] 'పాలకొల్లు' అని వ్యవహరింపఁబడు గ్రామము[illegible] తమున 'క్షీరారామ' మని పేరు. [illegible] గూలయమున నెలకొనిన శాసనములు [illegible] కొలని క్షీరారామేశ్వర శ్రీ మహాదేవునకు" [illegible][12]. [illegible] భీమేశ్వరపురాణమునందలి "పాలకొ[illegible] ప్రబలిన [illegible] రామంబు" అను పాఠము [illegible], '[illegible]' [illegible] ముద్రితప్రతియందలి పాఠము. [illegible] "[illegible] కొలనన" అను పాఠము గలదు[13]. [illegible] శాసనముల[illegible] జెప్పఁబడినదానికి సరిపడును.

ఇట్లు లీపద్యమునందుఁ జెప్పఁబడిన పంచారామములకును, శ్రీనాథుఁడు భీమేశ్వరపురాణమునం దుదాహరించిన పంచారామములకును సామ్యము సర్వవిధములఁ బొసఁగియుండుటచేతను, ఈ ప్రసంగమున నుదాహరించిన శాసనములు శ్రీనాథుని కాలమునకు వెనుకటివి సమకాలికములు తరువాతివి కూడనై యుండుటచేతను, వానికి సరిపడిన భీమేశ్వరపురాణమునందలి [illegible]ములు

12. చూ. S.I.I.Vol V No 136, 137, 139.

13. చూ. శ్రీ [illegible] విజ్ఞానంద గ్రంథాలయమునందలి తాటి యాకుప్రతి. సంఖ్య 99.

చారిత్రకముగా సత్యములనుట నిర్వివాదమైన విషయము.

పంచారామముల ప్రశస్తిని దెలుపునది పై సీసపద్యమును బోలిన శాసనసీసపద్యమే మఱియొకటిగలదు. ఇదియుఁ బైసఁ జెప్పిన సోమనమంత్రి నెలకొల్పినదియే. ఇది బెజవాడలో ఇంద్రకీలపర్వతసమీపమున ఖిలమైయున్న మండపములో నొకరాతి స్తంభముమీఁదఁ జెక్కఁబడియున్నది. శాసనకాలము శక. సం. ౧౦౬౮. క్రీ.శ. 1146. 14.

సీ. భీమాపురమున దాక్షారామమున [ద్రా]
　　క్షారామపురి శ్రీమదమరవాల
యు [న] సు నంద్రధరణి పంచారామముల మహా
　　దేవరలకు బుద్ధదేవరకుం
జెంద్రచోల సమ్మహాసేనునకును ఓద
　　పురము హెంకారశంకరికింగరము
మాధి కెక్కిన బెజవాడ మల్లేశ్వర
　　దేవరకు నఖండదీపతతులు
పెట్టి గొంటూరం జెఱ్వులం బెక్కు సుద్దు
నిల్పి సస్యసంతతు లసంఖ్యముగం జేసి
దత్తిపాయత్యసోముండు ధర్మపరుండు
దారభాసుబాం డాచంద్రతారకముగ 15.

ఈ పద్యములోను వెనుకటి శాసనసీసపద్యమునందును జెప్పఁబడిన పంచారామములు నొక్కటియే. 1. భీమాపురము సామర్లకోట భీమవరము (కుమారారామము) 2. దాక్షారామ

14. చూ. S.I.I. Vol IV No 742,

15. చూ. శాసనపద్యమంజరి-ప్రథమభాగము No 20 పుట ౨౨
S.I.I. Vol IV 742

దాక్షారామము. 3. పాలకొల్లను_ పాలకొల్లు (క్షీరారామము) 5. అమరజాలు_అమరారామము 4 ఇంక వెనుకటి పద్యములో చెప్పనిన గుడిప్రాండికి బదులుగా నీపద్యమున 'ద్రాక్షారామపురి' అను పాఠము దక్షిణహిందూస్థాన శాసనసంపుటము నాల్గవభాగములో ముద్రితమై యున్నది. శ్రీ. జే. రామ రామయ్యగారు తను శాసనపద్యమంజరిలో నీపద్యమును ప్రకటించుచు పుటయందుగల "ద్రాక్షారామపురి యని యుదాహరణయును" అనినారు[16]. కాని శ్రీయుత మల్లంపల్లి సోమశేఖర శర్మగారు పంచారామములను జెప్పఁబడిన యీ శాసనపద్యములను రెంటిని నాకు వ్రాసి పంపుచు నీపద్యములో 'దచ్చారామపురి' అను పాఠము సూచించియున్నారు. జయంతి రామయ్యగారు సూచించిన 'ద్రాక్షారామపురి'యను పాఠ మిందు సరిపడదు. ఈ పద్యములో రెండవ యారామముగా 'దాక్షారామము' గ్రహింపఁబడినది, 'దాక్షారామ' మనఁగా బహుశాసనప్రసిద్ధమగు దాక్షారామము. మరల దాక్షారామమున కిటఁ బ్రసక్తి లేదు. ఇఁక 'దచ్చారామపురి' అను పాఠమును చేసికొని, 'దక్షిణారామము' అను నర్థమును జేసికొనవలసియున్నది. అప్పుడు గుడిప్రాండి సోమారామము. ఇది గౌతమీనదీతీరంబున దక్షిణకూలంబున నుండిన యారామ మని శ్రీనాథుఁడు వర్ణించియున్నాఁడు; గావున, దక్షిణారామము దచ్చారామమై యుండవ నేమో? ఏమయినను ఈ సోమారామమునుగూడ గ్రహించినఁగాని పంచారామములు పూర్తిగావు. మఱియు నీ పద్యశాసనము సీసము నాలుగుపాదములలోను గోదావరీ కృష్ణవేణీనదు

---

16. చూ. శా. ప. మం. ప్రథమ. పుట ౨౯.

తీరములందుఁ బ్రఖ్యాతములైన పుణ్యక్షేత్రములు పేర్కొనఁబడినవి. పంచారామములందలి మహాదేవతలు భీమేశ్వరపురాణమునందుఁ బ్రసిద్ధముగ వర్ణింపఁబడినవారే. వీనితోపాటు నాఁడు బుద్ధదేవరకుఁ గొలువుసేత పుణ్యదాయకముగా నాఁటి వారు తలఁచెడివారని యీ శాసనమున మనకుఁ దెలియవచ్చుచున్నది. ఈ సీసపద్యము మూఁడవపాదమునఁ బేర్కొనిన 'బిదపురము హుంకారశంకరి' యనఁగా పిఠాపురమునందలి హుంకారిణీశక్తి. భారతదేశమందలి యష్టాదశమహాశక్తి పీఠములలో 'హుంకారిణీశక్తిపీఠ' మొకటి. పిఠాపురమున నేఁడు హుంకారిణీశక్తి పీఠముగాని, ఆశక్తి విగ్రహముగాని కానరాదు. ఆ హుంకారిణీశక్తికి పీఠమగుటచేతనే దీనికి పీఠికాపురమను పేరువచ్చినది. ఈ హుంకారిణీశక్తి విగ్రహము, రైలుస్టేషనుకెదురుగఁ గానవచ్చు నెత్తయిన మట్టిదిబ్బలో భూస్థాపితమై యుండినట్లు లచటివారు చెప్పుకొను నైతిహ్యము మాత్రము గలదు. పిఠాపురమునకు పాదగయాక్షేత్రమని ప్రసిద్ధి. అచటి యీశ్వరుఁడు కుక్కుటేశ్వరుఁడు, విష్ణువు కుంతీమాధవదేవుఁడు. హుంకారిణీశక్తి యీనాఁడు గానరాకుండినను ఈ శాసనకాలమునకు వెనుకముంగల నీ శక్తిపీఠమగు 'పిఠాపురమునకుఁ' బ్రసిద్ధమైన పుణ్యక్షేత్రములలో గణన యుండెడిది. శ్రీనాథుఁడును భీమేశ్వరపురాణమునం దీ హుంకారిణీశంకరిని బలుమాఱులు స్మరించియే యున్నాఁడు. పీఠికాపురమును వర్ణించుచు "హుంకారిణీదేవీసింహాసనంకేతభవనంబును" అనినాఁడు. "శాంతస్వాంతుఁడు గొల్చు దానవచమూసంహారిణికి హుంకృతికి" అనియు నుగ్గడించి

నాఁడు[17]. వేఱొకచోట అగస్త్యునిచే, వ్యాసునకు శ్రీశైల [illegible] లమునందలి దివ్యక్షేత్రములను బ్రదర్శింపఁజేయుచు,

'అల కుక్కుటేశ్వరం బయ్యుపాంతము మేడ
హుంకారిణీదేవి యోలగంబు'

అని యనిపించినాఁడు[18].

గోదావరీకృష్ణవేణీ నదీతీరములందలి ప్రసిద్ధ క్షేత్రము లన్నియు శివక్షేత్రములే. కృష్ణవేణీతీరమున శ్రీశైలమున మల్లికార్జునుఁడు, అమరారామమున అమరేశ్వరుఁడు, [illegible] శ్వరస్వామియు శివ్వరమూర్తులే. అనాఁడు [illegible] మహావైభవములతోఁ దులతూఁగుచుండు [illegible] ములు తీర్థాక్షాణములై వెలయుచున్నవి. [illegible] నరించు దక్షినామ్నాత్యసోముఁడు పంచారామముల [illegible] దీపముల నిలుపుచు వానితోపాటు [illegible] పీఠికాపురమునందలి హుంకారిణీదేవికిని [illegible] రుసకును నఖండదీపములు వెలయించుటచే, నానాక్షేత్రము లన్నియు [illegible] ప్రతిపత్తిగలవిగా నుండినవి [illegible] చున్నవి.

పంచారామములందును దక్షారామము [illegible] నివాసముగుటచే నత్యున్నతము [illegible] బలుతావులందు నర్చింపబడుచున్నది. [illegible] శ్రీనా ధునకుఁ బూర్వము శక, సం. [illegible] క్రీ. శ. [illegible] నాఁటి

17. చూ. భీమ. ౨. ఆ. ౫౫,౫౭. ప.

18. చూ. భీమ. 3. ఆ. ౫౫. ప.

దాక్షారామ భీమేశ్వరాలయమునందలి శాసనమునఁ బ్రసిద్ధమై యున్నది.

శా. ధీరోదాత్తుఁడు గామినాయకుఁడు భక్తిం జేసి, నిత్యస్థితిని
భూరిఖ్యాతి శకక్షితీశసమములు భూశైలదిక్సంఖ్యయం
దారామంబుల నెల్ల నాయకముగా సత్యస్థితిం బొల్చు దా
క్షారామంబున నిల్పె దీపము నఖండప్రభాభాసిగాను 19.

దాక్షారామభీమేశ్వరాలయమున రెండు పద్యశాసనములుగలవు. వానిలో మొదటి శాసనమునకుఁ గాలము తెలియుచున్నది. రెండవ శాసనము కాలము ఆశాసనమున లేదు. ఏకకవి విరచితములే యగుటచే రెండిటికాలము నొక్కటియే యగునని శ్రీ. శ్రీ. జయంతిరామయ్యగారు తమ శాసనపద్యమంజరిలోఁ దెలిపియున్నారు[20]. వీనిలో మొదటి శాసనము దాక్షారామ దేవాలయమునందలి విశిష్టతను, పరివారదేవతల ప్రాశస్త్యమును వక్కాణించుచున్నది.

శకవరుషంబులు ౧౩౦౩ గు నేంటి వైశాఖ శు ౧౦ గు

సీ. వంజదీపావళి నాట్యకల్యాణ హో
మశనివారగణార్చ మండపములు
దిరుచుట్టువాలిక దివ్యలింగంబుల
సుస్థిరధ్వజంపు ప్రాకోట గోపు
రములు పాతాళగేహములు సోపానభాం
డాగార వివిధధాన్యాలయములు
వంటయిండ్లు సత్రద్వారకవాటములు
శ్రీమ దాక్షారామభీమనాథు

19. చూ. S. I. I. Vol. IV. No. 1073.

20. చూ. శాసనపద్యమంజరి— ప్రథమభాగము. ౯-౨. ౯-౩.

నగరనాచంద్రతారకోన్నతులు దిశల
తెలియఁ జేయించె ననవేము వేమరాను ?
విజయచండధాముని జగనొబ్బగండ్డం సహిత
ఖండనోద్దండదో దండమండనుండు.

ప్రకాశభారతీయోగికావ్యం । పెద్దనాచార్యేణ లిఖితంశ్రీ[21].
ఈ పద్యములోఁ దెలిపిన పాకాగేహములు ధాన్యాలయములు దక్కఁ దక్కిన వన్నియు నీనాఁడు భీమేశ్వరాలయసంగ జతగూడియే యున్నవి. దీని తరువాతి శాసనమిది—

అసురాద్రి భీమేశ్వరావాస మధిస
 ప్తకము శ్రీసప్తగోదావరంబు
వలయాచలేంద్రంబు వజ్రపు కోట
 కులపర్వతంబులు గోపురములు
దిరుచుట్టువాలియ యరవిందజాత ము
 ఖ్యలోకము నాట్యమండపంబు
పరివారదేవతా భవనంబు లీచతు
 ర్దశభువనంబులు (దా)రకములు
కనకకుంభతతులు గాంగ దాక్షారామ
మన్నపొంతు వేమనానుజుండు
గడు నపూర్వశ్రీష్టి గావించి వాసన
కెక్క శ్రీవేమసితయశుండు.

ప్రకాశభారతీయోగికావ్యం । పెద్దనాచార్య లిఖితం[22].

ఈపద్యమునందు – శ్రీష్టి – స్పష్టి అని యున్నది. నాల్గవ పాదము "శ్రీలకెక్కవేమ సితయశుండు" అని యుండవలెనని

21. చూ, S. I- I. Vol. IV. No. 1073.
22. చూ. S. I. I. Vol. IV. No. 1380.

జ. రామయ్యగారు శాసనపద్యమంజరిలో సూచించియున్నారు[23]. ఈ శాసనపద్యములందు రెండింటను గావ్యత్వ మమరియె యున్నది. శ్రీనాథుని భీమేశ్వరపురాణమునందలి పద్యముల పోలిక వీనిలోఁ గాన వచ్చుచున్నది. వీనిలో రెండవపద్యము భీమేశ్వరపురాణమునందలి యీక్రిందిసీసపద్యమును బ్రత్యేకముగఁ బోలియున్నది.

సీ. ఆంధ్రభూభువనమధ్యము పుండరీకంబు
సప్తగోదావరజలము తేనె
బ్రహ్మసంవేద్యాదిబహుతీర్థములు రేకు
లకరులు చారుదివ్యస్థలములు
నాళంబు లవణాబ్ధివేలావిభాగంబు
కల్యాణభోగమోక్షములు తావి
దక్షవాటీమహాస్థానంబు కర్ణిక
హంసంబు భీమనాయకుఁడు శివుఁడు
గౌతమీసింధుకాంతేయ కణ్వనపులు
తుల్యభాగయు నేలేలు నుమ్మకొనలు
భువనసంభావ్యమైన యీ పుణ్యభూమి
యనఘసంసారతాపశాంత్యౌషధంబు.

భీమ. ౩ ఆ. ౨౦ ప.

శ్రీనాథుఁడు, భీమేశ్వరపురాణమునకుఁ గృతిభర్త యైన బెండపూఁడి అన్నామాత్యుని వంశము నభివర్ణించుచు, అన్నమామాత్యుఁడు దేవయకుమారుఁడనియు, వేమవీరభద్రారెడ్లకు మంత్రిగను రాజ్యకార్యధురంధరుఁడుగా నుండి భీమేశ్వరాలయమునకుఁ దూర్పుద్వారము సమీపమున సప్తగోదావరీసోపానసరణి కెలన

23. చూ. శా. ప. మం. పుట. ౯౪.

మంటపమును రచించె ననియుఁ దెలిపినాఁడు. ఆ పద్యములివి—

క. శ్రీవీరభద్రదేవ
క్ష్మావర రాజ్యాభివృద్ధి కారణమునకున్
లావణ్యరూపసంపదఁ
బూవిలుకానికిని బెండపూఁడన్ననికిన్.

సీ. రాజమహేంద్రమున్ గ్రమునఁ గావించె శ్రీ
వీరభద్రునకుఁ బ్రాకారరేఖ
నిలిపె మార్కండేయ నీలకంఠుని మ్రోల
రామేశుఁ దమతండ్రి నామకముగ
సంగమేశ్వరదివ్య శంభులింగమునకుఁ
గల్పించెఁ గల్యాణకల్పగృహము
దక్షవాటికయందుఁ దనపేరు వెలయఁగ
మొగలినాఁటిమండపము రచించెఁ
బ్రాగ్దిశాప్రసగోపుర ప్రాంగణమున
సప్తమునిసింధుసోపాన సరణి గలదె
దీర్ఘభవనంబు భీమయాదేవునగర
మంత్రిదేవుఁడు యన్నయామాత్యవరుఁడు.

భీమ. ౧ ఆ. ౪౫ ప.

బెండపూఁడి అన్నామాత్యుఁడు చేసిన పుణ్యకార్యములు సీస పద్యమునందు శ్రీనాథునిచేఁ జెప్పఁబడినవి. సీసపాదములలోఁ దెలిపిన వానిని తార్కాణించు శాసనములు కొన్ని యుండవలెను. గీత పద్యమునందలి విషయము క్రిందిశాసనము తార్కాణించుచున్నది. దాక్షారామ దేవాలయమునకు మొట్ట మొదటి ప్రాకారమునకు నాలుగు దిక్కులందును నాలుగు పెద్ద పెద్ద గోపురము లున్నవి. వానిలో తూర్పు దిక్కునందలి గోపు

రము సప్తగోదావరతీరమునం దున్నది. అచట గోపురమునకు గోదావరసోపానసరణికి నడుమ నొకమండపము గలదు. దాని సన్నామాత్యుండు కట్టించి యచటనే యొకశాసనము నెలకొల్పి నాండు.

On a pillar in the Mandapa near the Sapta-Godavari tank in Daksarama village.

శ్లో. అస్తి ప్రశస్తమతి రల్లయవేమభూపో
రాజ్యోన్నతో జగతి రాజమహేంద్రపుర్యాం।
మంత్రీ హితో స్య మతినిర్జిత దేవమంత్రి
ది(ఙ్) వ్యాప్తకీర్తి జయతి దేవయ అన్నమంత్రీ ॥ ౧.
శాకే పుష్కరబాణవిశ్వగణితే సంవత్సరే కీలకే
కార్తిక్యాం శనివాసరే సుకృతధీః శ్రీయన్నమంత్రీశ్వరః।
దాక్షారామజభీమలింగపురతః శ్రీ సప్తగోదాతటే
ప్రాచీగోపురమణ్డపం సమకరో ద్రమ్యం శిలానిర్మితం ॥ ౨.
ద్వాదశసంఖ్యా స్తంభే
సదా బహిర్ద్వారమండపే విహరన్
రక్షతు భీమేశో ఽయం
శ్రీదేవయ యన్నసచివ మాకల్పం ॥ [24]

ఈ శాసనము శ్రీనాథుండు తెలిపినట్టులు బెండపూండి అన్న మంత్రి గొప్ప శివభక్తుం డనువిషయము నుగ్గడించుచున్నది. ఈ శాసనము నందలి తుది శ్లోకమును బట్టి "తాను భీమేశ్వరున కెదురుగం గట్టించిన పండ్రెండు స్తంభములుగల యీ మండపమున విహరించుచుండు భీమేశ్వరుండు రక్షించుంగాక" యని

---

24 చూ. S. I. I. Vol. IV, No. 1381.

యూతని ప్రార్థనము. ఈ శాసనము [illegible] మును 'సూర్యనారాయణుని' నుని [illegible]. [illegible] శాసనము సప్తగోదావరి [illegible] [illegible] [illegible] [illegible] [illegible]శ్రేష్ఠుల నుగ్గడించుచునే యున్నది.

శ్రీమహేశ్వరపురాణమున సర్వప్పురాధీశుని ([illegible] [illegible] మును) వర్ణించు ప్రకరణమునందిట్లు తెలిపినారు.

శా॥ కాంచె న్సర్వపురాభిధానముఁ బ్రసిద్ధగోదావరీ తీరంబునన్
ముంచెన్ నారదకుండ కాజలముల న్మోదంబుతో దేహముల్
దించెన్ గాలివియోగదుఃఖము మహాక్షేత్రంబు వీక్షించి స
ర్పించెన్ సన్మతి లోచనోత్సవముగా శ్రీభావనారాయణున్.

భీమ. ౨, ౱౫.

ఈ పద్యమునఁ జెప్పఁబడినవి — సర్వప్పురము, నారద కుండము, భావనారాయణస్వామియును. [illegible] [illegible] [illegible] పుర శాసనములలో "శ్రీసర్వప్పుర భావనారాయణ [illegible]" అనియు, "శ్రీభావనారాయణ [illegible] [illegible] నారదగుండాము గట్టున బ్రిం(దా)వనకై [illegible]" అని [illegible] బడియే యున్నవి[25].

ఈ తీరుగ శ్రీనాథుడు [illegible] [illegible] జెప్పినిన చరిత్రాంశము లన్నియు, [illegible] [illegible] [illegible] వర్ణించిన వగుటచే, సింహుని పరికించిన వారి వారి [illegible] శాసనాదిప్రమాణము లన్నియు [illegible] [illegible] [illegible].

[illegible]

---

25 చూ. S.I.I Vol V. No. 014

తప్పొప్పుల పట్టిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
6	8	దీనికి	దీనికీ
,,	18	మ౦దిర	మందిర
7	15	ఈనది	ఈనదీ
11	13	క్రీడా	వ్రీడా
19	14	లవలీ	లవలీ
24	20	గోసా	గోదా
25	4	జర్చింస	జర్చింప
27	7	పాథాన్య	ప్రాధాన్య
28	15	ధూర్త	ధూర్త
30	3	వధూ	వధూ
,,	5	స్థానక	స్థానక
,,	,,	ధవళి	ధవళి

24 వ పంక్తిలో చివరి 'తోట' 23 వ పంక్తి చివరనుండవలెను.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
31	5	లథిక	లధిక
32	5	లమున	లమును
,,	9	పయోథి	పయోధి
,,	22	విద్యాథి	విద్యార్థి
33	6	తర౦గి	తరంగి
36	24	క్లేశ	క్లేశ
40	22	వాదోన్నై	వాదోడున్నై
42	17	ప్రతిష్టి	ప్రతిష్ఠి

45	19	తీర్ధ	తీర్థ
56	6	గకేస్వ	గభస్వ
66	22	అగస్త్య	అగస్త్య
90	9	డేను	ధేను
91	6	వయను	నయను
95	9	మథ్యా	మధ్యా
96	9	బ్రహ	బ్రహ్మ
,,	11	తేరా	రేకా
98	22	నోకాంగు	[illegible]
100	3	జయజయు	జయాజయు
102	3	సూాల	స్థూల
,,	4	కాపన	స్థాపన
106	10	జననీ	జనసీ
107	22	డిండిర	డిండీర
109	5	మొరయు	మొరయు
110	19	తిరము	తీరము
112	14	అత్రేయు	ఆత్రేయు
113	17	భాద	భార
114	15	ప్రతిష్టి	ప్రతిష్ఠి
11	1	వార్థు	వార్ధు
,,	8	గోదారి	గోదావరి